
ఆంధ్ర సచిత్ర వారపత్రిక



6-7-79
75 పైసలు



తెల్లవారుఝామున 2 గంటలకు ఆంధ్రదేశం నిదురలేవకముందే...

చిమ్మ చీకటిలో పాలను సేకరించుతూ జనసంచారం నీడల్లా మెదులుతోంది...పాల సీసాల గల గల శబ్దం. ఇంజన్ల ఘోషణం...ఇవంతా సూర్యకిరణాలు కటిక చీకటినుంచి వెలుతురును జిమ్మరింపజేసే లోపలనే... పాలు సరఫరా చేయబడుతున్నాయి...ఊరకుక్కల మొరిగే శబ్దాలు, అప్పుడప్పుడు కోళ్ళ కూతలు... ఈ శబ్దాలే రాత్రుల నిశ్శబ్దాన్ని బద్దలు కొట్టుతుంటాయి. తెలుగునాటి పాలను వినియోగదారులకు లభింపజేయుటకై అహోరాత్రులు కార్మికులు ఎన్నో శ్రద్ధతోను, ఉద్వేగంతోను పాటుపడుతున్నారు ..ఇది ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్‌వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడుతోన్న దినచర్య.

ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ 1974లో సంస్థాపించబడినప్పటినుండి దాదాపు ఈ విధంగానే నిర్వహించుతోంది.

రాష్ట్రంలోని పాడి పరిశ్రమాభివృద్ధి హద్దులను విస్తృతపరచుతూ అతి స్వల్పకాల పరిమితి అయిన 5 సంవత్సరాలలోనే ఊహాతీతమైన సత్ఫలితాలను గడించింది ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ రాష్ట్రంలోని నలుమూలలకు తగిన పాడి పరిశ్రమ పద్ధతులన్నీ అవగాహన చేసింది. ఇందుమూలంగా 4 ప్రధాన పాడి కేంద్రములను, 10 జిల్లా స్థాయి పాడి కేంద్రములను, 20 పాల శీతల కేంద్రములను, 9 చిన్న తరహా పాల శీతల కేంద్రములను, 13 పాలను చల్లబరచే కేంద్రములను మరియు 3 పాలను చల్లబరిచే చిన్న తరహా కేంద్రములను నెలకొల్పి భారీ ఎత్తున ఊహాతీతమైన పరిణామాలను తీసుకొచ్చింది. రాష్ట్రంలో ప్రప్రథమంగా, శాస్త్రీయమైన పాడి పరిశ్రమ నిర్వహణ పద్ధతులను అమలుపరచడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ తమ అవిరామ పాల సేకరణోద్యమం మూలంగా 1974-1975లో 686 లక్షల లీటర్ల పాలను సేకరించినదానికి ప్రత్యామ్నాయంగా యీ సంవత్సరంలో 1600 లక్షల లీటర్ల పాలను సేకరించగలదని అంచనా వేయబడింది. తత్ఫలితంగా కొత్త పాడి కేంద్రాలను ప్రారంభించడంతో చిన్న మరియు మధ్య తరహా వ్యవసాయదారులు పాడి పరిశ్రమనే తమ జీవనోపాధి ధ్యేయంగా స్థిరపరుచుకున్నారు.

ఈ అధికతరమైన పాలసేకరణోద్యమం మూలంగా.. ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్‌లో లక్షలాదిమందికి పారిశుద్ధ్యం చేయబడిన పాలను అందజేయగలుగుతోంది. 1974లో 610 లక్షల లీటర్ల పాల విక్రయానికి బదులుగా 1979-1980లో పాల విక్రయం దాదాపు 1100 లక్షల లీటర్ల వరకు అధికం కావచ్చునని అంచనా వేయబడింది. పాలే మూలాధారంగా గల ఐస్‌క్రీమ్‌లు, ఫ్లేవర్డ్ మిల్క్, మజ్జిగ వగైరా వస్తువుల నిల్వలను పాల డిపోలలో పరిశీలించితే, ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ దిగ్విజయాన్ని సాధించినట్లు అవగాహనకాగలదు.

అంతేకాదు, వీరి పాల ఉత్పత్తులు—విజయ శ్రేణి-నెయ్యి, శిశు ఆహారం, వెన్న మరియు చీజ్‌లు శ్రేష్ఠమైనవిగా దేశం మొత్తంమీద అంగీకరించబడ్డాయి. దిగుమతి రకపు వస్తువులకు అనుగుణమైనవిగా విజయ శ్రేణి ఉత్పత్తులు పేరు ప్రతిష్ఠలను గడించుకున్నాయి.

ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ దిన దినాభివృద్ధి గాంచుతోంది. అయినప్పటికి ఒక లక్షకుపైగా జనసమ్మర్దంగల పట్టణ, నగరవాసులకు ప్రస్తుతం లభ్యమౌతున్న 75 గ్రా.ల పాలకు బదులుగా 100 గ్రా.ల పాలను సరఫరాజేసి పాల వినియోగం మొత్తంమీద కనీసపక్షం 50% వరకు లభింపజేయాలనేదే ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్‌వారి నిర్దుష్టమైన సంకల్పమూ, ధ్యేయమూ.

ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమ అభివృద్ధి హద్దులను అధిగమించుతోంది

5 సంవత్సరాల సంచలనాత్మక పాడిపరిశ్రమ

ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి
కార్పొరేషన్ లిమిటెడ్,
హైదరాబాదు.

FDS APDDC 2879A TEL



ఉపయోగించుటకు ముందు ★ ఉపయోగించిన తర్వాత ★ ఉపయోగించుటకు ముందు

అనారోగ్యాలు అభాగ్యాలు

మీకు విశాలమైన ఛాతి, ధృఢమైన శరీరం, మంచి తూనిక గలదా? లేకుంటే వెంటనే **'జీవన్‌టోన్'** ఉపయోగించుట మంచిది. మీరు ఒక పౌండు జీవన్‌టోన్ కొన్నారంటే మీ శరీరం ధృఢమై, తూనిక అధిక మగుటకు మేము గ్యారంటీ ఇవ్వగలము.

ఆరోగ్యమే భాగ్యము

నిజమే ఆరోగ్యమే భాగ్యము. ఆరోగ్యం బాగా వున్నట్లయితే డబ్బును సంపాదించటం అసాధ్యమేమీ కాదు! లేకుంటే... జీవన్‌టోన్ సాధారణమైన వ్యక్తులకు నవ్వే వ్యాధులను ఇట్టే బాగుచేయగలదు. మీరు మీ వయసుకన్న అధిక వయసుగలవారిలా గోచరిస్తున్నారా? అలాగైతే వెంటనే ఉపయోగించడం ప్రారంభించండి **'జీవన్‌టోన్'.** మీకు తగినంత ఆరోగ్యం, ధృఢకాయం, తూనిక సమకూరిన వెంటనే జీవన్‌టోన్ ఉపయోగించుట ఆపుచేయాలి.

కాగా దేహానికి బలం సమకూర్చడానికి, తూనిక అధికరించడానికి జీవన్‌టోన్‌లో కొన్ని విశేషమైన మూలికలను చేర్చబడి యున్నవి. కాని ఇందులో జంతువుల క్రొవ్వు చేర్చబడి యుండలేదు.

స్పెషల్ జీవన్‌టోన్ పెద్ద కేసాలు అన్నిచోట్ల మాత్రంగా లభించగలవు. (వ్యాయామం అవసరంలేదు.) ఒకవేళ ఇంతకుముందు అలవాటు వున్నట్లయితే కొనసాగించవచ్చు.

వెల : **454** గ్రాములు (1 పౌండు రు. **18/-**)

సెల్‌బాయిల్ మరియు సెల్సో టానిక్ : వయసుకు వచ్చినవారికి మాత్రమే వెల : రు. **24-00** (ఉభయులకు)

స్కిన్ విక్సు : మొటిమలను తొలగించి మీ ముఖమును సుందరముగా తేజోవంతముగా మంచును. వెల : రు. **20-00**

క్రింది చోట్లయందు లభించగలవు :

వరంగల్ : ఆయుర్వేద రసాయనశాల, జె. పి. ఎన్. రోడ్డు ఆయుర్వేద మెడిసిన్ ఆయుర్వేదశన్ గ్రిడియన్స్, ఎన్. వి. రోడ్డు. మచిలీపట్నం : ఉమామహేశ్వర ఆయుర్వేదిక్ ఏజెన్సీస్, తెనాలి : గుడివాడ హనుమంతరావు & సన్స్. హైదరాబాద్ : సంపత్ & కం., పంజగుట్ట, జైరాం మెడికల్స్, కోటి, బ్యాంక్ రోడ్డు, వసంత్ మెడికల్‌స్టోర్స్, 4–4–393, బ్యాంక్‌రోడ్డు, మహేశ్ మెడికల్‌హాల్, క్లాక్ టవర్ ఎదుట, విష్ణుమెడికల్ హాల్, గుల్జార్‌హౌస్. ఇచ్ఛాపురం : జనతా మెడికల్‌స్టోర్స్. పర్లాకిమిడి : సి. ధర్మనారాయణమూర్తి & సన్స్. కాశీబుగ్గ : తంగుడు నారాయణమూర్తి. టెక్కలి : టి. ఎస్. ఎన్. మూర్తి. పార్వతీపురం : పద్మిని మెడికల్ స్టోర్స్. పాలకొండ : సూర్య డ్రగ్ హౌస్. శ్రీకాకుళం : పట్నాల సత్యనారాయణ అండ్ సన్స్, పాలకొండ స్ట్రీట్. విజయనగరం : ముద్దాల లింగ్రాజు (?) మెయిన్‌రోడ్డు. విశాఖపట్నం : సీలన్ & కం., ఎ.వి. ఎన్. కాలేజి రోడ్డు, డా. జె.ఎ. శాస్త్రి, సూర్యాబాగ్ జంక్షన్. రాజమండ్రి : ఈశ్వరరావ్ & కం., జైహింద్ బిల్డింగ్. గుంటూరు : ఆంజనేయ మెడికల్స్, జిన్నా టవర్‌సమీపం. శ్రీ సత్యనారాయణ ఏజెన్సీస్. కాకినాడ : లక్ష్మీనారాయణ కంపెనీ. విజయవాడ : శ్రీ ధనలక్ష్మి మెడికల్‌స్టోర్స్, సూర్యా మెడికల్ స్టోర్స్, పొట్టిరోడ్డు. అనకాపల్లి : కామమంచి అప్పలరాజు. మదనపల్లి : హయగ్రీవ షాప్, 10–75 నెహ్రూస్ట్రీట్. నెల్లూరు : కె. ఎస్. రావ్ & సన్స్, ట్రంక్‌రోడ్డు. నరసరావుపేట : కమర్షియల్‌మార్కెట్ — 2 టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదుట. సికింద్రాబాద్ : జ్యోతిమెడికల్‌హాల్ 28. ఎమ్. జి. రోడ్డు, డి. జె. నికల్ & కంపెనీ, సుభాష్‌రోడ్డు. ఖమ్మం : మసీదు, శారదాస్టోర్స్, 3106 రాష్ట్రపతిరోడ్డు. బాపట్ల : డా. మల్లేశ్వరరావ్, ఆర్.ఎమ్.పి. మెడ్వర్స్ ముగల ఆయుర్వేద ఆలయం. రావుల్పాలెం (?) : రామకృష్ణ మెడికల్ అండ్ జనరల్ ఏజెన్సీస్, రైల్‌పేట. తాడేపల్లిగూడెం : కల్యాణరామ ఆయుర్వేద వైద్యశాల, మామిడివారిస్ట్రీట్, పవర్ బ్రిడ్జి సమీపం. కందుకూరు : ముల్లిశెట్టి వెంకటేశ్వర్లు మెడికల్ స్టోర్స్. తిరుపతి : తారిగొండ మెడికల్స్, 247–బి, సరోజినిరోడ్డు. అనంతపురం : డి. సోమనాథశాస్త్రి, మునిసిపల్‌కులోని. రాజమండ్రి(?) : రూపా మెడికల్‌స్టోర్స్, మునిసిపల్ మార్కెట్టు, సుభాష్ రోడ్డు. అనంతపురం : కో–ఆపరేటివ్ సెంట్రల్ సొసైటీ లిమి., రైల్వేస్టేషన్ సమీపం. పులివెందుల : శ్యామల మెడికల్ స్టోర్స్, మెయిన్‌బజార్. హిందూపురం : కె. ఆర్. భాస్కరయ్య & సన్స్, మెయిన్ బజార్. బాలాజీ మెడికల్ సెంటర్, మెయిన్‌బజార్. ఆదోని : కమలాపురం గోవిందశెట్టి, ఆర్. ఎమ్. పి. కమలాపురం నాగయ్యశెట్టి & సన్స్, కొత్తగూడెం : పరేంద్రుల శంకరయ్య & సన్స్. ధర్మవరం : శ్రీ పంజాండేశ్వర మెడికల్‌స్టోర్స్, మెయిన్‌బజార్. గుంతకల్లు : గోపాల్ మెడికల్‌స్టోర్స్. జంగారెడ్డిగూడెం : లీల వెంకటరావ్. రాయదుర్గం : శ్రీలక్ష్మీవెంకటేశ్ మెడికల్‌స్టోర్స్. తాడిపత్రి : కృష్ణ మెడికల్స్, మెయిన్‌రోడ్డు. గోరంట్ల : వెంకటేశ్వర మెడికల్ స్టోర్స్, హిందూపురం పోస్ట్. కర్నూలు : శ్రీ రామకృష్ణ మెడికల్‌హాల్, 52/19 బాప్టిస్ట్‌యన్‌రోడ్డు. గుత్తి : డి. ఆర్. రాజాశెట్టి & సన్స్, మెయిన్ బజార్. పామిడి : ఎస్. సి. చిన్నప్పశెట్టి. కడప–1 : శ్రీ సాయిరామ్ ఆయుర్వేదిక్ మెడికల్స్, 13/348 మదిరావ్‌స్ట్రీట్. గిద్దలూరు : ఎమ్. సాంబయ్యశాస్త్రి అండ్ సన్స్. అన్న మెడికల్‌స్టోర్స్ అండ్ బుక్ సెల్లర్స్.

ఆంధ్రదేశ పత్రికయందార్లు : మెసర్స్. బాలాజీ కెమికల్ వర్క్స్, ఎ. పి. ఐ. ఇ. 5 వ రోడ్డు, బాలానగర్, హైదరాబాద్—37. ఫోన్ : 269490.

పై తెలుపబడిన తయారీలు మీ ఊరియందు లభించనట్లయితే దయచేసి రు. 5—00 మాకు పంపిన మీకు వి. పి. పి. ద్వారా పంపగలము.

మెసర్స్ : జీవన్‌టోన్ ప్రోడక్ట్స్, 17/1, కెంగ్రిడ్జి రోడ్డు, అలసూరు, బెంగుళూరు-560 008

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938 - 1972]

శుక్రవారం : 6 7-'79
సిద్ధార్థి నామ సం. ఆషాఢ శు. ద్వాదశి
సంపుటము 72 : సంచిక 43

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ :
నటి సుష్మావర్మ
(ఫొటో : శాంతిలాల్ ఖత్రీ)



ముఖచిత్రం

ఈ వారం 22.6.79 సంచిక శ్రీ యం. కృష్ణంరాజు ముఖచిత్రము అత్యంత ఆకర్షణీయముగా ఉండి, వర్ణంతో ఆనందమును కలిగించినది. ఆంధ్రపత్రిక వారపత్రిక అత్యంత సుందరముగా రూపొందించబడుతున్న సంపాదక వర్గము అభినందనీయులు. రెండు సీరియల్స్ చాలా ఇంటరెస్టింగ్‌ పడి, మరల వారము పత్రిక ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూసేవిధముగా ఉన్నవి.

—వి. బి. యస్. సుబ్బ్యం, ఎ. వి. ఆర్. కె. సుబ్రహ్మణ్యం, రాఘవేంద్రరావు, పాండు, హనీఫ్, షాషా, రామమోహన్, మొయిన్, సలీమ్, సిద్దన్న.
(విజయవాడ.)

* * *

22—6—79 పత్రికలో కృష్ణంరాజు ముఖచిత్రంతో వెలువడిన పత్రిక చాలా ఆకర్షణీయంగా ఉన్నది. ప్రతీ సీరియల్ కథ చాలా బాగుంది.

ఎ. సుస్తామ్మ, (కావలి.)

* * *

మేటి మేటి నటుడైన కృష్ణంరాజు ముఖచిత్రంతో వెలువడిన 22—6—79 తేది నాటి ఆంధ్ర పత్రిక వారపత్రిక సీట్‌గా ఉండి బ్రైట్‌గా కనిపించింది.

కె. సుధారాణి, మిత్రులు. (కుప్పం)

* * *

ఈవారం ముఖచిత్రం [విలాసయాత్ర] మాకు తృప్తినివ్వలేదు. సినిమా ట్రాప్ కూడా తప్పుగా ఉన్నది. కార్టూన్స్ బాగున్నాయి. కథలో ఎత్తుగడ బాగుంది.

డి. వి. యస్. మూర్తి (కుమారపురం)

సీరియల్

విలాసయాత్ర 15=6=79 వారం పత్రిక ముఖచిత్రం వెరైటీగా ఉంది.

రామాయణం నటుల రంగుల బొమ్మలు ఆకర్షణీయంగా ఉన్నాయి. ఇవి ఇది ఒక సెంటరుకా సీరియల్ ఈవారం ఆకర్షణీయమైన మలుపు తిరిగింది. సామెతల కథ ఈవారం ఏ ప్రత్యేకతా కనబర్చలేదు. కథల్లో నాకు తృప్తి అను టక్కుటి పేరుంది కథ చెప్పేతీరు బాగా ఉంది కాని ముగింపు అస్పష్టంగా ఉండి ఏదో వెలితి అనిపించింది.

బద్వేలి రమేష్ (అనంతపురం)

(49 వ పేజీ చూడండి)



రాగరేఖ

సీరియల్

మాధవపెద్ది పుణ్యశీలా ప్రసాద్

ముహూర్తాలు పెట్టుకున్నాక హృదయాలు మరింత చేరువయ్యాయి ఇద్దరికీ.

ఇద్దరూ— అదీ, ఇదీ అనకుండా అన్నీ మాట్లాడుకునే వాళ్ళు. కమ్మని కబుర్లు చెప్పుకునేవారు. కలిసి కలలల్లుకునేవారు. చిలిపి సరసాలాడుకునేవారు. ఆడుకునేవారు, పాడుకునేవారు. పెళ్ళయ్యాక ఎట్లావుండాలో — వూహించుకునే వారు. "ఈ టేబిల్ ఇట్లా బాగా లేదు. బీరువా అటుపక్క వుంటే బావుండేది. నేను వచ్చాక అన్నీ సర్దుతాను. వంటిల్లు చూడ్డానికి ఎట్లావుంటుందో— కర్టెన్లు మధ్యకి కట్ చేస్తే, అందంగా వుంటాయి" అనేది చిత్ర.

"నీ ఇష్టం...ఇది నీ యిల్లు. నువ్వేం చేసినా నాకిష్టమే. ఆ సర్దుడేదో ఇప్పుడే సర్దరాదు ?" అనేవాడు కృష్ణ కొంటెగా!

"ఆశ... పాపం..." నవ్వేది చిత్ర!

"నేనొక స్కూటరు కొంటాను. దాని మీద మనిద్దరం కలిసే వెళ్ళాలి ఎక్కడికైనా గూడా! అన్నట్లు పెళ్ళయ్యాక మనం హనీమూన్‌కి ఎక్కడికి వెళ్దాం? కాష్మీర్ వెళదామా—?"

"మీ ఇష్టం... నాకూ కాష్మీర్ చూడాలని ఎన్నాళ్ళనించో కోరిక..."

"నీ కోరికలన్నీ తీర్చడమే నాకానందం" సంతోషంతో నవ్వింది చిత్ర! "మనం చూడదల్చుకున్నవన్నీ ఇప్పుడే చూసెయ్యడం మంచిది మళ్ళీ ముందు... ముందు...పడుతుందో... పడదో..."

"ఏం ఎందుకు పడదు?"

"పిల్లా పాపలతో ..."

"ఛీ పొండి..." సిగ్గుపడి లేచి పారిపోయేది చిత్ర!

"ఆఁ!... ఆఁ!... అగు... అన్నట్లు ...

(గత సంచిక తరువాయి)

అప్పుడు... నా ప్రేమలో పాలు పంచుకోడానికి నీకు పోటీ వస్తారుగా?.. అప్పుడేం చేస్తావు..."

"అది పోటీ ఎట్లా అవుతుంది?" అనేసి మళ్ళీ నాలిక కరుచుకుని ఒక్క పరుగున వెళ్ళిపోయేది చిత్ర!

ఎంత మధురమైన రోజులవి. గంటలు నిమిషాలుగా— రోజులు క్షణాలలాగా గడిచిపోయేవి! కబుర్లు చెప్పుకుంటుంటే కాలమే తెలిసేది కాదు. ఆ అందమైన భవిష్యత్తు నించి ఇవతలకు రాబుద్ధి పుట్టేదే కాదు.

కలల్లో కబుర్లల్లో మూడు నెలలూ దాటి ముందుకు పోయేవారు. ఆ మూడు

జరిగినకథ 6 : శిల్పకి బెంగుళూరులోని కెనరా బ్యాంక్‌లో ఉద్యోగం రాగా, కృష్ణ అక్కడ చేర్పించటానికి వెళ్తుంటే రైలుకోసం పరుగెడుతున్న చిత్రను చూచి అతని మనస్సు గతంలోకి పరుగెడుతుంది. తల్లి ప్రసవ వేదనతో మరణించగా, తన తండ్రి అయిన వెంకట్రావ్‌ను చిత్ర ద్వేషించటం కృష్ణకు చిత్రంగా తోస్తుంది. అవివాహితుడైన తనతో శిల్ప ఉంటున్న కారణంగా ఆమెకు వివాహం జరగదేమోనని బాధపడ్తాడు కృష్ణ. అరుణ్‌తో అర్చనకి పెళ్ళి నిశ్చయమయిందని శిల్పకి చెప్తుంది వైదేహి. అర్చనని పెళ్ళి చేసుకోవటం అరుణ్‌కి గాని, అరుణ్‌ని పెళ్ళి చేసుకోవటం అర్చనకి కాని యిష్టముండదు. అరుణ్, శిల్ప ఒకరినొకరు ప్రేమించుకుంటారు. చిత్రని పెళ్ళి చేసుకుంటానని ఆమె తండ్రి వెంకట్రావ్‌తో కృష్ణ చెప్పగా, ముహూర్తం పెట్టిస్తాడు.

నెలలూ గడిచితాము ఏకమయ్యే రోజు ఎప్పుడెప్పుడా అని ఎదురు తెన్నులు చూడసాగారు. కాని... కాని... ఆ రోజు సమీపించకముందే— ఆ క్షణం రాకముందే... కృష్ణ జీవితం ఒక పెద్ద మలుపు తిరిగింది ఇద్దరి దారులూ వేరయ్యాయి. వారి మధ్య అగాధం ఏర్పడింది దారులు వేరవుతాయని తెలిస్తే... అగాధం ఏర్పడుతుందని ముందే వూహించి వుంటే... అవసర ముహూర్తం పెట్టించయినా సరే పెళ్ళి చేసుకునేవాడు చిత్రని! కానీ... ఇప్పుడేమనుకునీ ఏం లాభం?

చిత్రని ఇప్పుడు తను కలవకూడదు. తన మనసులో ఏర్పడిన రాగరేఖ రేఖా మాత్రంగానే వుండిపోయింది. అది వెన్నెల వెలుగై తన జీవితాన్ని కాంతివంతం చెయ్యలేదు. తను దురదృష్టవంతుడు ఆ విషయంలో!

*　　*　　*

గతంలో మునిగిపోయిన కృష్ణ వర్తమానంలోకి వచ్చే వరకూ చూస్తుండిపోయింది శిల్ప—

"భోంచేద్దామా, బాబాయ్ ..." నెమ్మదిగా అడిగింది. లేచాడు కృష్ణ. కృష్ణకి బ్రెడ్డూ పాలు ఇచ్చి, తనుకూడా భోజనానికి కూర్చుంది శిల్ప

14

అరుణ్ వచ్చాడు. శిల్పకి అతడి వాలకం చూస్తేనే అర్థమైపోయింది. ఇంట్లో ఏదో యుద్ధం జరిగినట్లు తోస్తోంది. ఉత్సాహంగా లేడు. శిల్పకి మనసంతా ఏదోగా అయింది, గుండె దడదడ లాడింది. ఏం చేస్తాడోనని!

అరుణ్ చిరాకంగా శిల్పని చూడంగానే మాయమైంది! ఆప్యాయంగా ప్రేమగా చిఱునవ్వు నవ్వాడు.

శిల్ప కృష్ణకి పరిచయం చేసింది అరుణ్‌ని. అతణ్ణి చూసిన కృష్ణకి ఆనందం కలిగింది. మంచివాడు బుద్ధిమంతుడు యోగ్యుడు- అందగాడు-అనుకున్నాడు.

భోజనం అయ్యాక మాటలు మొదలయ్యాయి. శిల్ప అడగడానికి సంకోచించినా అక్కడ జరిగిన విషయాలు తనే చెప్పాడు అరుణ్! మరీ వివరంగా గాకుండా మూడు ముక్కల్లో చెప్పాడు. వాటి అర్థం— 'వైదేహి- ఆమె భర్త- బాగా అప్‌సెట్ అయ్యారని!' శిల్ప బాధపడింది.

ఆ తరవాత వాళ్ళ సంభాషణలో పాల్గొనలేక పోయింది. కృష్ణ, అరుణ్ మాట్లాడుకుంటుంటే వింటూ కూచుంది. పెళ్ళి ప్రసక్తి రాంగానే అక్కడినించీ లేచి వెళ్ళిపోయింది.

అరుణ్ నెమ్మదిగా మొదలు పెట్టాడు. "కృష్ణగారూ, 'పల్లకొచ్చి ముంతదాచడం' ఎందుకు? నేను శిల్పని వివాహం చేసుకోవాలని నిశ్చయించుకున్నాను. ఆమె కూడా ఇష్టపడింది. మీ అభిప్రాయం కనుక్కుందామని వచ్చాను. మీరు సరేనంటే చాలు— నాకు! నా వివరాలు శిల్ప చెప్పిందో ... లేదో..."

"నాకెవరూ లేరు. ఉన్నదే — అక్క, బావ. వాళ్ళిద్దరూ కూడా ఇప్పుడు నేనంటే, కోపంతో వున్నారు. నాకు నా రెక్కలే ఆధారం—"

"అన్నీ నాకు శిల్ప చెప్పింది. కానీ — మీరు తొందర పడుతున్నారేమో, నిదానంగా ఆలోచించి నిర్ణయానికి వస్తే మంచిది. పెళ్ళంటే నూరేళ్ళపంట, జీవితానికి అతి ముఖ్యమయింది— పెళ్ళి. ఈ విషయంలో తొందర పడ్డామో, జీవితాంతం విచారించవల్సి వస్తుంది." అన్నాడు కృష్ణ.

"నేను తొందరపడి ఈ నిర్ణయానికి రాలేదండీ, బాగా ఆలోచించే నిర్ణయించుకున్నాను. నేను పెళ్ళంటూ చేసుకుంటే శిల్పనే చేసుకోవాలని నా నిశ్చయం — కానీ, మీకేమన్నా అభ్యంతరం వుంటే చెప్పండి. నేను, నా భాష వేరు, అంతె ఆ ఒక్కటే తేడా గానీ- మిగతా అన్నిట్లోనూ మీ శిల్పకి నేను తగినవాడినే అనుకుంటా. మీరు ..." అరుణ్ ఆగిపోయాడు. ఈ మాటలు వింటూనే చిత్రమైన నవ్వు మెదిలింది కృష్ణ పెదవుల మీద!

"శిల్ప గురించి అన్ని వివరాలూ తెలుసుకోవాలని మీకు లేదా?" హఠాత్తుగా అడిగాడు కృష్ణ.

"ఆమెని పెళ్ళి చేసుకోడానికి నాకు తెలిసిన వివరాలు చాలు." నిశ్చలంగా అన్నాడు అరుణ్.

"ఆల్‌రైట్ మిస్టర్ అరుణ్, మీకు శిల్పనివ్వడానికి నాకే అభ్యంతరమూ లేదు. కానీ... కానీ ... శిల్పని గురించిన అతి ముఖ్యమయిన విషయాలున్నాయి. అవి ఇంతవరకు ఇతరులు ఎవరికీ తెలియవు. నేను చెప్పలేదు కూడా! కానీ- ఇప్పుడు చెప్పాల్సిన సందర్భం వచ్చింది కాబట్టి చెబుతున్నాను. శిల్పని పెళ్ళి చేసుకోబోయే — — సంగతి తెలియాలి. చెప్పడం నా ధర్మం కూడా..." ఆగాడు కృష్ణ. కుతూహలంగా చూశాడు అరుణ్.

"కానీ ... కానీ ..." అని మళ్ళీ ఆగిపోయాడు కృష్ణ.

"మీ అభ్యంతరం నా కర్థమయింది. మీరు శిల్పని గురించి ఎటువంటి విషయాలు చెప్పినా నా నిర్ణయంలో మార్పు రాదు. ముమ్మాటికీ శిల్పే నా భార్య. నేను ఇంత దృఢ నిశ్చయానికి వచ్చానంటే, ఈ కారణంగా నన్ను పెంచి, పెద్దచేసి, చదువు చెప్పించి, ఇంత వాడిని చేసిన మా అక్కా బావలతోనే విరోధం తెచ్చుకున్నాను..." అరుణ్ మాట



లతో కృష్ణ కళ్ళు ప్రశంశాపూర్వకంగా మెరిశాయి.

"సరే చెప్తాను అంతా చెప్తాను. ఇక్కడ నా గురించి కొంత చెప్పాలి...'' వింటున్నాడు అరుణ్.

"నన్ను కనంగానే ఈ లోకం వదిలింది మా అమ్మ. మా నాన్న కూడా నేను ఎస్. ఎస్. ఎల్. సి. చదువుతూండగా మా అమ్మని కలుసుకున్నారు. మా అమ్మ, నాన్న లకు నేనొక్కణ్ణే సంతానం. ఇంక నన్ను చూసుకునేందుకు ఎవరూ లేరు. అమ్మ వైపూ, నాన్నవైపూ కూడా నాకు దగ్గర వాళ్ళు అంటూ ఎవరూ లేరు. నా పెంపుడు తండ్రి ఎవరో తెలుసా? మా నౌకరు రామయ్య. దూరపు చుట్టాలంటూ వున్నా వాళ్ళెవరూ నా గురించి పట్టించుకోనేలేదు. నా బంధువూ, చుట్టమూ, స్నేహితుడూ, అన్నీ రామయ్యే అయ్యాడు. కాలేజీలో చేరి నేను చదువుకుంటుంటే రామయ్యే వంట చేసి ఇల్లు చూసుకునేవాడు. రామయ్యే నాకు కూడా కొన్ని పనులు నేర్పాడు. ఇద్దరం కలిసి ఇంటిచుట్టూ మంచి తోట పెంచాం. ఇట్లాగే అన్ని పనులూ చేసుకునే వాళ్ళం. నేను కొన్ని కథలూ, రామాయణ, భాగవత, భారతాలు రామయ్యకి చదివి విని పిస్తూ వుండేవాణ్ని. పేపర్లో విశేషాలు చదివి వినిపించే వాణ్ని నన్ను కనిపెట్టుకు వుండేవాడు రామయ్య. అతడికి నేను అండగా వుండేవాణ్ని! ఇట్లాగే నా చదువు పూర్తయ్యేవరకు జరిగింది.

నాకింకో వ్యాపకమే లేదు. కాలేజీ - చదువు, ఇల్లు, రామయ్య అంతే! రామ య్యని నేను నౌకరులాగా ఎప్పుడూ చూడ లేదు. అతడు నాకు కన్న తండ్రి కంటె ఎక్కువ!

నాకు ఊళ్ళు చూడడమంటే అప్పట్నొ ఉంచే సరదా. లోయని కొత్త విషయాలు తెలుసుకోవాలంటే ఉత్సాహం! ప్రతి సెలవల్లోనూ కొన్నాళ్ళపాటు ఊళ్ళు తిరిగి వస్తూవుండేవాణ్ని. మా నాన్న ఏదో కొంత ఆస్తి, బాంకు బాలెన్సూ వుంచడం వలన నాకు డబ్బుకు లోటుండేదికాదు. మొదట్లో రామయ్యని కూడా నా వెంట తీసుకెళ్ళే వాణ్ని ఆ తరువాత కొన్నాళ్ళకి తను ప్రయాణాలు చేయలేనంటూ నాతో రావడం మానేశాడు.

రాగరేఖలు

రోజులు విశ్రాంతిగా గడిచి పోయేవి. నా ఎమ్. ఎస్. సి. పరీక్షలు దగ్గిరకొచ్చాయి. అప్పుడే, అప్పుడే నాకు చిత్రతో పరిచయ మైంది...'' వింతో దీక్షగా వింటున్నాడు అరుణ్.

చిత్రతో తన పరిచయం వృద్ధిచెందటం, ఆమె తల్లి మరణం, ఆ తరువాత ఆమెతో తను మాట్లాడిన తీరు, తమ పెళ్ళి నిశ్చయమయ్యేదాకా చెప్పాడు కృష్ణ.

మధ్యాహ్నం భోజనం చేసి కూచున్న వాళ్ళు అట్లా కూచునే వుండి పోయారు.

మధ్యాహ్నం కాఫీ ఫలహారాలు అక్కడికే తెచ్చిచ్చింది శిల్ప.

* * *

రాత్రి భోజనాలయ్యాయి. వాళ్ళకి పక్కలు వేసి, కావలసినవి అందించి శిల్ప వెళ్ళి పడుకుంది. కృష్ణ, అరుణ్ వరండాలో కుర్చీలు వేసుకుని కూచున్నారు. వాతావర ణం ప్రశాంతంగా వుంది. పున్నమి చంద్రుడు చల్లని వెన్నెలను ప్రసాదిస్తున్నాడు. మంద మందంగా చల్లగాలి వీస్తోంది. వెన్నెట్లో తోటలోని పూలు చిత్రంగా మెరుస్తున్నాయి. పారిజాతాలూ, సన్నజాజులూ, నైట్‌క్వీన్ ఈ మూడు రకాల సుమ సౌరభాలూ కలిసి మరొక అద్భుతమైన కొత్త సుగంధంగా మారి ప్రకృతిని పరవశింప జేస్తోంది. ఆ సువాసన అంతటా అలుముకొని మనసులను ఆహ్లాదపరుస్తోంది.

"లైట్ తీసివేస్తే మీ కేమన్నా అభ్యంతరమా ?'' అడిగాడు కృష్ణ.

"లేదండీ, చక్కని వెన్నెలుండగా ఇంకా లైటెందుకు ?'' అన్నాడు అరుణ్.

"ఎందుకంటే ఈ వెన్నెల అందం, వెన్నెట్లో ఈ తోట అందం, లైట్ లేకుండానే బాగుంటుంది.'' లైట్ తీసివేసి వచ్చి కూచున్నాడు కృష్ణ.

"అవునవును. సహజ సౌందర్యమంటేనే నాకు ఇష్టం'' అరుణ్ అన్నాడు. నవ్వాడు కృష్ణ. కాసేపు మౌనంగా వుండిపోయారు ఇద్దరూ. నిశ్శబ్దాన్ని చీలుస్తూ మళ్ళీ మొదలు పెట్టాడు కృష్ణ తన కథనాన్ని.

"మా పెళ్ళి నిశ్చయమైందని చెప్పాను గదా? అప్పటికింకా రెండు నెలలుంది పెళ్ళి. మా సెలవులు వచ్చాయి. సెలవుల్లో ఊళ్ళు చూడడం నా సరదా అని చెప్పాను గదా. ఆ సారి కలకత్తా, పూరీ, కటక్, భువనేశ్వర్ లను చూడాలని ప్లాను వేశాను. చిత్రను కూడా రమ్మన్నాను. కానీ పెళ్ళి కానిదే నాతో కలిసి ప్రయాణం చెయ్యడం తన కిష్టం లేదంది. నన్నూ మానెయ్యమంది. "పెళ్ళయ్యాక ఇద్దరం కలిసే వెళదాం'' అంది కానీ నేను వినలేదు. పెళ్ళయ్యాక మళ్ళీ వెళ్దాం, నా అలవాటు మానలేనన్నాను. అక్టోబరు దసరాల్లో ఆ ప్రాంతాల్లో గ్రాండ్‌గా ఉత్సవాలు చేస్తారుట! అవన్నీ చూడాలని నాకెన్నాళ్ళనించో వుంది'' అన్నాను.

మేమిట్లా వాగ్వివాదాలలో వుండగానే బంటూర్నించి వాళ్ళ తాతగారు పోయినట్టు వార్త రావడంతో చిత్ర వాళ్ళ నాన్నగారూ బయల్దేరి వెళ్ళారు గుంటూరు.

సరే చిత్ర వూళ్ళో లేనప్పుడు నేను నా ప్రయాణం మానుకుని, ఇక్కడవుండీ చేసేదేమిటి ? నాకూ ఏం తోచదు, అనుకుంటూ నేనూ బయల్దేరాను.

15

ముందు కలకత్తా వెళ్ళాను. హోటల్లో ముందే రూమ్ బుక్ చేసుకున్నాను. లేకపోతే

భారతీయ డాక్టర్లకు అమెరికా సత్కారం

తొమ్మండుగురు భారతీయ హృద్రోగ నిపుణులను అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ అనే వైద్య నిపుణుల సంస్థ ఈ సంవత్సరపు గౌరవ సభ్యత్వాలకు (ఫెలోస్) ఎంపిక చేసింది. ఈ గౌరవాన్ని వీరికి ఇవ్వటమంటే కార్డియోవాస్క్యులర్ చికిత్సా రంగంలో వీరి వైశిష్ట్యాన్ని గుర్తించటమన్నమాట.

జూన్ ఒకటో తారీఖున న్యూఢిల్లీలో జరిగిన ఉత్సవంలో ఇండియాలోని అమెరికా రాయబారి డాక్టర్ రాబర్ట్ గొహీన్ ఈ ఫెలోషిప్ పొందిన ఒకరైన డాక్టర్ అమృత్ ఎస్. వర్మకి ఇందుకు సంబంధించిన యోగ్యతా పత్రం బహూకరించారు.

ఈ తొమ్మిది మంది డాక్టర్లలో ఇద్దరు దక్షిణ భారత దేశానికి చెందినవారు.

పెళ్ళిమొక్క !

ఇండోనేషియాలో పెళ్ళి చేసుకోదలచుకున్న అబ్బాయి, అమ్మాయి కలిసి, వారి పెళ్ళి ముహూర్తానికో నెల ముందు ఒక చెట్టును నాటి, రోజూ నీళ్ళు పొయ్యాలట. అలా ఓ ముప్పయి రోజులయ్యాక వారు నిరభ్యంతరంగా పెళ్ళాడవచ్చునట. ఈ ట్వెంటీఫస్టు (కాదా!) సెంచరీలో గర్భవతి అయిన అమ్మాయి ఆ గర్భానికి కారణమయిన అబ్బాయిని ఎమర్జెంటుగా పెళ్ళాడేయ్యాలంటే యీ ముప్పయి రోజుల తతంగం ఏమిటి! ఎటుం!!

ఏ ఎండ కాగొడుగు !

దక్షిణ భారతదేశంలో ఒక గొప్ప వ్యాపారస్తుడు అలనాడు సంజయ్‌గాంధీకి గొప్ప స్నేహితుడుగా వ్యాపారంలో తోడుగా చెలామణి అయ్యేవాడట. కాలం మారినందువల్ల అతడు యిప్పుడు ప్రధాని మొరార్జీ కొడుక్కు స్నేహితుడై, సన్నిహితుడై, వ్యాపారంలో తోడునీడై కూర్చోడమేగాక, కాంతీదేశాయ్ తండ్రికి కూడా యిష్టుడై, అంతతో ఆగక, ఆ తండ్రి గారితో గానీ, కొడుకుగారితోగాని విదేశాలకు సహితం వెళ్ళొస్తున్నాడట. ఎవరాధన్యుడు!!

ఫొటోకబాసికం !

హర్యానాకు చెందిన సోనిపేట అనే వూరిలో ఒక వ్యవసాయదారుడైన జమిందారు తన కూతుర్ని ఇచ్చి ఓ మిలిటరీ ఆఫీసరుకు వివాహం చేయనిశ్చయించి, పెళ్ళి ముహూర్తం పెట్టి తతంగమంతా చేసుకొచ్చున్నాడట. తాళికట్టే సమయానికా ఆ పెళ్ళికొడుకు రాకపోయేసరికి లాభం లేదని అతని ఫొటో పెళ్ళిమండపంలో పెట్టి పెళ్ళి కూతురు మనతాళి తానే కట్టుకుందట.

ప్రభుత్వాసుపత్రిలో పసిగుడు చేయి తిన్న జంతువు ?!

గ్వాలియరుకు చెందిన ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో ఐదురోజుల పసికందు కుడిచేతిని ఏదో చెయ్యిగానీ ఏదో జంతువు దాన్ అయిపోతేదీదాకా తినేసిందట. దాన్ని అయ్యాక ఆసుపత్రి ఆ తల్లి పిల్లల్ని వేరుచేసి, తల్లిని ఏదో చికిత్స కోసం వేరే వార్డులో పెట్టి, యీ పసిగుడ్డును వేరేచోట వుంచారు. ఆరోతేదీ వుదయం డ్యూటీకి వచ్చిన నర్సు యీ ఘోరంచూసి చెప్పనంటేటు అసలు ఏ జంతువు, ఎలా, ఎప్పుడు ఆ పసిగుడ్డు చేయి తినేసిందో, డ్యూటీలోవున్న నర్సులు ఏమయ్యారో అనే విషయం కోసం జిల్లాకలెక్టరు గారు ఓ ఎంక్వయిరీని నిర్ణయించారట. యథారాజా, తథా ప్రజా అని కేంద్రం ఆరంభించిన కమిటీలే రాష్ట్రాలూ వ్యవస్థలూ కూడా ఆరంభించడంలో ఆశ్చర్యంలేదు గానీ, కమిటీల కోసం నేరాలూ, ఘోరాలూ జరగాలా!

పరస్పర సహకారం !

కొచ్చిన్‌లో ఓ ఆరుగురు పిల్లలతల్లి, 35 ఏళ్ళయిల్లాలూ తన భర్తకు విడాకులిచ్చి ఆ విడాకులు అనుమతి దొరికిన తక్షణం తనకన్నా ఏడు స్సులో తొమ్మిదేళ్ళు చిన్నవాడైన ఓ యువకుణ్ణి పెళ్ళాడేసిందట. ఆవిడకా కుర్ర నాగన్నతో అంతకు క్రితమే రహస్య సంబంధం వుందట. అతడు నా మనోహరుడు అంటూ ఆయిల్లాలు. తన భార్య సీతమ్మకు ఆ యువకునితో గత మూడేళ్ళుగా సంబంధం చూసి చూసి విసుగెత్తి ఆమె భర్త కుమార లైవాల్ పేరుగా తన భార్య ప్రియుని ఇంటికి తనభార్యను వెంటబెట్టుకుని వెళ్ళి అక్కణ్ణుంచి ఆతన్ని తనతో రమ్మనమన్నాడట. ముగ్గురూ కలిసి సబ్ రిజిస్ట్రారాఫీసుకు వెళ్ళారట. తాను విడాకులిస్తున్నట్టు రాసి భార్యను సమ్మతికి సంతకంచేయమంటే ఆమె ఎగిరి గంతేసి చేసేసిందట. ఆమె ప్రియుడు సాక్షి సంతకం చేశాడు. ఆనక తనభార్య ఆమెప్రియుడూ చేసుకున్న రిజిస్ట్రరు పెళ్ళినియాతడు సాక్షి సంతకం చేశాడు.



మద్యనిషేధంవల్ల సోడా ఫ్యాక్టరీల మూత !

పాండిచ్చేరిలో మద్యనిషేధం అమలు జరపడం వల్ల సుమారు ఎనభై సోడా ఫ్యాక్టరీలు వాటంతటవి మూల పడ్డాయట. పాండిచ్చేరి, కారైకల్‌లలో సోడా ఫ్యాక్టరీ సొంతదారులు, అమ్మకం చేసే వారూ గోళ్ళు కొరుక్కు తినేసి, యిహ గోళ్ళుకూడా లేక గోలపెడుతున్నారట. పాండిచ్చేరిలో రోజుకు ఇరవై వేల సోడాల అమ్మకం వుండేదట. ఇప్పుడు ఒంట అమ్మకమే గగనంగా వుందట.

తలపాగా తప్పనిసరి !


లండనులోని ఒక స్కూలులో కుల్వీందర్‌సింగ్ అనే పదకొండేళ్ళ కుర్రాడిని ఆ స్కూలు ప్రిన్సిపాలు గారు తలపాగా చుట్టుకురాలేదని ఆంక్ష విధించారట. సిక్కులు తమ మత సాంప్రదాయాన్ననుసరించి తలపాగా ధరించి తీరుతారు. మరిహ ఓవాల్వర్ హాంప్టన్‌కు చెందిన స్కూలు ప్రిన్సిపాలు గారికథ ఏమో! లోగడ స్కూటరు నడిపే సిక్కులు తలపాగా లకుబదులు శిరోధారణం [హెల్మెట్] ధరించి తీరాలంటే సిక్కులంతా చేరి హటం చేసి లండను లోనే నెగ్గుకున్నారు కదటా!

అబ్బాయిని అమ్మాయిగామార్చిన యంత్రం!

సూరత్‌కు చెందిన భట్టియాత్ గ్రామంలో వజ్రాలను కోసే ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఓ యువకుడు ఓ మిషనుకు దగ్గరగా కూర్చుని వజ్రం పని పట్టనారంభించే సరికి అతని పంచభాగం నా మిషనులో చిక్కుకుంది. ఆ మిషను అధిక వుత్సాహంలో అతని లింగాన్ని నలిపేసి, అతని పురుషాంగం పూర్తిగా లాగివేసిందట. స్నేహితులైన ఆ యువకుణ్ణి ఆసుపత్రిలో చేరుస్తే, డాక్టర్లు ప్లాస్టిక్ సర్జరీ చేసి ఆ యువకుణ్ణి యువతిగా మార్చేసి, "నచ్చిన అబ్బాయిని చూసి పెళ్ళిచేసుకో పో" అని ఆశీర్వదించి పంపేశారట.

అత్తమీద కోపం...!

లక్నోలో కోపోద్రేకులైన ప్రజలు అమ్మకం సన్నిం దంతు విహిత అర్పులు సాగిస్తుంటే ఓ కానిస్టేబుల్ వారిపట్ల కాయించబోయే సరికి ఆ ప్రజా క్షోభం అతనిమీద తిరిగి అతని బట్టలన్నీ నిప్పు అని లాగివేసి వీధిన పేపి, ఆ మొత్తాన్ని తిరిగదెట్టి అతనాపు దిగంబరంగా రోడ్డువెంట పూరేగించారు.





పరిశ్రమ

పాలడుగు వెంకటేశ్వరరావు

'నమస్కారం సార్.'

కేంటీనుకి వెడదామని అడుగులు వేస్తున్నవాడ్ని ఆగాను. ఆగి, బుజాలమీదుగా వెనుదిరిగి చూసాను.

నన్నే !! ఆ నమస్కారం నాకే నాకే !!! ఇన్నేళ్ళుగా అడ్డమయిన ప్రతివాడికీ నమస్కారాలు పెట్టటమేగాని పెట్టించుకోవటం అలవాటు లేని నాకు ఆనందం పుట్టుకు వచ్చింది. ఈ పెద్దమనిషికి నాలో ఏం గొప్పదనం కనబడింది అన్న విచికిత్సా ప్రారంభమయింది నాలో.

వెనక్కి తిరిగాను. అలా సౌజన్యంతో నాకు నమస్కారం అర్పించిన ఆ యువకుడు సన్నగా పొడుగ్గా వున్నాడు. రేగిన జుట్టు, కళ్ళజోడు, చురుగ్గా చూస్తూ వున్న కళ్ళు.

అతను నవ్వుతున్నాడు. నేనూ నవ్వాను. నావద్దకు వచ్చి షేక్‌హాండిచ్చి, 'వెంకన్న ప్రభుపు 'మీరేగదాండి?' అని అడిగాడు; హార్దికంగా నవ్వి.

గతుక్కుమన్నాను. నాలో కోపం బుస్సున పొంగి వచ్చింది. కొత్త మనిషి మీద కోపం చూపించటం బావుండదని లోలోపలే అణచుకున్నాను.

మా ఆఫీసులో జనం నాకు పెట్టిన ముద్దు పేరు అదని నాకు తెల్సు. ఆ పేరుతో నన్ను ఎవరు పిల్చినా ఫైరవుతానన్న అక్కసుతో ప్రతివాడూ నా మాటన నన్ను ఆ పేరుతోనే వ్యవహరించటం నాకు బాధగనే వుంది. కాని ఇది చాటుమాటు 'గిల్టింగ్' అయ్యె!

దిగులుగా నిట్టూర్చాను.

'నా పేర భాస్కరరావు బి. ఏ. అండి' అన్నాడు అతను మాటల్లోకి దిగుతూ.

'వెరీ గ్లాడ్. బి. ఏ. అంటే?!' అని కొంటెమాట వదిలాను. ఆ మాత్రం నాకు తెలీదా అన్నట్టు చిత్రంగా చూసాడు చాలా బాధపడిపోయాడు, కూడా.

'ఆ మాత్రం తెలీదా సార్ బి ఏ. అంటే బాచిలర్ ఆఫ్ ఆర్ట్స్' అన్నాడు.

'భాస్కరరావు బి. ఏ. అంటే బొగ్గులు అవంత భాస్కరరావు కూడా కావచ్చు గదా' అన్నాను. 'కొట్టారు సార్, దెబ్బ' అని పకపక నవ్వాడు. నేనూ గలగల నవ్వాను. 'మీ సెన్సాఫ్ హ్యూమర్‌కి జోహారు' అంటూ పొగిడాడు. ఇంకా కొన్ని మాటలతో కలిపి.

ఆ పొగడ్తకి వుబ్బి— 'రండి కాఫీ తాగుదాం' అని కాంటీనుకి దారి తీసాను. ఒకమూల టేబులుమీద కూర్చుని కాఫీకి ఆర్డరిచ్చి—'ఇక చెప్పండి. ఏమిటి విషయం?' అన్నాను. భాస్కరరావు కొన్ని క్షణాలు నా వంక సూటిగా తీక్షణంగా చూసాడు, ఆ చూపు ఎంతో ఎగ్రెసివ్‌గా వుంది. అందుకే నాకు యువకులంటే ఇష్టం. కనుకనే వాళ్ళలో కలిసిపోవటాన్ని నేను ఇష్ట పడతాను. అతను మొదలు పెట్టాడు.

'నేను బి ఏ. పూర్తి చేసి మూడు సంవత్సరాల నుంచి ఏదో ఒక వుద్యోగం కోసం ఎన్నో వందల వేలసార్లు ప్రయత్నించినమాట వాస్తవం. ప్రతిసారీ ఓడిపోయాను అయినా నా పట్టుదలని నికమార్కు ప్రయత్నాలు మానకపోవటాన్కి కారణంవుంది. మాది పెద్ద పేద కుటుంబం. నా చదువు పూర్తవటానికే మా వాళ్ళు ఎన్నో కష్టాలు పడి ఎంతో త్యాగం చేసారు. చదువు పూర్తయింది. ఇక ఏదో ఒక వుద్యోగం నాకు వస్తే సుఖపడాలని వాళ్ళు ఎంతో ఆశగా వున్నారు. ఆ పరిస్థితుల్లో ఇంకా వాళ్ళ నెత్తిమీద పూరికే కూర్చోవటం అన్యాయ మనిపించి ఇలాగ దేశంమీద పడ్డాను. మీ ఆఫీసులో...''

తక్కున అన్నాను; 'మా ఆఫీసులో ఖాళీలు లేవే. వెరీ సారీ.'

అతను చిరునవ్వు నవ్వాడు. 'కంగారు పడక నేను చెప్పేది పూర్తిగా వినండి సార్' అని మరల కథ కొనసాగించాడు భాస్కరరావు. కొట్టాడా దెబ్బ ?!

'ఇంతకీ నేననేది ఏమంటే మీ బెస్టు ఫ్రెండు పున్నారావు మా బంధువు. మాదీ ఆయనదీ ఒక వూరే. గుడివాడ దగ్గర జమీ దింటకుర్రు. అంటే ఈ వూరికి మావూరు ఇరవయ్యైదు మైళ్ళు. రానూ పోనూ ఛార్జీలు అయిదు రూపాయలు. నేను వైజాగు అర్మమెంటు డిపోలో ఒక చిన్న ఉద్యోగానికి అప్లయి చేద్దామని ఈ వూరు వచ్చాను. అప్లికేషన్లు చేరటానికి ఎల్లుండి ఆఖరి రోజు. అందువలన బ్యాంకులో పది రూపాయిల చలాను కట్టి ఈరోజే ఇక్కడ పోస్టు చేస్తేగాని అప్లికేషను టయిముకి అందదు. ఆ కారణంగ నేను మా వాళ్ళని మరోసారి బాధపెట్టి, అప్పు చేయించి, ఇరవై రూపాయలు పట్టుకుని ఇవాళ వుదయమే బయల్దేరి ఈ వూరు వచ్చాను. కాని ఈ విజయవాడలో బస్సు దిగగానే దరిద్ర దేవత నా బుజానికి ఎక్కి కూర్చుంది. నేను బస్సు దిగుతూన్నప్పుడే బస్సు ఎక్కటానికి జనం తోసుకుని తొక్కుకున్నారు. ఆ తోపు లాటలో ఎవడో ఆ మహానుభావుడికి నా జేబే దొరికింది— నా పాంటు జేబు కత్తిరించి ఆ ఇరవై రూపాయిలూ పట్టుకుని పోయాడు. తర్వాత చూసుకుంటే ఏం లాభం? దిగులు పడి ఆలోచించాను. పున్నారావుగురుతుకివచ్చాడు వెంటనే పని గడవాలి సమయం లేదు. అందు వలన మా పున్నారావు కోసం వచ్చాను. కాని ఆయనకి చిత్తూరు ట్రాన్సుఫరయిందనీ ఇటీవలే సంసారాన్ని కూడా షిఫ్టు చేశాడనీ తెలిసి నిరాశ చెందాను. అయినా ప్రయత్నం మానలేముగదా' అంటూ హాసించాడు. నేనూ నవ్వాను పాపం, పాపం పూర్ ఫెలో.

'ఆ పున్నారావుకి 'వెంకన్న ప్రభువు' అనే ఆయన బెస్ట్ ఫ్రండనీ, ఆయనదగ్గర డబ్బులకి కొదవలేదని కనుక ఆయన సహాయాన్ని పొందమనీ ఒక పుణ్యాత్ముడు సలహా ఇచ్చాడు. కనుక ఈ విషయంలో మీ సహాయం కోరి వచ్చాను' అన్నాడు అభ్యర్థనగా చూస్తూ.

''వెంటనే మీరు మీవూరు వెళ్ళి ఆ డబ్బు తెచ్చుకుని ఆ పని చేయవచ్చును గదా !'' అన్నాను. అతను తల అడ్డంగా వూపాడు; నన్ను తీవ్రంగా చూస్తూ నవ్వాడు.

'అది లాభంలేని పనండి.'

'ఎందువలన ?'

'ఈ డబ్బులే ఎంతో కష్టపడి తల తాకట్టు పెట్టి ఇచ్చారు, మావాళ్ళు. మేము చాలా పేదవాళ్ళం. అందువలన నేను ఇపుడు మావూరు వెళ్ళినా ఉపయోగంలేదు.'

కాఫీ వచ్చింది. కాఫీ తాగుతూ కొన్ని క్షణాలు మౌనంగా వుండిపోయేం.

'అందువలన మా పున్నారావు కి ప్రాణమైన మీరు నాకు ఈ సహాయంచేస్తే తప్పకుండా 'వడ్డీ'తో సహా మీ ఋణం తీర్చుకుంటాను' అన్నాడు. ఉలికిపడ్డాను. నేను వడ్డీలకి అప్పులిస్తానని 'వడ్డీల వెంకన్న ప్రభువు' అని నాకు పేరు పెట్టటమే గాక ఇలాగ వాళ్ళనీ వీళ్ళనీ

పరిశ్రమ

నామీదకి పుసిగొల్పటం అలవాటయింది 'మా వాళ్ళ'కి. ఇంతవరకు అతనెవరో నాకు తెలియదు. పున్నారావుకి బంధువునంటాడు. అందులో నిజమెంతో? అతనికి అప్పు ఎలాగ ఇచ్చేది!" అందువలన అడ్డప్రశ్నలు మొదలు పెట్టాను–నేను.

కాని అతను 'ఉక్కు పిండంలా' వున్నాడు. నేను 'బెల్లపాకం' అయితే అతను 'జీళ్ళపాకం' వలె వున్నాడు. నా అడ్డమయిన ప్రశ్నలకి చాలా గొప్పగా అడ్డదిడ్డమైన జవాబులు చెప్పేసి ఇక నేను అతని మాటని కాదన లేనటువంటి ఇరుకు పరిస్థితిలో నన్ను పెట్టేనంత పని చేశాడు భాస్కరరావు.

అందువలన ఇక 'లెక్చరు' లంకించుకున్నాను నేను.

'చూడండి. ఇంతవరకు మీరు చెప్పింది నేను విన్నాను–అవునా?"

'నిజమే' అని ఒప్పుకున్నాడు భాస్కరరావు,

'అందువలన ఇపుడు నేను మీకు రెండు ముక్కలు చెప్పదలుచుకుంటే మీరు వింటారా? మీ మంచికే.'

'తప్పకుండా నండి, అంతకంటేనా?'

'బి. ఏ. లో మీకు క్లాసు వచ్చిందా?'

లేదన్నట్టు తలాడించాడు అతను.

'బి ఏలో ఇవాళ రేపు క్లాసు తెచ్చుకున్నవాళ్ళు చాలామంది వున్నారు. వాళ్ళంతా కూడా మీవలెనే ఉద్యోగప్రయత్నాలలో వుండి వుండాలి. ఎందువల్లనంటారా? దేశంలో నిరుద్యోగ సమస్య చాల తీవ్రంగా వుంది. లక్షలాది మంది యువకులు చదువులు పూర్తిచేసుకుని ఉద్యోగాలకోసం ఆఫీసులు చుట్టూ తిరుగుతున్నారు. అందువలన ఇలాగ వుద్యోగాల కోసం తిరుగుతూ శక్తినీ సమయాన్నీ వృధాచెయ్యటం కంటె ప్రతివాడూ ఏదయినా ఒక ఉపాధి పథకాన్ని చేపట్టి ఎవరికాళ్ళ మీద వాళ్ళు నిలబడటం మంచిదంటాను."

'ఇవన్నీ రోజూ పత్రికలలో చదువుతూ వున్నవే. ఏవీ ఆ పథకాలు?' అన్నాడు. నేను నవ్వాను. 'వెరీ సింపుల్! నేను చెప్పనా? ఒక రెండు బర్రెలు పెట్టుకో. ఒక కోళ్ళఫారం లాటిది పెట్టుకో. మెల్ల మెల్లగా పైకి రావాలి. అందిన ఆధారాన్ని పట్టుకొని పైకి రావాలి. తెల్సిందా?'

'సారూ! బాగానే వుంది. కాని పెట్టుబడి ఏదీ? ఎవరిస్తారు?' అన్నాడు.

నేను పక పక నవ్వాను. అతను మొహం చిరగా చేసుకున్నాడు. 'మీరు చెప్పండి. ఇవాళ ఒక కోడిపెట్ట ఖరీదు ఎంత వుంటుంది?' అని ప్రశ్న వేశాను.

'పదిహేను రూపాయలు.' అన్నాడు

'అదేమంత పెద్ద పెట్టుబడికాదు. కష్టమయిందీ కాదు. ఔనా! ఆరంభంలో ఒకటి పెట్టుకోవాలి. అది గుడ్లు పెడుతుంది. అవి అమ్మి సంపాదిస్తావు. ఆ సంపాదనలో మరొకటి కొంటావు. తర్వాత ఇంకొకటి ఇలాగ అంచెలంచెలగా ఒక పెద్ద కోళ్ళ ఫారం తయారవుతుంది. జాగ్రత్తగా వ్యాపారం చేసుకుని ఆ నాలుగు డబ్బులూ పెట్టి ఒక ముర్రాజాతి గేదెని కొంటావు కాలక్రమాన ఒక డైరీ ఫారం తయారవుతుంది. ఈ పౌల్ట్రీ ఫారం డైరీ ఫారం – వీటి వలన వచ్చిన లాభాలతో ఒక చిన్న పరిశ్రమనే పెడవు నీ కాళ్ళమీద నువ్వు నిలబడటమేగాక పది మందికి ఉపాధికల్పిస్తావు. విన్నారా? ఇదండి పద్ధతి. అందుకు మీ యువకులే ముందుకురావాలి. సాహసం, చొరవ ఉత్సాహంవున్న యువకులే ఇటువంటి పథకాల్ని చేపట్టాలి ఇదే మీకు అనుభవజ్ఞానిగా నా సిన్సియర్ ఎడ్వయిస్. దీనికంతటికి ఎంతో పట్టుదల కావాలి...'

అంటూ అర గంట లెక్చరు దంచాను. అతని మొహంలో హాసరేఖలు తొంగి చూశాయి. నా 'లెక్చరు' ప్రభావం అతనిమీద బాగా పని చేసింది! అడ్డ ప్రశ్నలు వెయ్యకుండా నా సలహాలన్నిట్నీ శ్రద్ధగా విన్నాడు.

'చాలా థాంక్సండీ.' అన్నాడు, నీరసంగానే అతని మొహంనిండా దిగులు.


'నో మెన్షన్,' అన్నాను ఉత్సాహంగా. మన లెక్చరుకి పడిపోని ధీరుడెవడు.

'సార్! నిజంగా మీరు గొప్ప జీనియస్! మీవంటి మనిషిని కోటికి ఒకర్ని కనుక్కోగలమేమో!' అన్నాడు. ఆ ప్రశంసకి నా భుజాలు పొంగాయి. గుండెలు ఉబ్బాయి.

'ఏమండి, మీరు రచయితా?' అడిగాడు విన్నాళ్ళకి ఎటువంటి ప్రశ్న అనుకుని మరింత పుబ్బి–' 'అవును అప్పుడప్పుడు ఏదో రాస్తూ వుంటాను. ఏం?' అన్నాను; అతని గుర్తింపుకి అనల్పమయిన ఆనందానికి లోనవుతూ కిందుమీదయ్యాను.

'మీ మాటల్లో గొప్ప థాట్ వుంది. లాజిక్ వుంది. విషయ వివేచనవుంది. యదార్థ పరిస్థితుల్ని గొప్పగా అంచనా కట్టగల టాలెంట్ వుంది. అందుకని అలా అడిగాను. థాంక్స్ మీవంటి గొప్ప రచయితని కలవటం నా అదృష్టం...'

అతను లేచాడు. నేనూ లేచాను. అతని మొహంలో ఏ మాత్రమూ కళలేదు. అతని మీద నాలో అవ్యాజమయిన వాత్సల్యం పొంగి వచ్చింది. నా మాటల గారడీలోపడిన అతని అమాయకత్వానికి ఎంతో జాలి పడ్డాను. పశ్చాత్తాపమూ పుట్టుకొని వచ్చింది. 'షేక్‌హాండిచ్చి,' మరి నేను వస్తానండీ. 'మెనీ మెనీ థాంక్స్,' అన్నాడు.



సామెతల కథలు

చావుకబురు చల్లగా చెప్పాలి

ఎక్కువ భయాన్నీ, బాధనూ, కష్టాన్నీ, కల్గించే విషయాన్నిగానీ, వార్తనుగానీ, సడన్‌గా చెప్పకూడదని దీని భావం.

దీనికొక పిట్టకథ చెబుతాను. ఒక రాజు రెండు పావురాలను పెంచాడు. ఆ పావురాలంటే ఆయనకు పంచప్రాణం. ఒకరోజున వేటకు బైలుదేరాడు. పావురాలను వదలి వెళటానికి మనస్సొప్పలేదు. వేటకు తప్పక వెళవల్సి ఉంది గనుక సేవకులను పిల్చి పావురాలను చాలా జాగ్రత్తగా చూస్తుండమని గట్టిగా చెప్పి వేట వెళ్లాడు. రాజు వేటతో సరదాగా కాలం గడుపుతున్నాడు. ఇక్కడ రెండు పావురాలూ చచ్చిపోయాయి. అది రాజుకు తెలియపర్చాలి.

ఆ రోజుల్లో రాజాస్థానంలో చావుకబురు చెప్పటానికి ప్రత్యేకంగా ఒకడుండేవాడు. వాడు భయపడుతూ, అడవిలోనున్న రాజు వద్దకెళ్లాడు. చావు కబురు వాడు వచ్చాడు, ఏమి కబురు తెచ్చాడోనని రాజు ఒక్కక్షణం భయపడ్డాడు. భయపడుతూనే చావుకబురు వాణ్ణి డేరాలోనికి పిల్చి —

"అందరూ బాగున్నారా?" అని అడిగాడు.

"చిత్తం దేవర... అంతా బాగానే వున్నారు." అని సమాధాన మిచ్చాడు చావు కబురువాడు. రాజు కొంత తేరుకుని—

"పావురాలు బాగున్నవా... ఎగురవేయు చుంటిరా?" అని అడిగాడు రాజు.

"చిత్తం...ఎగురవేశాం..."

"పది గజాలు ఎత్తైనా ఎగిరాయా..."

"యింకా పైకెగిరాయండీ..."

"మైలు ఎత్తు ఎగిరాయా?..."

"కాదండి... యింకా పైకే ఎగిరాయండీ..."

"మబ్బుల నంటుకొని వచ్చాయా?..."

"లేదండి... యింకా పైకే వెళ్లాయండి..."

"అయితే... అవి తిరిగొచ్చాయా !..."

"తిరిగొస్తే నే నెందుకొస్తానండి..."

"చచ్చినవా?..."

"చిత్తం..." అంటూ చల్లగా చెప్పాడు చావుకబురువాడు.

— *పద్మావతీ గంగాధర్*

'ఇంతకి ఏం నిర్ణయించుకున్నారు ?' అన్నాను జేబులో చెయ్యిపెడుతూ. ఆ వెంటనే ఐదు పదినోట్లు తీసి అతని చేతిలో పెట్టబోయాను. అతనికి హెల్ప్ చెయ్యాలన్న హ్యూమానిటేరియన్ ఇన్‌స్టింక్ట్. 'ఎందుకు ?' అన్నాడు విచిత్రంగా చూస్తూ అతను.

'అవసరమని అడిగారుగదా! తీసుకోండి. మీకు వీలయినప్పుడు ఇవ్వరుగాని లెండి...' అని అతనిచేతుల్లో పెట్టాను ఆ రూపాయిలు.

'నో థాంక్స్' అంటూ ఆ డబ్బు తిరిగి నా చేతిలో పెట్టి గలగల నవ్వాడు. 'అదేమిటి' అన్నాను తెలబోతూ.

'నేనొక పెద్ద ఇండస్ట్రీ పెట్టబోతున్నాను దానికి ఏం పెట్టుబడి పెట్టనవసరంలేదు లెండి.'

నేను ఆశ్చర్యపోతున్నట్టుగా 'ఏమిటా ఇండస్ట్రీ?' అన్నాను. "ఇదా! ఇదొక గొప్ప పరిశ్రమ! ఏ మాత్రం శ్రమా, ఖర్చూ లేనిది ఈ దేశంలో ప్రతి వాడికి చాలా బాగా అలవాటయిందీ పైగా చాలా చవకయినదీ చాలా గొప్ప పరిశ్రమ లెండి" అంటూ ఆగాడు. ఆగి నా కళ్లలోకి సూటిగా చూశాడు.

'అదేమిటో తెలుసుకోవాలని మీకు వింతో కుతూహలంగా వుందిగదూ ?' అన్నాడు. అవునన్నట్టు తల వూపాను.

'దీనిపేరు ఉచిత సలహాల పరిశ్రమ! కనపడిన అడ్డమయినవాడికీ ఉచిత సలహాలిచ్చి ఫీజు వసూలు చేస్తాను' గర్వంగా చూసాడు.

నేను తెల్లపోయాను!

ఏమిటి ఇతని ఉద్దేశ్యం...? ఎంత దెబ్బ కొట్టాడు ఈ భాస్కరరావన్న కుర్రాడు?! 'వెంకన్నగారూ బుజాలు తడుముకోకండి. ఈ దేశంలో ప్రతివాడికి అంతో ఇంతోవున్న గొప్ప టాలెంటులెండి ఇది. అంతే, చాలా థాంక్సు మరి.' అంటు వెనుదిరగబోయి మరల ఆగి నా వంక సూటిగా చూసాడు. నా మనసంతా అదోకలాగ అయింది.

నేను తలవంచుకున్నాను. 'మొత్తానికి మిమ్మల్ని బుట్టలో పెట్టి పందెం గెలిచాను. అయాం సారీ సర్. అసలు విషయం మీకు చెప్పలేదు. అసలు ఆ పన్నారావుకి నాకూ సంబంధం ఏం లేదు. వడ్డీల వెంకన్న ప్రభువు అనబడే మీవద్ద గ్యారంటీ లేకుండా అప్పు సంపాదించడం అన్న విషయం పైన నేనూ మా ఫ్రెండూ 'బెట్' వేసుకున్నాము. అఫ్‌కోర్సు నేనే గెలిచాననుకోండి. మీరు ఇచ్చినంత పని చేసారుగా. ఇక వెళ్లి వాడి దగ్గర 'బెట్' వసూలు చెయ్యాలి...' గలగల నవ్వి '........!!' కళ్ళు తేలేసాను. గడుసు పిండంలాగ వున్నాడు కుర్రాడు.

'ఇంతకీ ఆ ఫ్రెండ్ పేరు నేను చెప్పనే లేదు మీకు...' అన్నాడు. తెల్లమొహంవేసి చూసాను. '........!?' 'చెప్పమంటారా?' తల వూపాను.

'అతని పేరు పాపారావు. మీ సుపుత్రుడే! చివరిగా మీకు ఓ చిన్న సలహా. చాలా చవకయినదేలెండి. ఇక ముందు ఎప్పుడూ ఇలాంటి ఫ్రెష్ సలహాలిచ్చి ఎవర్నీ యేమార్చనికూడా పాడుచెయ్యటానికి ప్రయత్నించకండి. సారీ? బై. బై." అని,

—అతను— ఆ భాస్కరరావు గబగబా వెళ్లిపోయాడు.

నేను...తెల్లమొహం వేసుకుని చూస్తూ నిలబడిపోయాను. ఎంత పనయిపోయింది! చివరికి నా సుపుత్రుడు 'పాపన్న' కూడా నా మీద పందేలు కాయటం మొదలు పెట్టాడన్నమాట! నేను పడుతున్న శ్రమంతా వాడి కోసం కాక ఎవరికోసం? నిజమే. గతంలో 'పెట్టుబడి లేదు'గదా అని అడ్డమయిన సలహాలతో 'వాడి' బుర్రని నింపటానికి నేను ప్రయత్నించిన అనేక సందర్భాలున్నాయి అవన్నీ నా తలపుకి వచ్చాయి. నిజమే. నేను పట్టుకున్న కుందేటికి మూడే కాళ్ళు! గట్టిగానే మొట్టికాయ తిన్నాను. కొంతసేపు తర్వాత– కంగుతిన్న 'నాలోని వెంకన్నగాణ్ణి' హేళనగా చూసి నేనె గలగలా నవ్వుకున్నాను. యాన్ ఆనెస్ట్ యానిమల్ ఇన్‌స్టింక్ట్, ఇక మా పాపన్నని ఏమని తప్పు పట్టగలను ?



వంటలు

కేలీఫ్లవర్ ఆవకాయ

కావలసిన వస్తువులు :- కేలిఫ్లవర్ ఒకటి (పెద్ద సైజు), లవంగాలు అయిదు లేక ఆరు, ఏలకులు అరతులం, గసగసాలు చారెడు, ఆవాలు 25 గ్రా., నూనె 150 గ్రా., పసుపుగుండ ఒక స్పూను, ఉప్పు తగినంత.

తయారుచేయు విధానం :- పువ్వును (కేలిఫ్లవర్) ముక్కలుగా కోసి, శుభ్రంగా కడగాలి. వీటిల్లో చిటికెడు ఉప్పువేసి ఉడికించాలి. ఆతర్వాత ముక్కల్ని వార్చి, తడి యిగిరిపోయేవరకూ ఆరబెట్టాలి. లవంగాలు, ఏలకలు, గసగసాలు, ఆవాలు గుండ చేసి, అన్నిటినీ ముక్కలతోపాటు కలిపి వేయించాలి. చివరన కొంచెం పసుపుగుండ వేస్తే మంచి రంగు వస్తుంది. పిమ్మట రెండ్రోజులు దీన్ని ఎండలో ఉంచితే, మంచి రుచిగా తయారవుతుంది. ఇతర రాష్ట్రాల వారికి యీ వంటకం అంతగా తెలీదు. ఆంధ్రలో కూడా చాలా ప్రాంతాల్లో దీన్ని గురించి తెలీదు దీన్ని నిక్షేపంలా నిల్వ ఉంచుకోవచ్చును.

— ప్రభా మల్లిబాబు.

కేసరీబాత్

కావలసినవి :- సన్నటివి పొడుగాటి తీగ బియ్యం-అరకిలో, పంచదార – అరకిలో, కేసరి రంగు-చిటికెడు, యాలకులు-10, పచ్చ కర్పూరం-కొద్దిగా, జీడిపప్పు-10, నెయ్యి-200 గ్రాములు.

వేయడం:- మొదట స్టౌమీద వేడి వేడి నీళ్ళు ఎసరు పెట్టి సలసలా కాచాలి. నీళ్ళు కాగాక, అందులో బియ్యం బాగా కడిగి పొయ్యాలి. ఒక పది నిమిషాలు ఉడకనిచ్చి, కొద్దిగా పలుకు ఉండగానే దింపి, నీళ్ళు లేకుండా వార్చేయాలి. ఆ తరువాత పంచదార లేత తీగపాకం పట్టాలి. ఆ తరువాత అందులో ఈ పలుకన్నం వేసి, పాకంతో పాటు బాగా మెత్తగా ఉడకనివ్వాలి: ఉడికాక, అందులో నెయ్యి యాలకులపొడి, కేసరిరంగు, జీడిపప్పు ముక్కలు, పచ్చ కర్పూరం వేసి బాగా కలిపి, మరి కాసేపు ఉడకనిచ్చి కిందికి దింపేయాలి. కొద్దిగా చల్లారాక, చిన్నగా నిమ్మకాయ సైజులో ఉండలు చేసుకోవాలి.

- జి. రామలక్ష్మి

బటర్ బర్ఫీ

కావలసిన వస్తువులు : బియ్యం కిలో, ముదురు కొబ్బరికాయ, వెన్న 200 గ్రా. మైదా 1 కప్పు, యాలకులు పావు తులం, పంచదార 300 గ్రా. డాల్డా అరకిలో.

తయారు చేయువిధానము : ముందుగ బియ్యం 4 గంటలసేపు నానబెట్టి కడిగిన బియ్యం మెత్తగా పిండికొట్టి పిండిజల్లెడలో జల్లించుకోవాలి. కొబ్బరిముక్కలు సన్నగా తరిగి యీ ముక్కలు పంచదార కలిపి దంచాలి. యిందులో బియ్యంపిండివేసి మైదా, వెన్న, యాలకుపొడి వేసి మరొకసారి మెదపాలి. ఇది చిన్న ఉండలువేసి అరటాకుకు నెయ్యిరాసి ఆవుండలు అరంగుళంమందంలో ఒత్తాలి. వీటిని ఒక పళ్ళెంలో వుంచుకుని బాణలిలో డాల్డావేసి బాగా మరిగిన తరవాత యీ ఒత్తిన వాటిని దోరగా వేయించాలి, ఈ బటర్ బర్ఫీ చాల రుచిగా వుంటుంది. వారంరోజుల వరకు నిల్వవుంటుంది. చిన్న పిల్లలు బిస్కట్లకు బదులుగా యిష్టపడి తింటారు.

- రమణా ప్రకాష్

రచయితలకు మనవి

జూన్ ఒకటో తారీఖు నుంచి తపాలా రేట్లు మారేయి. ఈ మార్పును గమనించి తదనుగుణంగా తపాలా బిళ్ళలను అతికించి మాకు పంపే ఉత్తరాలు, బంగీలు పోస్టు చేసి రచయితలు పాఠకులు మాతో సహకరించాలని మనవి.

— సం.

ఆర్. ఎస్. - ఒంగోలు.

ఇంటర్‌కాస్టు చేసుకుంటే మా తల్లిదండ్రులు పంచాయితీ ముందు నిలబడవలసి వస్తుందనిభయం

ఆర్థికంగా ఎవరిమీదా ఆధారపడని వాళ్ళు ఇంటర్‌కాస్ట్‌కాదు, ఇంటర్‌స్టేట్ కాదు, ఇంటర్‌నేషనల్‌గా కూడా పెళ్ళి చేసుకోవచ్చు. పెళ్ళి చేసుకునేందుకు ధైర్యంకాదు కావలసింది. దమ్ము. ఎంత ప్రేమ వివాహమైనా ఆర్థికావసరాలకి అతీతం కాదు.

కె. వి. - భావనపాడ.

నేనొక అమ్మాయిని ప్రేమిస్తున్నాను. కాని ఆమె నా స్నేహితుడిని నాకంటే ఎక్కువ ప్రేమిస్తుంది. ఇప్పుడు నేనేం చెయ్యాలి ?

ప్రేమ బలికోరుతుంది. స్నేహితుణ్ని అయినా ఒదులుకోవాలి. ప్రేమనైనా వదులుకోవాలి. హీరో ననుకుంటే ప్రేమత్యాగం చేసెయ్. విలన్ అను కుంటే స్నేహితుణ్ని నాల్గుతన్ని అమ్మాయిని ప్రేమించమని అడిగెయ్ !

ఎస్. ఆర్. బి - బరంపురం.

నేటి సమాజంలో పతనమైపోతున్న సాహిత్యానికి మీరు చెప్పదలచుకున్నది ఏమిటి ?

కొంగు తడిస్తే చలిగాలి, చీరంతా తడిశాక చలేమిటి ? తలవంచెయ్యకుండా బ్రతకడానికి ప్రయత్నించడమే ఘనకార్యం.

పి. ఆర్. - వంగినూరు,

మనిషికి మట్టికి తేడా ఏమిటి ?

మట్టి సర్వులని సమానం చేస్తుంది. మహారాజుని కప్పెట్టినా, ముష్టివాడిని కప్పెట్టినా దొలిచేది పురుగులే. మట్టికి ఎప్పుడూ ఉపయోగం ఉంది. మట్టి అయిన మనిషికి అసలు ఉపయోగం లేదు. దొంగలు తవ్వుకు పోయి శవాన్ని ఏ ఆస్పత్రికో అమ్ముకుంటే తప్ప !

కబీరు - తిరుపతి.

పనికిమాలిన వాళ్లంతా సెన్సారుబోర్డు సభ్యులయినందుకే మన తెలుగు సినిమాలు అథఃపాతాళానికి దిగజారుతున్నాయి.

నిజమే కబీరూ ! లంచకుడిన బొంతలు అన్న సామెత వినలేదా. పీపుల్ గెట్ వాట్ దె డిజర్వ్.

పి. ఆర్. బి; కె వి కె. — తిరుమలాయపాలెం.

మనది పుణ్యభూమి మగవాడిని ప్రాణం కన్న విలువగా కాపాడుతూ స్త్రీమానాన్ని ధనంతో వెలకడతారెందుకు ?

అమ్మకానికి దొరికేది కొనడానికేకద ! అయినా స్త్రీ జాతిపై అత్యాచారాలు, కట్నపాట్లు ఎందుకనే కద? ఆమె భావిపౌరులకు తల్లి, వాళ్ళు యిలా స్త్రీమానాన్ని కొనేరకాలుగా తయారు కాకూడదని—

జి. వి. - విజయవాడ.

భార్యకు బంగారం ముఖ్యమా ? భర్త ముఖ్యమా?

మానెడు బంగారంకంటే గిద్దెడు ముందు మాపు విలువకలదని ఏ మాత్రం లోకజ్ఞానం కల ఆడది అయినా తెలుసుకుని ఉంటుంది.

ప్రశ్నావళి!

కె. రామలక్ష్మి

వి. కె — పాలకొల్లు.

ఏ ఆడదైనా తన భర్త ఎంత అనాకారి అయినా మన్మథునితో పోల్చుకుంటుందెందుకు ?

మన్మథుణ్ని చూడలేదు కనుక !

ఎస్. సి. హెచ్. — పాలూరు

మన ప్రభుత్వం కులమత భేదాలు పోవాలంటూనే కులమత భేదాలలోనే ఉద్యోగాలు కేటాయిస్తుంది. ఎందుకు ?

అధికారంలోకి వచ్చినవారు ఆ అధికారాన్ని నిలుపుకోవాలికదా? దానికేది దారి? తమకా అధికారం ఎవరివల్ల వచ్చింది? తమ కులపోళ్ళు వోటేస్తే కద? మరి వారికి ఉడతాభక్తి ఏదో చెయ్యాలికద ! అంచేత ఇలాంటి రాజకీయ కుటిలనీతిని మనం ఏం చెయ్యలేం.

శృంగార స్వప్నాలు

అనాది గర్భ ప్రశాంతత
అప్పుడప్పుడూ ఆందోళన.
అంతా తెలుస్తూనే వుంటుంది
అయినా మెలకువ వుండదు.
మస్తిష్క పొరలు విడి
ఆ అగాధాల్లోంచి దూకుతాయి
అణచబడ్డ లైంగిక వాంఛలు.
కాసేపు
వాస్తవపు సంకెళ్ళు విడి
కాలాన్ని, దూరాన్ని
నీతి, అవినీతుల్ని అధిగమించి
సంజ్ఞామాత్రంగా—
గగన విహారాలు
స్వార్థీ, సర్పాలు
రాజ ప్రాసాదాలు
సోపానాధిరోహణలు
మణిమాణిక్యాలు—
తృప్తి స్ఖలనాలు,
అవచేతన అంచుల మెరిసి
ఉరుములు, వాన,
ఆ దారంట నువ్వు నడవగలిగితే
నీ చైతన్య పతనం.

— పి. వి. కృష్ణారావు

జె. వి. ఎన్. — ఖర్గపూరు.

నేనొక అమ్మాయిని ప్రేమించాను. ఎప్పుడైనా ఎక్కడైనా ఇద్దరం తారసపడితే చిరునవ్వులు విసురుకుంటాం. మనసారా ప్రేమించాను. మరి ఆ అమ్మాయి నన్ను ప్రేమించిందో లేదో ఎలా తెలుసుకోవటం ?

అడిగి చూడడమే అవునంటే చక్కారము కొండి పెళ్ళి చేసుకోవాల. కాదంటే సుఖం అమర ప్రేమ అవుతుంది మీ ప్రేమ.

నిర్మాతకు, నిర్మాణతకు తేడా ఏమిటి తెలియచేస్తారా అక్కయ్యగారూ ?

నిర్మాత డబ్బు పెట్టేవాడైతే ఆ ఖర్చుమూసే వారు నిర్మాణతరై వుండాలి.

జె. బి. ఆర్. — యుగలవల్లి.

మనిషి ఒంటరిగా పుట్టి ఒంటరిగా చస్తాడు కాని ఒంటరిగా బ్రతకలేడు ఎందుకు ?

పుట్టేప్పుడు, చచ్చేప్పుడు పీడించదు ఒంటరితనం— ఆ రెండింట మధ్య సాగించవలసిన జీవిత కాలంలో అందుకే తోడు కావాలనిపిస్తుంది.

డి. జె. ఆర్. — తలగాం.

భార్య కోరికలు గుర్రాలైతే భర్త కళ్లెం పట్టి ఆపగలడా ?

భార్య గుర్రం కాదుగదా ఎలా ఆపగలడు ?

జె. ఆర్. — సెల్యూరు.

అక్కయ్యా పదహారేళ్ల వయస్సులో నాలాగ ఎందరో అనుకున్నది సాధిస్తే ?

ఇంకేముంది తెలుగు సినిమాలకి కాళ్ళూ చేతులూ వచ్చేసినట్టే ఒక్క బుర్ర మినహా !

ఎమ్. ఆర్. ఆర్; బి. ఎస్. సిటీ.

నాకు కూటికి లేనప్పుడు అర్థించినా సహాయం చేయని ఒక శ్రీమంతునివద్ద కట్నం తీసుకునే అవకాశం కల్గినది. తీసుకోమంటారా ?

తీసుకోండి పూర్వం మీరు కూటికి లేకపోయినా ఆత్మగౌరవమైనా ఉండేది. ఇప్పుడు అది కాస్తా కూడా పోతుంది ! వంచిన తల ఎత్తకుండా బ్రతికేయవచ్చును !

వై. వి. డి — కలకత్తా

ఏ దేవుణ్ని కొలిస్తే మంచిది ?

బాగుంది. ఏదారైనా చీమని ఆహారం దగ్గరకి తీసుకు వెడుతుంది. ఏ దేవుడైనా అంతే అని నమ్మి మీపని మీరు సవ్యంగా శక్తివంచన లేకుండా చేసుకుంటూ పోవడమే మీ దారి.

ఎల్. ఎస్. ఆర్. గుంటూరు

ప్రశ్నావళి, ధర్మపథం, రెండూ చాలా క్లుప్తంగానే ఉంటున్నాయి. పేజీలు పెంచకూడదా?

వికటిస్తాయి! మందూ— మాకు ఫలితం చూసి వాడాలి!

హెచ్. యు. ఎస్. ఆర్. సాంబల్‌పూరు

స్నేహితుని భార్యని చెల్లి అని పిలిస్తే బాగుంటుందా? అక్కా అని పిలిస్తే మంచిదా?

చుట్టరికం కలిపితీరాలా స్నేహానికి? మిసెస్ సో అండ్ సో అని పిలవకూడదా?!

సంగం లక్ష్మీబాయి స్మృతి :

ప్రముఖ సంఘ సేవకురాలు, స్వాతంత్ర్య యోధురాలు ఇది వరకే వృద్ధ కుటుంబంలో బాధపడుతూ ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు హైదరాబాదు నోట్‌బుక్ పాఠకులకు తెలుసు. ఆమె జూన్ 2 వ తేదీ సాయంత్రం మరణించారు. పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలో డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు నాయకత్వంలో ఏర్పడిన తొలి ప్రజా ప్రభుత్వంలో విద్యాశాఖ ఉపమంత్రిణిగా పని చేశారు. మూడు సార్లు వరుసగా లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1971లో రాజకీయాల నుంచి విరమించారు. ఆమె బాల వితంతువు. సంఘాన్ని ఎదిరించి శ్రీ ఉన్నవ దంపతులు గుంటూరులో స్థాపించిన శారదా నికేతనంలో ఆమె చదివారు. అక్కడే చిత్రలేఖనంలో ఆమెకు ప్రవేశం కలిగింది. మద్రాసులోని స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో సుప్రసిద్ధ చిత్రకారులు శ్రీ దేవీప్రసాద్ రాయ్ చౌదరి పర్యవేక్షణలో ఆరేళ్లు చిత్రకళను అభ్యసించి డిప్లొమా పొందారు. పిదప కొంతకాలం హైదరాబాదులో చిత్రకళోపాధ్యాయురాలుగా పని చేశారు. పిదప రాజకీయాలలో ప్రవేశించారు. డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు కుమార్తె ఇందిరాదేవి స్మారకచిహ్నంగా హైదరాబాదులో సంతోష్‌నగర్ కాలనీ ప్రాంతంలో ఇందిరా సేవాసదన్ అనే అనాథ శరణాలయం స్థాపించారు. ఎందరో అనాథ మహిళలను అనాథ బాలికలను సముద్ధరించారు. తమ ఆస్తినంతా దానికి అర్పించారు. వృద్ధురాలవడంతో ఇక ఎక్కువ రోజులు ఉండనని గ్రహించి ఇటీవలే ఆమె తమ సేవాసదన్‌కు ఒక ధర్మకర్తృత్వ సంఘం నెలకొల్పారు. ఆమె రచయిత్రి కూడా. తమ జ్ఞాపకాలను గురించి అనుభవాలను గురించి పుస్తకాలు వ్రాశారు. ఏ మాత్రం వారు సహించని వర్గంలో పుట్టి మూఢాచారాలను ఎదిరించి స్వయం కృషితో పైకివచ్చిన లక్ష్మీబాయి అనుభవాలు జ్ఞాపకాలు ఈ తరం వారికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. అంత్యక్రియలు జూన్ 3 వ తేదీన జరిగాయి. శారదా నికేతనానికి కీర్తి తెచ్చిన లక్ష్మీబాయి సేవలు ఆంధ్రావని విస్మరించదు.

హైదరాబాదు నోట్‌బుక్

యమన్‌కు మన బియ్యం :

దక్షిణ యెమన్‌కు 10 వేల టన్నుల బియ్యం సరఫరా చేస్తుంది మన రాష్ట్రం. ఈ సంగతిని రాష్ట్ర వాణిజ్య సంస్థ అధ్యక్షులు శ్రీ టి. రామయ్య గారు, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. ఎస్. ఐలవు తెలియజేశారు. బియ్యం ఎగుమతికి శాస్త్రీయమైన ప్రోత్సాహం దొరికితే, మన బియ్యానికి విదేశాల్లో మంచి గిరాకీ ఉంటుంది. నల్ల బియ్యంలో నూకలు రాళ్లు వుంటే విదేశీయులు కొనరు. వారు కోరిన బియ్యం సరఫరా చేయాలంటే, బియ్యం మరలను అధునాతనం చేయాలి. బియ్యంలో రాళ్లు, బెడ్డలు కలిపే వారిని శిక్షించాలని యాజ్ఞవల్క్యుడు చెప్పాడు. కనుక ప్రభుత్వం కనీసం విదేశాలకు ఎగుమతి చేసే సరకులలోనన్నా కల్తీ లేకుండా చేసి దేశం ప్రతిష్ఠను కాపాడుకోడం అవసరం.


విజయనగరం జిల్లా అవతరణ :

విజయనగరం ముఖ్య కేంద్రంగా రాష్ట్రంలో కొత్త జిల్లా ఏర్పడింది. ఈ జిల్లా అవతరణోత్సవం జూన్ 1 వ తేదీన విజయనగరం పట్టణంలో ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి జరిపారు. విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలోని విజయనగరం, శృంగవరపు కోట, భోగాపురం, గజపతి నగరం, సాలూరు, బొబ్బిలి, పార్వతీపురం, కురుపాం (దావేరు, దాసస్థలం ఫిర్కాలు మినహా) ఎనిమిది తాలూకాలు ఈ కొత్త జిల్లాలో ఉంటాయి. విశాఖపట్టణం శ్రీకాకుళం విశాఖపట్నం అని రెండు జిల్లాలుండేది. ఇప్పుడు మూడు జిల్లాలు అయింది.

కొత్త పనివేళలు :

రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల పని వేళలు జూన్ 4 వ తేదీనుంచి ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం 2.15 వరకు మారాయి. రాజధానిలో ఉద్యోగులు టంచనుగా 7.30 కే వచ్చి చురుకుగా పని ప్రారంభించారు. లోగడ రెండు దశాబ్దాల క్రితం మహారాష్ట్ర ప్రభుత్వంలాగే కార్యాలయాల పని వేళలు మార్చింది కాని, తర్వాత కొంత కాలానికి మార్పును రద్దు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభు

(35 వ పేజీ చూడండి)



ఢిల్లీ, పశ్చిమ బెంగాలు ... జూన్ 11 న (శ్రీనగర్‌లో జరిగిన ...) ... అధ్యక్షత ... ప్రధాన మంత్రి ...

(గత సంచిక తరువాయి)



[ఇంకా వుంది]

సీరియల్

ఇది ఒక పాంథశాల

శ్యామల

(గత సంచిక తరువాయి)

జరిగిన కథ - 9 : అక్క నిర్మల, బావ రవిల సంరక్షణలో ఉంటున్న సంధ్యకు 'అట్వావా'లో ఉద్యోగం రాగా విజయ్‌కి తనకు జరిగిన వివాహ పూర్వాపరాలు గుర్తుకువస్తాయి. నిర్మలను చూడటానికి వచ్చినపుడే మనసులు కలిసి రిజిష్టరు మేరేజి చేసుకున్న విజయ్, సంధ్యల జీవితం సాఫీగా సాగుతుండగా, విజయ్ మిలటరీలో ఉద్యోగానికి లోగడే దరఖాస్తు చేసాడని తెలుసుకొని విస్తుపోతుంది సంధ్య. విజయ్ స్నేహితుడు రవితో నిర్మలకు పరిచయమౌతుంది. విజయ్‌కి ఎయిర్‌ఫోర్స్‌లో ఇంటర్‌వ్యూకి వెళ్ళి తిరిగివచ్చిన తరువాత, జాబ్ వస్తే జేరటానికి సంధ్య తన సంతోషాన్ని వ్యక్తపరుస్తుంది. విజయ్, సంధ్యలు కూతురుకు రాధా అని పేరు పెట్టుకుంటారు. తమ ప్రేమించిన మీనా ముఖం మశూచికంవల్ల వికృతంగా మారటంతో సునీల్ సంధ్య సలహా తీసుకుంటాడు. 'ఆమ్‌స్టర్ డామ్' నగరంలో ట్రైనింగ్‌కు వెళ్ళిన విజయ్‌కి రీనాతో ఆమె ప్రియుడు రాల్ఫ్‌తో పరిచయమవుతుంది. 'జిమ్' అనే యువకుని ప్రేమించి మోసపోయి వేశ్యా వృత్తిలో చేరిన 'సిల్వియా'ని విజయ్ ఆకర్షిస్తాడు. రవి, నిర్మలకు సుధ పుట్టిన తర్వాత, భారత్, పాకిస్థాన్‌ల మధ్య జరుగుతున్న యుద్ధంలో విజయ్ పాల్గొంటాడు.

మొత్తానికి పెట్రోల్ టాంక్ అంటుకొనకుండానే తిరిగి తెచ్చేశాడు పైలట్ విమానాన్ని. సరిహద్దు దాటుతూనే క్రిందికి దింపేసి, విమానం బయటకు వచ్చేశాడు. జీప్స్‌లో మంటలు ఆర్పి విమానం రిపేర్‌చేసే వాళ్ళతోపాటు విజయ్ కూడా వెళ్ళాడు.

విమానానికి పెద్దగా డామేజ్ అవలేదు – వాళ్ళంతా అప్పుడే పని మొదలుపెట్టేశారు.

పైలట్ మాత్రం చెట్టు క్రింద దిగులుగా కూర్చొనివున్నాడు. విజయ్ అతన్ని జీప్‌లోకి ఎక్కించుకున్నాడు. అతని కళ్ళమ్మట నీళ్ళు కారుతున్నాయి. విజయ్ చలించిపోయాడు. పాపం! ఎటువంటి అనుభవం! ఒక్క నిమిషం ఆలస్యంగా విమానం దిగినట్లయితే మంటలు అలుముకొని, అతని ప్రాణాలు పోయేవి! రిస్క్ తీసుకొని జయప్రదంగా తీసుకువచ్చాడు – షాక్‌వలన కాబోలు ఈ దుఃఖం.

''వాట్ ఈజ్ దిస్, యంగ్‌మాన్ ?'' అనునయంగా అతని భుజం తట్టాడు.

అంతలోనే మరొక జీప్‌లో కపూర్ వచ్చాడు.

''ఇదేమిటి ?'' కోపంగా అరిచాడు పైలట్ పైన. ''ఈ దుఃఖం ఏమిటి? మళ్ళీ రెండున్నరకి మనం ఎటాక్‌కి వెళ్ళాలి! గెట్ రెడీ !''

విజయ్ తెల్లబోయాడు. అసలే షాక్ తిని వున్నాడు ఆ పైలట్. అప్పుడే మళ్ళీ డ్యూటీనా?

కాని ఆశ్చర్యం – కపూర్ మాటలకు ఆ పైలట్ ముఖం విప్పారింది. ''ఫైన్, సర'' అని చిరునవ్వు నవ్వాడు !

అప్పుడు అర్థమయింది విజయ్‌కి. ఆ పైలట్ ఇందాకట్నుంచి బాధపడింది షాక్ వలన కాదు; ప్రాణభయం వలన అసలే కాదు. అతని విమానానికి శత్రు ఆయుధాలు తగిలి కాలటంవలన, అతన్ని అసమర్థుడిగా ఎంచుతారేమోనని అతను భయపడ్డాడు. తిరిగి ఎటాక్స్‌లో పాల్గొననివ్వరని నిరాశచెందాడు. కపూర్ తిరిగి పోరాటానికి రమ్మనగానే, ఆత్మవిశ్వాసం చేకూరి ఆనందించాడు.

నిజానికి, యుద్ధ సమయంలో సైనికుల మనస్తత్వం ఇలాగే విచిత్రంగా వుంటుంది. ప్రతి ఉదయం ఆనాటి ప్లాన్స్ స్టాఫ్‌కి తెలియజేస్తారు అధికారులు. ఆరోజు ఫైటింగ్ డ్యూటీ ఇవ్వని పైలట్స్ 'అమ్మయ్య, ఈరోజుకి చావుభయంలేదు' అని సంతోషించరు. 'నాకు పోరాడే అవకాశం ఈరోజు రాలేదే' అని బాధపడతారు. ఆ సమయంలో ప్రాణం తృణప్రాయం వాళ్ళకి. మన దేశం గెలవాలి; శత్రువులు ఓడాలి – ఇదే ఏకైక ధ్యేయం. దేశభక్తి తరంగాలు ప్రతివారి హృదయంలోనేకాదు; వాతావరణంలోనే ఉప్పొంగుతూ అందరినీ ఉత్తేజితులు చేస్తాయి. ఆ ఉత్తుంగతరంగాల ప్రభావంలో తల్లితండ్రులు, భార్యాబిడ్డలు, ఆస్తిపాస్తులు, చివరికి తమ అస్తిత్వం కూడా విలువైనవిగా తోచవు –

*   *   *

పగలంతా ప్రతిఒక్కరికీ ఊపిరి సలపనంత పని వుంటోంది. ప్రతిరోజు ఎందరో చనిపోతున్నారు; యింకా ఎందరో గాయపడుతున్నారు – మనవైపు, శత్రువులవైపు కూడా. విజయం మనకు దగ్గర్లో వున్నట్లే తోస్తున్నది. తమకు ఏర్పరచిన రూమ్స్‌లో పైలట్స్ పడుకొని వున్నారు విజయ్‌కి శరీరం, మనసు కూడా అలసి వున్నాయి; విశ్రాంతి కోరుతున్నాయి. కాని నిద్రపట్టటంలేదు.

ఇటు, అటు దొర్లుతూ కాస్సేపు పడుకొని, విసుగ్గా లేచి కూర్చున్నాడు. పక్క బెడ్ పైన పడుకున్న సర్దార్‌జీ హాయిగా గురకపెడుతున్నాడు. అంత సుఖంగా నిద్రిస్తున్న అతన్ని చూస్తుంటే కాస్త అసూయ అనిపించింది. తన ఫీలింగ్స్‌కి తానే నవ్వుకుంటూ తలుపుతీసి బాల్కనీలోకి వచ్చాడు. చల్లనిగాలి రివ్వున తాకింది. శరీరం కొద్దిగా వణికింది. మఫ్లర్ మెడ దగ్గరకు లాక్కుంటూ పైకి చూశాడు.

ఆకాశంలో వేలకొలది నక్షత్రాలు, వాటి మధ్యన చంద్రుడు మెరుస్తున్నాడు. ఆ నక్షత్ర కాంతులు చీకట్లు తోలటానికి విశ్వవిధాల ప్రయత్నిస్తున్నా, పూర్తిగా సఫలీకృతం కావటంలేదు. ఆ విశాల గగనాన్ని చూస్తుంటే మానవుడి అల్పత్వం మరింత కొట్టవచ్చినట్లుగా కనిపిస్తున్నది ఎందుకీ పోరాటం ? ఎందుకీ యుద్ధాలు ? వేలాది జీవితాలు నాశనమవటంవలన సాధిస్తున్నది ఏమిటి ? నాగరికత వృద్ధి పొందుతున్నది. రాతియుగంనించి వేల సంవత్సరాలు ముందుకి పయనించాడు మానవుడు. అయినా ద్వేషాలు, రోషాలు జయించలేకపోతున్నాడేం ? ఇంకా చూస్తే, శాస్త్రవిజ్ఞానం ఎక్కువ అవటంతో యుద్ధం మరింత క్రూరంగా తయారయింది ఈనాడు !

అన్ని పాపాలలోకి తోటి మనిషిని చంపటమనేది ఘోరమైన పాపమని చెప్తుంది ఏ మతమయినా. 'హత్య'కు శిక్ష ఉరి తీయటమే నంటుంది చట్టం. ఇటువంటి సామాజిక న్యాయం చిన్ననాటినించి నేర్పించి, తర్వాత సైనికుడిని చేసి, ''ఇదిగో చూడు, నీ చేతిలో మారణాయుధాలు పెడుతున్నాను. వీటితో ఫలానా దేశానికి చెందిన ఫలానారకపు వ్యక్తులను (సైనికులను) వీయిన్నంతమందిని చంపేసేయి ... ఎంత నాశనం చేయగలిగితే అంత గొప్పవాడివి నీవు–'' అని చెప్తుంది ఈ సమాజమే! శాంతియుతంగా సమస్యలు పరిష్కరించుకొనటం, యుద్ధాలే లేకుండా వుండగలగటం మానవ స్వభావానికే విరుద్ధమా ? !

విజయ్ మనసంతా అల్లకల్లోలంగా వుంది. ఒకనాడు అర్జునుడికి కలిగిన ఇటువంటి సందేహాలకు సమాధానంగా కృష్ణుడు అన్నాడట ''నీ విధి నీవు నిర్వర్తించు; ఫలితం నాకు వదిలిపెట్టు !''

అసంతృప్తి విజయ్ మనసును వదిలిపెట్టలేదు. చిన్నప్పుడు తను, తమ్ముడు ఎప్పుడూ 'ఫైటింగ్' ఆట, డిష్యుం - డిష్యుం అంటూ ఆడుకొనేవాళ్ళు. ఇంకా అటువంటి బాల్యావస్థలోనే వున్నదా మానవుడి ప్రవృత్తి ?

ఈ ప్రపంచం, ఈ స్వభావం యిట్లా వున్నాయని తనకు తెలుసు. కాని ఎందుకు ఇట్లా వున్నదో తెలియదు. యుద్ధమంటే అదో ఘనకార్యమని, అందులో ఏదో గొప్పదనం వున్నదని తను అనుకోవటంలేదు తోటి మానవులను చంపటంలో కీర్తిప్రతిష్టలు వున్నాయనీ భావించటంలేదు. కాని ఈ యంత్రాంగంలో తనూ ఓ భాగం. పిరికితనంలేని భారతీయుడు తను. దేశంకొరకు ప్రాణాలొడ్డటానికయినా

సిద్ధమే ... సంధ్య అన్నట్లు తన స్వభావంలో విభిన్న దృక్పధాలు వున్నాయా? ... సంధ్యా, ఏం చేస్తున్నావు!? ఎప్పటికోకాని నిద్రపోలేక పోయాడు విజయ్.

*　　　*　　　*

పక్క బెడ్ మీద పడుకున్న సర్దార్‌జీతో మర్నాడు పరిచయమయింది విజయ్‌కి. అతని పేరు రతన్‌సింగ్. సరదాగా కబుర్లు చెప్పటంలో అందెవేసిన చేయి. ప్రొద్దున్నే డ్యూటీకి వెళ్ళవలసి రావటంతో ఎక్కువగా మాట్లాడుకొనే వీలుకాలేదు వాళ్ళకి. సాయంత్రం క్లబ్ రూమ్‌లో విస్కీ తీసుకుంటూ, "భాయ్, నీకు?" అన్నాడు విజయ్‌తో.

"నో, థాంక్యూ" అన్నాడు విజయ్.

"ఆశ్చర్యంగా వుందే? లిక్కర్స్ తీసుకోనని నీ గర్ల్‌కి ప్రామిస్ చేశావా ఏమిటి?" నవ్వుతూ అడిగాడు.

"అదేంకాదు. నాకే అంతగా ఇష్టంలేదు."

"ముట్టుకోవా అసలు?"

"అలాగనికాదు. అలవాటులేదు."

"అయితే తీసుకో! ఈ ఒక్కసారికి కొత్త మిత్రుడికోసం" అని గ్లాసు అందిస్తూ, "ఛీర్స్ ఫర్ మ్యూ ఫ్రెండ్‌షిప్" అన్నాడు.

"భాయ్, నీకు పెళ్ళయిందా?"

"ఒక కూతురుకూడా వుంది! మీసంగతి?" అడిగాడు విజయ్.

"డ్రీమ్‌గర్ల్ కోసం వెతుకుతూ సగ జీవితం గడిపేశాను. చివరికి డ్రీమ్‌గర్ల్ కనబడింది. కాని నేను ఆమె 'డ్రీమ్‌బాయ్'ని కాను ... ఇక పెళ్ళి నాఒంటికి పరిపడదులెమ్మని ఊరుకున్నాను!" పెద్దగా నవ్వాడు.

ఆ నవ్వులో సంతోషంలేదు. ఏడవలేక నవ్వే నవ్వు అది. కాని ఏడవకుండా నవ్వగలగటమే గొప్ప విషయం. చటుక్కున విజయ్ మదిలో సిల్వియా మెదిలింది.

"ఏమిటి ఆలోచిస్తున్నావు? నీ భార్యని, కూతురిని ఎప్పుడు చూస్తానో అని బాధపడు తున్నావా? తిరిగి వారిని చూడగలనో, లేదోనని దిగులుగా వుందా?" అతని స్వరంలో ఓదార్పు వుంది.

"ఆవిధంగా దిగులుపడటంలేదు నేను. చావు గురించి ఎందుకో నా మనసు ఆలోచించదు. మన దేశం గెలవాలి అనే ఆలోచనే ఎప్పుడూ మనసులో వుంటుంది. కాని ఒక్కోమారు 'ఈ యుద్ధాలనేవి నిజంగా అవసరమా? ఇంతటి ప్రాణనష్టం లేకుండా సమస్యలు సాధించుకోలేమా? అంతటి వివేకం, ఔన్నత్యం మానవజాతిలో ఇంకా లేదేం?' అనిపించకమానదు."

"నిజమే భాయ్! అంతటి వివేకం, ఔన్నత్యం మనుష్యులలో లేవనికాదు. కాని వాటితోపాటు అహంకారం. కఠినత్వం కూడా దాగివున్నాయి. మనని ఆవిధంగా సృష్టించాడు విధాత, ఏం చేస్తాం?" నవ్వుతూ తేల్చేశాడు.

"అశోకుడు చూడండి – యుద్ధంలోని ఆల్పత్వాన్ని గుర్తించి యుద్ధాన్నే త్యజించాడు. గాంధీ చూడండి, శాంతియుతంగా విదేశీయులను ఎదుర్కొన్నాడు. జీసస్ నవ్వుతూ శిలువ ఎక్కాడే! ఓ చెంపపైన కొడితే మరో చెంప చూపించమన్నాడు–"

"ప్రతి మనిషీ ఓ మహాత్ముడు, ఓ క్రీస్తు కాదు కదా! అరుదయిన వ్యక్తులు కనకనే వాళ్ళను ఇంతగా స్మరిస్తున్నాం. కాని ఓ విషయం చెప్పనా విజయ్ భాయ్? ఎంతో కఠినాత్ములనుకొనే వాళ్ళలోకూడా ఒక్కోసారి కరుణ తొంగిచూస్తుంది, నిజం!


1965 లో పాకిస్తాన్‌తో మనకు యుద్ధం అయిందికదా! అప్పుడు ఎయిర్‌ఫోర్స్‌కి ఇంతటి ప్రముఖపాత్ర లేదు. ఎక్కువగా నేలమీద యుద్ధమే. అయినా కొద్దిగా విమానాలు వాడారు.


ఓనాడు నేను ఒక ఫైటర్ ప్లేన్‌ని ఫ్లైట్ చేస్తున్నాను. నా ప్లేన్ పాక్ భూభాగంలో వుండగా ఒక 'మిస్సైల్' వచ్చి ప్లేన్‌కి తగిలింది. ప్లేన్ కూలిపోతున్నది. నా ప్రాణాలకోసం ప్లేన్‌ని వదిలివేయక తప్పలేదు. పైలట్ సీటు పైన వ్రేలాడుతున్న బెల్ట్ రెండు చేతులతో పట్టుకొని లాగగానే, సీటు ప్రక్కనున్న కిటికీ తెరుచుకొని సీటుతో సహా నేను బయటకు వచ్చేశాను. ఆ క్షణానే నేను కట్టుకున్న బెల్ట్‌లోనించి 'పారాచూట్' ఒకటి గొడుగువలె విప్పుకుంది.

నేను వదిలేసిన విమానం మంటలు విరజిమ్ముతూ నేల కూలింది.

పారాచూట్ పట్టుకొనివున్న నేను గాలి వాలుకి చిన్నగా కొట్టుకుపోతున్నాను. ఎక్కడ దిగుతానో నాకే తెలియదు. మంచు ప్రాంతాలలో, అడవులలో, సముద్రంలో – ఎక్కడ చిక్కుపడినా ఏవిధంగా ప్రాణం నిలుపుకోవాలో ట్రెయినింగ్‌లో నేర్చుకున్న నేకనక ప్రాణభయం లేదు. కాని ఇదంతా శత్రు భూభాగం. ఎక్కడ దిగినా పట్టుబడటం ఖాయం.

నా 'పారాచూట్' నన్ను చివరకు ఒక నదిలో దింపింది. నేను కూర్చున్న సీటు నీళ్ళకు తాకగానే,





ఇది ఒక పాంథశాల

నా వీపుకి కట్టివున్న బాగ్‌లోనించి ఒక గుండ్రని రబ్బరు ట్యూబ్ బయటకు వచ్చి, గాలితో నిండి, ఒక డింగీలాగా తయారయింది. దాని సాయంతో త్వరలోనే తీరం చేరుకున్నాను.

అది సరిహద్దు దగ్గర్లోనున్న ఒక పాకిస్తానీ గ్రామం. నా పారాచూట్ నీళ్ళలో దిగటాన్ని ఆ ఊర్లోవాళ్ళు చాలామందే చూశారు. ఒడ్డు చేరేసరికి స్త్రీలు, పురుషులు, పిల్లలు అంతా గుంపుగా చేరి నన్ను వింతగా చూస్తున్నారు.

"ఇండియన్! శత్రువు!" అని అరిచారు కొందరు.

ఆ ఊరి పెద్ద కాబోలు, నడివయస్కుడు ఒకతను వచ్చి "నీవు భారత సైన్యానికి చెందిన నాడివా?" అని అడిగాడు. అతని స్వరంలో ద్వేషం లేదు. మామూలుగా అడగటం నాకు సంతోషమనిపించింది.

"అవును."

"నిన్ను మేము మిలిటరీ వాళ్ళకు అప్పగించ వలసి వుంది. ఇక్కడికి మిలిటరీ క్యాంప్ చాలా దూరం. రాత్రికి మా యింట్లో వుండు. రేపు ప్రొద్దున్నే తీసుకువెళ్తాను."

"థాంక్యూ!" అనకుండా వుండలేక పోయాను.

ఊరి పెద్ద ఆవిధంగా ఆదరంగా మాట్లాడాక జనంలో ఎవరూ ఏమీ అనలేదు.

అసలు, 1947 వరకు పాకిస్తాన్ కూడా భారతదేశంలో భాగమే కదా. ముఖ్యంగా ఈ బోర్డరు గ్రామాల్లో వుండేవాళ్ళకు బంధువులు, మిత్రులు, సన్నిహితులు చాలామంది బోర్డర్‌కు అవతలివైపున వున్నారు. అందువలన మన దేశం పట్ల ద్వేషం వీళ్ళలో అట్టే కనబడదు. నిజానికి, దేశ విభజన సమయంలోను ఎక్కువగా బాధపడింది వీళ్ళే!

అతనిది మట్టి యిల్లు. పెరట్లోని రేకుల బాత్‌రూమ్‌లో నాకోసం వేడినీళ్ళు పెట్టాడు అతని కొడుకు. స్నానంచేసి వచ్చేసరికి వాళ్ళవే ఉతికిన పైజమా, కుర్తా యిచ్చారు. తర్వాత వాళ్ళతో కలిసి పింగాణీ పళ్ళెంలో రొట్టెలు, పప్పు తిన్నాను. అవి ఎంత రుచిగా వున్నాయనీ! ఎప్పటికీ మరిచిపోలేను. ఆకలిగా వుండటంవలననే అవి రుచిగా తోచాయో, లేక అభిమానంగా వాళ్ళు పెట్టటంవలననే రుచి సంతరించుకున్నాయో చెప్పలేను. ఎవరో చుట్టాన్ని చూసినట్లు చూశారే కాని, శత్రువుని అన్న విషయమే మరిచిపోయారు.

కొన్ని కొన్ని ఊళ్ళలో పట్టుబడిన భారతీయులను హింసపెట్టటం గురించి విని వున్నాను. వీళ్ళు నన్ను యింత ఆదరంగా చూడటం నా అదృష్టం. నిజానికి యుద్ధపు రూల్స్ ప్రకారం పట్టుబడిన సైనికులను ఏమాత్రం హింసించకుండా, ప్రశ్నించకుండా మిలిటరీ వాళ్ళకు అప్పగించేయాలి. మిలిటరీవాళ్ళు కూడా హింసించరాదు, ప్రశ్నించరాదు. యుద్ధం ముగిసినపుడు రెండువైపుల ఖైదీల గురించి

ఏదో సెటిల్‌మెంట్‌కి వచ్చేవరకు అతని రాంక్ ప్రకారం అతనికి అన్నిరకాల మర్యాదలు చేయాలి.

కాని కొన్నిమార్లు యుద్ధ ఖైదీల నుంచి సమాచారం సంపాదించేందుకు ప్రయత్నించటం జరుగుతుంది. ఈ ప్రయత్నంలో రెండు రకాలున్నాయి. ఒకటి, ఖైదీకి మంచి ఆహారం, డ్రింక్స్ మొదలైనవి ఇచ్చి, ఎంతో మర్యాదగా చూసి, కబుర్లలోపెట్టి సమాచారం సేకరించటానికి ప్రయత్నించటం; రెండవది, అతనిని 'ఫ్లడ్‌లైట్స్' ముందర కూర్చోబెట్టి, క్షణమయినా ఆపకుండా ప్రశ్నలు గుప్పిస్తూ, బెదిరిస్తూ, మానసికంగా హింసిస్తూ, జవాబులు చెప్పించటం. నేను ఎటువంటి స్థితిలో చిక్కుకుంటానో ! ?''

నన్ను మిలిటరీ కెప్టెన్‌కి అప్పగించి ఆ గ్రామీణుడు వెళ్ళిపోతుంటే, 'హాథ్‌మిలావ్ భాయ్' అని కరచాలనం చేశాను. 'శత్రు దేశస్థుడిని ఆదరించగలిగిన ఔన్నత్యం నీలో వుంది. నిన్ను ఎన్నటికీ మరచిపోను' అన్నాను.

పొగడ్తకు మొహమాటపడినట్లు చూశాడతను. చిన్నగా నవ్వి, వెళ్ళిపోయాడు.

నా జేబుల్లో దొరికిన కాగితాలను పరిశీలిస్తున్నాడు ఆ పాకిస్తానీ కెప్టెన్. ఒక కవరుని అటు, ఇటు త్రిప్పి చూస్తుంటే, 'అది పర్సనల్ లెటర్. మా అమ్మ రాసింది' అన్నాను.

'అయినా చూడవలసిన డ్యూటీ నాకు ఉంది' అంటూ విప్పిచూశాడు.

'రతన్ !

నీ క్షేమం కొరకు ప్రతి క్షణం ప్రార్థిస్తూ గడుపుతున్నాను. నీవు క్షేమంగా ఉన్నావని ఆశిస్తున్నాను.

నేను పెద్దదాన్నయిపోయాను రతన్. నీ చేతుల్లో దాటిపోవాలని ఎంత కోరికగా ఉందో ఎలా చెప్పను ? నిన్ను చూడకుండానే వెళ్ళిపోతానేమోనని ఎంత భయంగా ఉన్నదో ?

ఈ భయాన్ని మించినది మరో భయం ఉంది బాబూ! నాకంటె ముందుగా నువ్వు దాటిపోతావేమో—!

యుద్ధంలో చేరావు. ప్రాణాలకు తెగించి పోరాడుతున్నావు. ఏ క్షణాన ఏమవుతావోనని అంతులేని ఆందోళన నాలో! నాకెందుకో తిరిగి మనం కలుసుకొనే శుభ సమయం అసలు వస్తుందా అనే అనుమానం ఎక్కువవుతున్నది.

నాన్నా, రతన్ ! ఎందుకో మనసు విప్పి నీకు రాసుకోవాలనిపిస్తున్నది ఈనాడు. పెళ్ళయిన పదిహేను సంవత్సరాలదాకా నాకు పిల్లలు కలగలేదు. ఎంతగా కలవరించానో ఒక చిన్న బాబు కోసం! ఎందరు డాక్టర్లను చూశానో! ఎన్ని దేవుళ్ళకు మొక్కానో! ఎంత నిస్పృహ చెందానో!

మీ నాన్న వైపు బంధువులంతా ఆయన్ను మరో పెళ్ళి చేసుకోమని చెప్పసాగారు. మీ నాన్నకు నేనంటే ప్రేమే కాని, అందరూ చెప్పగా, చెప్పగా సరేనంటారేమోనని నా దిగులు.

ఆ సమయంలో నేను గర్భం ధరించాను. ఎంత ఆనందించామో నేను, మీ నాన్న! ఈ బాబు నన్ను తల్లిని చేయటమే కాదు, నా కాపురాన్ని నిలబెడుతున్నాడు అని గర్వించాను. నిన్ను కళ్ళలో వత్తులు వేసుకు పెంచాను రతన్! ఏడిస్తే కందిపోతావేమో ననుకొనేదాన్ని నా జీవితంలోకి వెలుగు తెచ్చిన నీవంటే అంతులేని మమకారం పెంచుకున్నాను.

నీవు పెద్దవాడివి కాకుండానే మీ నాన్న చనిపోతే నీవే నా ఆశాజ్యోతివి అయినావు. నీవే నా సర్వస్వం బాబూ ! నీ కోసమే బ్రతుకుతున్నాను. మిలిటరీ వృత్తిని ఎన్నుకున్నావు. మన కుటుంబాల్లో ఇది మామూలే. సైనికుడిగా, వీరుడిగా నా ముందు నిలబడిన నిన్ను చూసి గర్వంతో పొంగిపోయాను.

ఇప్పుడు యుద్ధ రంగంలో ఉన్నావు నీవు. నా కొడుకు నాకు దక్కాలి అనే స్వార్థంతోపాటు, నా దేశం గెలుపొందాలనే ఆకాంక్ష ఉంది నాలో. గెలుపు నందుకొని, త్వరగా అమ్మ దగ్గరకు రా, రతన్. నీవు లేకుండా ఉండటం నాకు దుర్భరంగా ఉంది.

కాగితం

డా॥ సి నారాయణరెడ్డి

తెల్లని కాగితం
ఉరిసే ఉరి
తీసిన జాతకం.

రాసిన కాగితం
వెన్నెల్లో చిగు
రేసిన యవ్వనం.

మాసిన కాగితం
చీకట్లో ముద
కేసిన వార్ధకం.

చించిన కాగితం
గతంలా ఏ
డ్చేసిన జీవితం -

త్వరలో రావాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

అమ్మ'

ఆ ఉత్తరం చదువుతుంటే కెప్టెన్ ముఖంలో రంగులు మారాయి. కాగితం మడతపెట్టి నాకు ఇచ్చేశాడు.

చాలాసేపు ఏదో ఆలోచిస్తూ మౌనంగా ఉండిపోయాడు. తర్వాత చిన్నగా నిట్టూర్చి, 'నా తల్లి నేను పసివాడుగా ఉన్నప్పుడే చనిపోయింది. అమ్మ ప్రేమ అంటే ఏమిటో కూడా తెలియదు నాకు' అన్నాడు.

నేను ఏమీ మాట్లాడలేదు.

''రతన్‌సింగ్ ! ఈ ఉత్తరం రాసిన ఆవిడ నా తల్లి అయి ఉంటే బాగుండేదనిపిస్తున్నదోయ్'' అన్నాడు.

మరి కొద్దిసేపు నిశ్శబ్దంగా గడిచింది. ఏదో నిశ్చయానికి వచ్చినట్లు అతను లేచి, డెస్క్‌లోనించి ఒక 'మ్యాప్' తీసి టేబుల్‌పైన ఉంచి, 'ఇది చూస్తూ ఉండు' అని లోపలికి వెళ్ళాడు. తీసి చూశాను. అది సరిహద్దు ప్రాంతాలనున్న ఊర్లకు, దారులకు సంబంధించిన మాప్. నాకు ఎందుకు ఇచ్చాడో అర్థం కాలేదు.

తెల్లవారుజామునే ఇక్కడకు వచ్చానేమో, ఆ ఆఫీసులోని ఇతరులు వచ్చే టైమవలేదు ఇంకా. లోపలికి వెళ్ళిన కెప్టెన్ కూడా రాలేదు. అంతా నిశ్శబ్దంగా ఉంది.

చటుక్కున మనసులో మెరుపు మెరిసినట్లయింది! ఆ కెప్టెన్ మనసులో ఏముందో అర్థమయింది. మాప్‌ని మరొకసారి జాగ్రత్తగా చూసి జేబులో పెట్టేసుకున్నాను. చప్పుడు కాకుండా బయటకు నడిచాను. అల్లంతదూరాన గుబురుగా పెరిగి ఉన్న పొదల్లో, చెట్లలో కలిసిపోయాను. అక్కడినించి భారతదేశపు సరిహద్దు అట్టే దూరం లేదు. ఊర్లకు దూరంగా ఉంటూ, తుప్పల్లో నడుస్తూ, మర్నాటికే ఇండియా వచ్చేశాను!

చూశావా విజయ్, ఒక ముసలావిడ రాసిన ఉత్తరం ఆ కెప్టెన్‌ని ఎంతగా కదిలించిందో! పారిపోవటానికి నాకు అవకాశం ఇస్తున్న ఆ తరుణంలో అతనికి నేను శత్రు దేశస్థుడనని, నా తల్లి ఇండియన్ అని గుర్తు రాలేదు. ఆమెను కేవలం తోటి వ్యక్తిగా చూశాడు; ఒక తల్లిగా అర్థం చేసుకున్నాడు; కొడుకు కోసం ఆమె పడుతున్న ఆతురతకు కదిలిపోయాడు. అంతే! చేయగలిగిన సాయం చేశాడు. ఇదంతా అమ్మకు చెప్తే ఎంతో చలించిపోయింది. ఆవిడ చనిపోయే వరకు ఆ ఉదాత్త చరితుడిని నిత్యం ప్రార్థనలో తలుచుకొనేది. అతనికి మేలు చేయమని దేవుడిని కోరేది... అతను చేసిన పని అతని దేశానికి ద్రోహం అనవచ్చునేమో... కాని ఆ సమయంలో అతని మనసు దేశం, మతం, భాష వంటి మనిషి ఏర్పరచుకున్న విభజనలను దాటిపోయే విశాలత్వాన్ని సంతరించుకుంది!''

* * *

ఆకాశంలో విమానాలు రివ్వున తిరుగుతున్నాయి. కొన్ని ఫైటర్ ప్లేన్స్, కొన్ని బాంబర్స్, కొన్ని ఇంటర్ సెప్టర్స్ -- ఎన్నో రకాలు విమానాలలో.

గ్రౌండ్ కంట్రోల్ టవర్‌లో కూర్చొని ఉన్నాడు విజయ్. చేతిలో మైక్రోఫోన్ ఉంది. టేబుల్ పైన ఏవేవో మాప్స్, చార్ట్స్ పరిచి ఉన్నాయి. ఎదురుగా ఉన్న స్క్రీన్ పైన 'రాడార్' సహాయంతో ఆకాశంలో వెళ్తున్న విమానాలన్నీ చుక్కలవలె కనిపిస్తున్నాయి.

భారతీయ భూభాగంలోనికి పాక్ విమానం ఒకటి చొచ్చుకురావటం కనిపించింది తెరపైన. వెంటనే మరొక వ్యక్తికి సిగ్నల్ ఇచ్చాడు విజయ్. అయిదు నిమిషాల్లో ఫైటర్ ప్లేన్ ఒకటి తీసుకొని బయల్దేరాడు ఒక పైలట్.

అతని విమానం పాక్ విమానాన్ని వెంబడించటం కనిపిస్తున్నది స్క్రీన్ పైన. మన పైలట్‌కి వైర్‌లెస్ ద్వారా తెలియజేస్తున్నాడు విజయ్ వివరాలు, సూచనలు. నిజానికి విమానంలో కూడా పైలట్‌కి ఎదురుగా ఇటువంటిదే ఒక చిన్న

మౌనవసంతం

అనుభూతికి రెక్కలొచ్చి
సీతాకోక చిలుకలై
ఎగిరే ఈ
వసంత వేళ
ఎందుకో ఈ కోయిల
మౌనంగా వుంది —
గాలికి వూగే
ఎలమావి రెమ్మ
రేపటి చైతన్యానికి
ఆకుపచ్చ రంగు
దిద్దుకుంటోంది —
చిగురెత్తాలే కాని
పూసెయ్యమా — అంటూ
బద్ధకంగా
ఆవలిస్తున్న ఈ మోళ్ళని
గొంతు విప్పాలే కాని
ఊపెయ్యమా — అనే
ఈ కోయిళ్ళని
చూసి
మౌనంగా నవ్వుకుంది
ప్రకృతి —
కరిగిపోయిన 'ఏళ్ళ'న్నీ
జనం కళ్ళలో
కనిపిస్తుంటే
చడీ చప్పుడూ లేకుండా
వచ్చినుంచుంది
మరో వసంత !!!

\- రామసూరి

తెర వుంటుంది. కాని దానిలో ఇరవై కిలోమీటర్ల దూరానికి మించినవి కనబడవు. మన విమానం, శత్రు విమానానికి బాగా దగ్గరపడేదాక డైరెక్షన్స్ యిచ్చాడు విజయ్. ఆపైన లోపలి స్క్రీన్ చూస్తూ పైలట్ పొజిషన్ సరిచేసుకోసాగాడు. తప్పించుకోవటానికి ప్రయత్నిస్తున్నాడు పాక్ పైలట్. గిర గిర తిరగటం, ఒక్కసారిగా క్రిందికి దిగుతున్నట్లు నటించటం, 8 అంకె అకారంలో విమానాన్ని మెలికలుత్రిప్పటం అన్నీ చేస్తున్నాడు. ఇండియన్ పైలట్ చాకచక్యంగా ఫాలో అవుతున్నాడు. అతన్ని తప్పించుకోనివ్వటం లేదు.

సరయిన దూరంలోకి రాగానే 'మిస్సైల్' వదిలాడు మన పైలట్. మరుక్షణం తన ప్లేన్ని

ఇది ఒక పాంధశాల

వెనక్కిత్రిప్పాడు. ఆ త్రిప్పటంలో ఆలస్యమయితే అతను వదిలిన ఆయుధం అతని విమానాన్నే కొట్టే ప్రమాదం వుంది.

ఇక 'మిస్సైల్' అవతలి విమానాన్ని వెంబడించింది. నిమిషంలో పాక్ విమానం కూలిపోయింది.

ఆ విమానం, పైలట్ ఇద్దరూ నాశనమయినారు.

విజయ్‌కి క్షణకాలం విజయగర్వం అనిపించింది.

మరుక్షణమే కడుపులో మెలిపెట్టినట్లు అయింది. ఏమయినా ఎటువంటి అనుభూతులు అతన్ని కదిలించకూడని సమయమది. మన విమానం క్రిందికి దిగటానికి సూచనలు ఇవ్వసాగాడు.

అంతలోనే తెరపైన చిన్న చుక్కలు చాలా కనబడ్డాయి ఒకేసారి. అర్థమయింది విజయ్‌కి.

"రాబందుల గుంపు — జాగ్రత్త!" అని పైలట్‌కి చెప్పాడు.

ఒక్కొక్కసారి విమానంలోని ఇంజన్ పక్షులను లోపటికి పీల్చేసుకోవటం జరుగుతుంది. దానివలన విమానానికి ప్రమాదం జరగవచ్చు.

ఇప్పుడు అదే అయింది. ఇంజన్ ఒక పక్షిని 'సక్' చేసింది. వెంటనే పైలట్ ప్లేన్ని సడెన్‌గా దింపేశాడు. ప్లేన్ పాడయింది. పైలట్ గాయాలతో బయటపడ్డాడు. వెంటనే హాస్పిటల్‌కి రష్ చేశారు అతన్ని.

అతనికి ఆయువు ఉందో? లేదో?

* * *

మర్నాడు మన నౌక ఒకటి అరేబియా సముద్రంలో మునిగిపోయింది. పాకిస్తాన్ 'సబ్మరీన్' (నీటి అడుగున ప్రయాణించే నౌక) ఒకటి దాన్ని ముంచేసింది.

నౌకని రక్షించుకోలేమని నావికులు నిశ్చయించుకోగానే 'లైఫ్‌బోట్స్' సాయంతో ప్రాణాలు కాపాడుకోవటానికి నిమిషాలపైన ఏర్పాట్లు చేశారు.

నౌకలోని వాళ్ళందరూ ఒక్కమారుగా బయటపడేందుకు సరిపోయే బోట్స్ లేవు. వీలున్నంతమంది వెళ్ళారు మొదట. తర్వాత ఆ బోట్లు తిరిగివచ్చి ఇంకా కొంతమందిని తీసుకు వెళ్ళాయి. ఒక ట్రిప్ వచ్చి వెళ్ళేలోపల నౌక మరింత మునుగుతున్నది. నౌకలోనివారికి ప్రమాదం హెచ్చుతున్నది.

నౌక కెప్టెన్ అందరినీ బోట్స్‌లోకి ఎక్కించి పంపిస్తున్నాడు. అతన్ని ముందుగా వెళ్ళి ప్రాణాలు రక్షించుకోమంటే వినలేదు.

"కెప్టెన్‌గా ఈ నౌక బాధ్యత నాది. ఇందులోని నావికుల బాధ్యత నాది. వాళ్ళను వదిలేసి వెళ్ళిపోవటమా? బాధ్యత దులిపేసుకొనే వాడిని కాదు!" అన్నాడు.

ఎలాగయితేనేం, దాదాపుగా అందరి ప్రాణాలు దక్కినాయి. కాని చివరిదాకా నౌకలోనే ఉండి పోయిన కెప్టెన్ కొరకు లైఫ్ బోట్ వచ్చేలోపలే, నౌక పూర్తిగా మునిగిపోయింది.

ఆ మహనీయుడు సాగర గర్భంలో కలిసి పోయాడు.

ఆనాడంతా విజయ్, కొలీగ్స్ అతన్ని గురించే సంభాషిస్తూ గడిపారు.

వార్తా పత్రికలు అతని త్యాగాన్ని, సాహసాన్ని ప్రశంసించాయి.

దేశమంతా ఒక్కటయి అతని నిస్వార్థ పరత్వాన్ని హర్షించింది. జోహార్లు అర్పించింది. కంటతడి పెట్టింది.

[ఇంకా వుంది]



సినిమా విశేషాలు -జి. వి. జి.

''రారా కృష్ణయ్య'' లో రామం ఆవేదన

కోటయ్య (పొట్టి ప్రసాద్) గ్లూకోజ్ వగైరాలు మంచం దగ్గరగాపెట్టి, తలకున్న గుడ్డ తీసేస్తూ, ''నేను బైట వరండాలోనే పడుకుంటాను, బాబూ! ఏదైనా అవసరమొస్తే, కేకెయ్యండి,'' అని పోబోయాడు.

''ఆఁ... చెప్పటం మరిచిపోయాను,'' అంటూ రామం, ''కోటయ్యా, మవ్వు నాకు అర్జంట్‌గా ఓ సాయం చెయ్యాలి ... రెండు మూడు రోజుల్లో మాకో మంచి ఇల్లు కుదిర్చి పెట్టాలి,'' అన్నాడు.

''తొందరపడబోకండి, బాబూ! ఈ ఊళ్ళో యింతకన్నా మంచి యిల్లు దొరికితే దొరకొచ్చుగాని, యింత మంచి మడుసులు మీకు దొరకరు.''

''ఏమిటి మంచితనం? పొరుగువాళ్ళు చావుబతుకుల్లో వుంటే — ఇంట్లో దూరి తలుపు వేసుకోవడమా?'' అన్నాడు రామం (చంద్రమోహన్).

''మీకు కోపం వస్తాదని నాకు తెలుసు, బాబూ! కాని, ఆరెందుకట్టా చేశారో మీకు తెల్వదు.''

''అంటే, అలా ప్రవర్తించటానికి ఓ కారణం వుందంటావా? నువ్వీ ఇంటి ఉప్పు తిన్నావు గనుక నీకా విశ్వాసం వుండటంలో తప్పులేదు, కోటయ్యా.''

''నాకు ఆరి మీదున్నది యిశ్వాసం కాదు, బాబూ! జా ... నేనారికాడ పని చేసేది జీతం డబ్బు మీద ఆపేచ్చతో కాదు, బాబూ! నేను కూడా లేకపోతే యీ యెర్రిబాగులోళ్ళు ఏమైపోతారో అని బెంగ ... అర్థంకాలేదా, బాబూ? భగమంతుడు మడుసులందరికీ గుప్పెడంత గుండెకాయే యిస్తాడు. దుఃఖం మాత్రం ఒక గుండెకి పట్టెడిస్తే, మరో గుండెకి పుట్టెడిస్తాడు ... ఎందుకు చెప్తానంటే, బాబూ; యీ లోకంలో ఆరిద్దరికీ నా అనుకోడానికి ఇప్పుడు ఒకళ్ళుకూడా లేరు ... కాని, సినబాబు బతికున్న రోజుల్లో యీ యింట్లో యెలుగుండేది'' అంటూ గుడ్ల నీరు కుక్కుకున్న కోటయ్యవంక దీనంగా చూస్తూండిపోయాడు రామం.

దర్శకుడు యోగి ఈ చిత్రం గురించి వివరిస్తూ, ''ఆరేళ్ళకూ అరవైఏళ్ళకూ మధ్య సెంటిమెంట్. తణుకు దగ్గరున్న ఉండ్రాజవరం పరిసర ప్రాంతాలలో ఒకే షెడ్యూల్‌లో పూర్తిచేశాం. ఇంతవరకు ఎందరో నిర్మాతలు కోరినా నటించని డెప్యూటీ కలెక్టర్ జె. వి. సోమయాజులుగారు మా కథలో వారి పాత్ర గురించి విన్నవెంటనే అంగీకరించడం మా అదృష్టం. నటుడు జె. వి. రమణమూర్తి అన్నగారే ఈయన,'' అంటూ పరిచయం చేశారు. డైరెక్టర్ యోగికి ఇది తొలి చిత్రం. కాని, చిత్రం చూసినప్పుడు ఆ భావన ఎవరికీ కలుగదు. ఆయన లోగడ ఎందరో అనుభవజ్ఞులైన దర్శకుల వద్ద పని చేశారు. చిత్ర నిర్మాణంలోని అన్ని శాఖల్లోనూ శిక్షణ పొందారు. ఆయన పూర్తి పేరు కోటంరాజు యోగానంద్. ఆ పేరు గల ప్రముఖ దర్శకులొకరు వున్నందున తన పేరును యోగిగా కుదించారు.

ఈ చిత్రంలోని మూడు పాటలను ఇటీవల తమిళనాడు సినీ నట సమాఖ్య వారి థియేటర్‌లో చూపించారు. గోపీ గీతాలకు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం కూర్చిన బాణీలు, మధుసూదన్ కెమెరా పనితనం అత్యద్భుతంగా వున్నాయి. వెంకటరత్నం సంకలనకర్త. గోపీ సంభాషణలు కూడా రాశారు. శరత్ 'సరయు' ఇన్‌స్పిరేషన్‌తో ఈ కథను రూపొందించినట్లు దాపరికంలేకుండా తెలియజేశారు. చంద్రమోహన్, మాధవి, పల్లవి, నిర్మల, దేవదాస్, ఈశ్వరరావు, చక్రపాణి, సుంకర లక్ష్మి, అనిత, ఎం. పి. ప్రసాద్, పొట్టిప్రసాద్, మొక్కపాటి కృష్ణమోహన్, వల్లూరి వెంకట్రామయ్య ప్రభృతులు పాల్గొన్న ఈ చిత్రానికి నిర్వహణ: పొట్టి వరసింహారావు. నిర్మాతలు: కొత్త సాంబశివరావు, వి. బి. చంద్రశేఖరరావు.





'వేటగాడు'లో ఎన్.టి. రామారావు

కుడి ఎడమైతే ?

''పదహారణాల తెలుగు గ్రామీణ వాతావరణానికి సంబంధించిన కథ. దానికి అన్నివిధాలా అనుకూలమైన పల్లె కృష్ణా జిల్లాలోని ఇందుపల్లి. అందుకని చిత్రాన్నంతా ఆ పరిసరాలలోనే ఒకే షెడ్యూల్‌లో పూర్తిచేశాం. ఏప్రిల్ 24 నుంచి మే 19 వరకు జరగవలసిన షెడ్యూల్ పెనుతుఫాను తాకిడివల్ల నాలుగురోజులపాటు షూటింగ్‌కు అంతరాయం ఏర్పడడంతో 23 వ తేదీతో పూర్తిచేయగలిగాం,'' అన్నారు అనిల్ ప్రొడక్షన్స్ అధినేత తాతినేని ప్రకాశరావు. ఆయన తనయుడు టి. ఎల్. వి. ప్రసాద్ తొలిసారిగా దర్శకత్వ బాధ్యత వహించే వర్ణ చిత్రం ''కుడి ఎడమైతే''. తండ్రీ కొడుకుల అత్తగార్ల ఊరు కూడా ఇందుపల్లే.

ఆ టైటిల్ను ఎందుకు పెట్టడం జరిగిందో దర్శకుడు వివరిస్తూ, ''దత్తుడు మా చిత్రంలో హీరో. అతనికి అనుకోకుండా పడమంత్రపుసిరి దక్కింది దాంతో అర్ధరాత్రిలో గొడుగు పట్టసాగాడు. షోకిల్లారాయుడైపోయాడు. ఒక అందమైన అమ్మాయిని పెళ్ళాడాడేగాని, తన వ్యసనాలకు మాత్రం దూరంకాలేకపోయాడు. అతనిలో పరివర్తన తెచ్చి, సంస్కరించడానికి అతని భార్య ఎన్నిపాట్లు పడాలి ? ఒకవేళ ఆమె కూడా అతని దారినే పయనిస్తే ...! అందుకే ఆ టైటిల్ మా చిత్రానికి అన్నివిధాలా అనువైనది,'' అన్నారు.

నూతన్‌ప్రసాద్ దత్తుడుగా, జయలక్ష్మి అతని భార్యగా, అతని రాక్షసత్వానికి బలియై అసువులుబాసిన కన్యగా రోజారమణి, పాలేరుగా హరిప్రసాద్ ముఖ్య పాత్రధారులు. ఇంకా — రాళ్ళపల్లి, హలం, నిర్మల, జయశ్రీ, హంస కూడా నటించారు. దాసరి నారాయణరావు కథకు దాసం గోపాలకృష్ణ మాటలు రాశారు. రమేష్ నాయుడు స్వరలహరిలో శ్రీ. శ్రీ., వేటూరి, సి. నారాయణరెడ్డి, దాసం గీతాలు రాశారు. దేవరాజ్ ఛాయాగ్రాహకుడు. నిర్వహణ కృష్ణమూర్తి.


అర్జున గర్వభంగం

కౌరవుల మోసానికి గురైన పాండవులు అరణ్య అజ్ఞాతవాసాలు పూర్తిచేశారు. ఆ సందర్భంగా కృష్ణుడు హస్తినాపురానికి రాయబారం వెళ్తున్నాడు. ఇంతలో అనుకోని పరిస్థితులలో ధర్మరాజు — ద్రౌపది ఏకాంతంగా వున్న సమయంలో అర్జునుడి కంటబడ్డారు. ఇది ఒకవిధంగా పంచపాండవుల మధ్య వున్న ఒప్పందానికి తీవ్ర అతిక్రమణ. దాని ఫలితంగా అర్జునుడు తీర్థయాత్రలకు బయలుదేరవలసి వచ్చింది. ఆ పర్యటనలో అతని అనుభవాలు శృంగారరసమయాలు. మృదుమధుర ప్రణయార్ణవాలు. అప్పుడే అతను ఉలూచి, చిత్రాంగద, సుభద్రలను కలిశాడు. వారిని వలచి వలపించి, మురిసి మురిపించాడు. ఐతే, సుభద్ర బలరాముడి చెల్లెలు. అర్జునుడితీర్థయాత్రానుభవాలు విశదంగా ఎరిగిన పరమపురుషుడు శ్రీకృష్ణుడు — అర్జునుడికి ఉలూచి, చిత్రాంగదల స్మృతిలేకుండా చేసేశాడు. కాని, వారిద్దరూ అతన్ని మరువలేదు. చిత్రాంగదకు జన్మించిన కొడుకే బభ్రువాహనుడు. తనను, తల్లిని, పినతల్లిని మరచిపోయిన అర్జునుడికి బభ్రువాహనుడు ఏవిధంగా గుణపాఠం చెప్పాడో వివరించే వన్నెల చిత్రం ''అర్జున గర్వభంగం''. అర్జునుడు, బభ్రువాహనుడు పాత్రలను డాక్టర్. రాజ్‌కుమార్ ధరించారు. కాంచన, బి. సరోజాదేవి నాయికలు. రాజశ్రీ రచయిత. విజయా కృష్ణమూర్తి సంగీత దర్శకుడు. శ్రీకాంత్ ఛాయాగ్రాహకుడు. హున్స్యూర్ కృష్ణమూర్తి దర్శకుడు. నిర్మాత : కె. ఎస్. విద్య, పి. ఎస్. ఆర్. ఆంజనేయులు.

'మనిషి–మృగము'లో ఒక దృశ్యం



ఉత్తి నటుడే కాడు...



జాన్ వేన్

ఈ రోజు తెలుగు దేశంలో సినిమా నటీనటుల స్థానం అద్వితీయం. వారికి భుజాలు రాసుకోవటానికి ఆశపడేవారు అతి "కింద" వారిలో నుంచి దేశాన్ని ఏలేవారిలోదాకా ఉన్న సంగతి రహస్యం ఏమీ (కానే) కాదు!

అయినా, "మోజు" (గ్లామర్)ని తీసేసి ఆలోచిస్తే కొందరు ఆక్టర్‌లు, ఆక్ట్రెస్‌లలో సంభ్రమం కలిగించేవారూ ఉండితీరుతారు. ఈ దేశం సంగతి అలాగ ఉంచి హాలీవుడ్‌ని తీసుకుంటే ఎటువంటివారికయినా 'జాన్‌వెయిన్' ఒక గొప్ప వ్యక్తిగా తోచక మానడు.

సుప్రసిద్ధ క్రయిమ్ నవలా రచయిత గావిన్‌లయాల్ షూటింగ్ స్క్రిప్ట్ అనే నవలని జాన్‌వెయిన్‌ని మనసులో పెట్టుకుని రాశాడు. ఆ నవలలో ఒక వృద్ధ సినిమా ఆక్టరు షూటింగ్ సందర్భంలోనే ఒక దేశం అంతర్యుద్ధంలో చిక్కుకుంటాడు. తెరమీదనేకాక తెర బయట కూడా అసలయిన "హీరో" అనిపించుకుంటాడు.

ఆ పుస్తకం చదివినవారికి జాన్‌వెయిన్ సినిమాలు కళ్ళకి కట్టినట్లు ఉంటాయి. ఒకప్పుడు — ఎన్నో, ఎన్నో దశాబ్దాలకింద అతను ఒక అందమయిన యువకుడుగా వేషాలు వేసేవాడు(ట). పాత సినిమాల 'స్టిల్'లే దీనికి సాక్ష్యం. అయితే, తరువాతి సినిమాలలో జాన్‌వెయిన్ తెరని నింపే ఒక పెద్ద మొగవాడు. అతను 'యాక్ట్' చెయ్యనే అక్కరలేదు. తుపాకీ చేత్తో పట్టుకుని నుంచుంటే చాలు. ఇక 'లవ్‌మేకింగ్' సీనులు అనవసరం. అంతటి మొగాడు ఉంటేనే హీరోయిన్‌ల (అటువంటివారు అవసరం అయితే) నాజూకుదనానికి ఒక దోహదం కలిగినట్లే కదా!

జాన్‌వెయిన్ తన జీవిత కాలంలోనే తెరమీద, బయటా ఒక "లెజెండ్" అయిపోయాడు. అమెరికా జనంలో దాగి ఉన్న భావకల్పనలకి ఎన్నిటికో అతను ఒక (పెద్ద) చిహ్నం. తుపాకీ పట్టుకుని, గుర్రం ఎక్కి, చెడ్డవాళ్ళని తరుముకుని వెళ్ళే హీరో ప్రతి మొగవాడిలోనూ దాగి ఉంటే ఆ హీరో ప్రతిబింబం జాన్‌వెయిన్ అనుకోవాలి! ఇక ఆడవారు అంటే 'హీ—మాన్' (మొగాడి)ని అభిమానించటంలో ఆశ్చర్యం ఏముంది?

జాన్‌వెయిన్ 72 ఏళ్ళ వయసులో కాన్సర్‌తో చనిపోయాడు, జూన్ 11 నాడు. ఇంతకిముందే అతనికి ఊపిరితిత్తి కాన్సర్ వచ్చింది ఆపరేషన్ చేయించుకుని బతికాడు. మళ్ళీ వచ్చింది. మరణాన్ని తప్పించుకోలేకపోయాడు. అతనికి అధ్యక్షులకాడి నుంచి అభిమానులదాకా ఎందరో స్నేహితులు ఉండేవారు. అందరూ అతనితో పరిచయం ఒక గొప్పగా చెప్పుకునేవారు.

అలాంటి హీరోని మన తెరలమీద, బయట చూడగలమా?

— ఒక జా. వె. అభిమాని

నాగేష్ తికమకలు

ఆమధ్య వాహినీ స్టూడియోలో, ఓ ఫ్లోర్ ముందు కూర్చొనున్న నాగేష్ వద్దకు ఓ యువతి



వచ్చి నమస్కరించింది.

"హలో, జయసుధా! ఖులాసా?" అడిగాడు నాగేష్.

"నేను జయసుధను కానండీ," అన్నదా యువతి.

"పేరు మార్చేసుకున్నావా?"

నవ్వుకుంటూ వెళ్ళిపోతూన్న ఆ యువతివంకే రెప్పలార్పకుండా చూస్తూండిపోయాడు నాగేష్. ఇంతలో తమిళ హీరో విజయకుమార్ అటువైపు వెళ్తూంటే, అతన్ని నాగేష్ పిలిచి, "ఏమిటి? ఆ అమ్మాయి తను జయసుధ కానంటూందే!" అన్నాడు.

"కాదు;" అన్నాడా హీరో.

"అయితే, నాకు మతి పోయిందా?" బుర్ర గోక్కున్నాడు నాగేష్.

"ఎవ్వరికీ మతి పోలేదు. ఆమె సుభాషిణి. జయసుధ చెల్లెలె."

అంతే... నాగేష్ తెరిచిన నోరు మూయకుండా కొన్ని క్షణాలవరకు అలాగే ఉండిపోయాడు.

* * *

ఈమధ్య — ఊటీలో రోజా మూవీస్ "వేటగాడు" వర్ణల చిత్రం ఔట్‌డోర్ షూటింగ్. నాగేష్ రెండు చేతుల్లో రెండు ఆపిల్ పళ్ళను పట్టుకొని నిలుచుంటే, నాయిక శ్రీదేవి ఆ ఆపిల్స్ వంక తుపాకితో గురిపెట్టి పేల్చే సన్నివేశం.

"పళ్ళు బాగా కనిపించాలి," అన్నారు డైరెక్టర్ కె. రాఘవేంద్రరావు.

వెంటనే నాగేష్ నోరు పెద్దగా తెరిచి, పళ్ళు ఇకిలించాడు.

"ఆ పళ్ళు కాదు; చేతిలోని ఆపిల్ పళ్ళు బాగా కనిపించాలి," అన్నారు డైరెక్టర్.

"మీ తెలుగు భాషలో ప్రతి పదానికీ రెండర్థాలు ఉంటాయా?" అని నాగేష్ అనేసరికి నిర్మాతలు ఎం. అర్జునరాజా, కె. శివరామరాజు నవ్వాపుకోలేకపోయారు.

తెలుగు నుంచి హిందీకి

"భద్రకాళి" చిత్రాన్ని త్రిలోక్‌చందర్ హిందీలో "గాయత్రి" పేరున తీస్తారు. రాకేష్‌రోషన్, అర్తి, నిరూపారాయ్, డాక్టర్ శ్రీరామ్ లాగూ పాత్రధారులు.

'గాయత్రి'లో లక్ష్మి





'కుడిఎడమైతే'లో రోజారమణి

సినిమా

కొత్త చిత్రాల పేర్లు

"కలియుగ స్త్రీ" అనంతరం ఛాయాగ్రహణ దర్శకుడు వి. ఎస్. ఆర్. స్వామి త్వరలో ప్రారంభించే కొత్త చిత్రం "బడి".

దాసరి రచన, దర్శకత్వంలో హరిగోపాల్ నిర్మించే ఉమా ఫిలిమ్ కంబైన్స్ చిత్రం పేరు "సిరిమల్లె".

తమిళంలో దర్శకుడు భారతిరాజా రూపొందించిన "పుదియ వార్పుగళ్" అనే చిత్రాన్ని ఆయన దర్శకత్వంలోనే రవీంద్ర ఫిలిమ్స్ అధినేత రావుల అంకయ్యగౌడ్ తెలుగులో "కొత్త జీవితాలు"గా అందిస్తారు.

విజయ బాపినీడు నేతృత్వంలో "బొట్టు—కాటుక, నీలిమ" అనే రెండు చిత్రాలను శ్యాంప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారు నిర్మిస్తారు.

కృష్ణంరాజు ద్విపాత్రధారణలో రాధాకృష్ణ మూవీస్ నిర్మించే వర్ణ చిత్రానికి "శివమెత్తిన సత్యం" అని పేరు పెట్టారు. శారద, జయసుధ నాయికలు. సూర్యనారాయణ నిర్వహణలో జి. సత్యనారాయణరాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వి. మధుసూదనరావు దర్శకుడు.

బి. వి. ప్రసాద్ దర్శకత్వంలో ఎ. ఎస్. రెడ్డి ప్రారంభించే కౌముదీ ఫిలిమ్స్ హాస్య ప్రధాన వర్ణ చిత్రం "తాతయ్య ప్రేమలీలలు". సత్యం సంగీత దర్శకుడు. మల్లెమాల రచయిత.

బి. ఎ. ఆర్. ప్రొడక్షన్స్ వారి "పారిజాతం" అనే రంగుల చిత్రాన్ని టి. మాధవరావు దర్శకత్వంలో బి. పార్వతమ్మ నిర్మిస్తారు. కథ, నిర్మాణ పర్యవేక్షణ: బి. రెడ్డయ్య. ఆత్రేయ సాహిత్యం, మహదేవన్ సంగీతం వగైరా హంగులుంటాయి.

సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో "సాహసవీరుడు సిందబాద్" సినిమాస్కోప్ వర్ణ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో కమలహాసన్, ఆయన అన్న చారుహాసన్ "హాసన్ బ్రదర్స్" పతాకంలో నిర్మిస్తారు. డిసెంబర్‌లో షూటింగ్ ప్రారంభమౌతుంది.


"అదృష్టవంతురాలు" తర్వాత జె. జె. కృష్ణప్రసాద్ శిరీష్ ప్రొడక్షన్స్ పతాకంలో "చరిత్ర మారింది" అనే వర్ణ చిత్రాన్ని ఎ. పి. రెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో నిర్మిస్తారు. సుశీలాదేవి కథకు ముద్దిపట్ల సూరి సంభాషణలు రాస్తున్నారు. జూలైలో షూటింగ్ ప్రారంభమౌతుంది.

లక్ష్మి, అనంతనాగ్, కె. విజయ వగైరా నటవర్గంతో "గాయత్రి" అనే వర్ణ చిత్రాన్ని సావరిన్ ఫిలిమ్స్ పతాకంలో లక్ష్మీశర్మ తెలుగులో రూపొందిస్తున్నారు దర్శకత్వం, సంగీతం, ఛాయ, కూర్పులను విజయ్, రాజన్ – నాగేంద్ర, శ్రీకాంత్, భక్తవత్సలం నిర్వహించారు. ఎ. ఆర్. ఎన్. శర్మ రచయిత.

'ఐలవ్‌యూ'లో చిరంజీవి, సువర్ణ



మీ పసిపాపను గమనించండి



సిరిలాక్®
తో కలుగుతుంది

ఇది పాపకు పుష్టికరమైన
సంపూర్ణ ధాన్యపు పిండి ఆహారం.

పాలు, పంచదార...ప్రేమతో
పరిపూర్ణమైనది.



దీనిని తయారుచేయడం చాల తేలిక-దీనితో నీరు చేర్చండి -అంతే.



ముందుగా మరగబెట్టిన నీటితో సిరిలాక్ చేర్చండి.

బాగా కదపండి.

వెంటనే యిచ్చేందుకు తయారు.

SAA/FSL/G/1043/TEL

మీ పాపకు 3 నెలలు వచ్చేశాయా? అయితే మీ పాప నిండుగా పెరుగుటకు యిప్పుడు చక్కని సమపాళ్ళ దిట్టమైన ఆహారం చాలా అవసరమైవుంది.

సిరిలాక్....పాపలకు పుష్టికరమైన సంపూర్ణ ధాన్యపు పిండి ఆహారం....ఇది యెంతో రుచికరమైనది....ధాన్యపు పిండి, పూర్తి మీగడపాలు, పంచదారతో తయారైనది. మీ పాప పెరుగుదలకు అతి ముఖ్యముగా అవసరమైన పుష్టిని పూర్తిగా యిస్తుంది.

ఇందులో....
- మీపాప ఆరోగ్యంగా వుండుటకు కావలసిన క్రొవ్వు పదార్థములు, కార్బోహైడ్రేట్లు సరియైన సమపాళ్ళలో వున్నవి.
- మీపాప అనుదినం పెరుగుటకు తగినంత ప్రోటీనులు వున్నవి.
- మీపాప తేజముగ వుండుటకు అదనపు విటమినులు మరియు యినప శక్తి వున్నవి.

-NESTLÉ



'రంగూన్ రౌడీ'లో జానకి, కృష్ణంరాజు



'కళ్యాణ చక్రవర్తి'లో జయసుధ

సినిమా

మరి కొన్ని కొత్త చిత్రాలు

జగన్మాతా ఆర్ట్స్ "చక్రవర్తి మహాబలి [వామనావతారం]", నవరంగ్ మూవీస్ "దేవుడు కనిపించాడు", శ్రీ సత్పురుష ఫిలిమ్స్ "శ్రీరామ సాక్షాత్కారం", శ్రీనివాస సినీ ఇంటర్నేషనల్ "మంగళవాద్యం", సత్యజ్యోతి పిక్చర్స్ "మానవ జన్మ", అంబా ఆర్ట్ మూవీస్ "పెద్దలు చూపిన బాట", శ్రీ వందన మూవీస్ "ధర్మయుద్ధం", శ్రీ చరిత చిత్ర "కోతల రాయుడు", శ్రీ వీరాంజనేయ ఫిలిమ్స్ "వసంతం వచ్చింది", ఎస్. బి. ఎస్ ఆర్ట్ పిక్చర్స్ "కలియుగ కృష్ణుడు", ఉషశ్రీ "భర్త కట్టిన మాంగల్యం", కృష్ణాష ఫిలిమ్స్ "గడసరి కృష్ణయ్య", విల్సన్ ప్రొడక్షన్స్ "డాక్టర్ సుజాత", ఓంకార్ ఆర్ట్ ప్రొడక్షన్స్ "చిగురించిన కాపురం", శంభు ఆర్ట్ పిక్చర్స్ "బంగారు బావ", దుర్గేశ్వరి ఫిలిమ్స్ "మేరియా మై డార్లింగ్" చిత్రాల పేర్లు రిజిస్టర్ చేయబడ్డాయి.

చేయెత్తి జైకొట్టులో ముసుగులో గుద్దులాట

దీర్ఘాలోచనలో వున్న బలవంతరావు [నూతన్ ప్రసాద్] వద్దకు రామరాజు (గోకిన రామారావు), రంగరాజు (త్యాగరాజు) బిక్కు బిక్కుమంటూ వచ్చారు

బల : రండి -- రండి ! పొద్దున్నుంచీ మీకోసమే మెరకీధి గుంటలా ఎదురుచూస్తున్నాను. ఏటుందీ – పట్నమెల్లొచ్చారుగదా ? కబుర్లేమిటి మోసుకొచ్చారోనని "

రామ : మేము కబుర్లు మోసుకురావడం అలా వుంచి, మేము విన్న కబురెంతవరకు నిజం ? ఆఫీసులో దొంగలు పడ్డారట ?

బల : దొంగలు – అంటున్నావ్. ఒకడు కాక ఇద్దరు దోచుకున్నారేంటి ?

రంగ : నేను – యేసిన కొచ్చెన్ ఎయ్యను గదా ? కొచ్చెనేటంటే – మేము వూళ్ళో లేనప్పుడు దొంగతనం జరగటం యేటి ?

బల : [గ్లాసుల్లో మద్యం పోస్తూ] ఏటుందీ – వూళ్ళో వున్నాడి మీదనే అనుమానం వస్తది కనక, పథకమయి వుంటాది. ముందు మందుపుచ్చుకోండి. మాటాడుకుందాం ... ఏటది ? వుత్తుత్త యుగ్రహాల్లా అట్టా బిగుసుకుపోతారు ?



'ముద్దు – ముచ్చట'లో గీత

పాలు నూపి పెల్లి పంటరపడ్డట్టు – పిందులు తాక్కేవారు కదా ? తాగండి.

రంగ : మేము తాగం.

బల : అదేం ? మహానుభావులయిపోదామనా ? వచ్చి సారగానికెల్లి, అక్కడకూడా దొంగపనులు పేసేందుకు నేనేం యినం యివ్వడంలేదు.

రంగ : దొంగతనం – అంటున్నావ్ ! యేటి నీ వుద్దేశం ?

బల : నేను సెప్పడమెందుకు ? ఆ సోటులో యీ లైటరే సెప్పద్ది దొంగ ఎవరో (అంటూ లైటర్‌ను తీసి, ఎదురుగా వున్న బల్లమీద పెట్టాడు).

రామ : అరే! నా లైటరు !

రంగ : అరే నా బ్రాండ్ సుట్ట

బల : రాత్తిరి ఆఫీసులో పారేసుకున్నారు.

రామ : రాత్తిరి నేనెక్కడున్నానో - రంగనాధమే సాక్ష్యం.


రంగ : ఆపీసులో వున్నావనేదానికి ఈ లైటరే సాచ్చం ! [అంటూ ఓ కండువా తీసి, బల్లమీద వుంచుతూ] యిప్పుడేటంటావ్ ?

బల : [అదిరిపడి] నా కండువా యెక్కడ దొరికింది ?

రామ : దొంగతనంచేస్తూ నువ్వు పారేసుకున్న చోట.

[అందరూ తెల్లబోతూ ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు].

కొమ్మినేని దర్శకత్వంలో కె. రామచంద్రరావు నిర్మించిన హేమా ఆర్ట్ ఫిలిమ్స్ "చేయెత్తి జైకొట్టు" చిత్రంలో కృష్ణంరాజు, గీత నాయకానాయికలు.


రామకృష్ణా సినీ స్టూడియోస్ వారి
సినిమాస్కోప్ వర్ణ చిత్రం
గంగాధర్
శ్రీమద్విరాటపర్వము
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: యన్.టి.రామారావు బి.ఏ.
విజయా రిలీజ్

దాసరి చిత్రాలు

ఎ. ఎన్. ఆర్. తో., వై. అరుణ్‌ప్రసన్న నిర్మించే యూనివ్ ఎంటర్‌ప్రైసెస్ ''ఏడంతస్తుల మేడ'' వర్ణ చిత్రంలో జయసుధ, సుభాషిణి, గీత, ప్రభాకరరెడ్డి, హరిప్రసాద్ ప్రభృతులు పాత్రధారులు. చక్రవర్తి స్వరకల్పనలో సి. నారాయణరెడ్డి, రాజశ్రీతో పాటు దాసరి కూడా ఒక పాట రాశారు చాలాకాలం తర్వాత. కాకర్ల కృష్ణ నిర్వహణలో ఎ. బి. రాములు సమర్పించే ఈ చిత్రానికి ఇతర సాంకేతికవర్గం దాసరి యూనిట్‌లోనివారే. జూలై 5న హైదరాబాద్‌లో షూటింగ్ ప్రారంభవౌతుంది.

ఎ. ఎన్. ఆర్ ద్విపాత్రాభినయంతో అక్కినేని వెంకట్ తెరకెక్కించే యద్దనపూడి సులోచనారాణి విరచిత ''కీర్తి కిరీటాలు''లో జయప్రద నాయిక. సెప్టెంబర్ 20న అన్నపూర్ణా స్టూడియోలో చిత్రీకరణ మొదలవు



'కాళరాత్రి'లో ప్రవీణ, రమాప్రభ

తుంది. సెల్వరాజ్ ఛాయ, రమేష్‌నాయుడు సంగీతం తెర వెనుక హంగులు.

శ్రీమతి అక్కినేని అన్నపూర్ణ సమర్పణలో వెంకట్ అక్కినేని నిర్మిస్తున్న ''కల్యాణి'' చిత్రం రెండవ షెడ్యూల్ పూర్తయింది. మురళీమోహన్, జయసుధ నాయకా నాయికలు రమేష్‌నాయుడు సంగీత దర్శకుడు. సాంకేతికవర్గం: దాసరి యూనిట్.

''శివరంజని'' మరణించాక ఆమె కుమార్తె కల్యాణి కథను ''కల్యాణి కథ'' పేరుతో స్వంత బేనర్‌లో నిర్మించే తలంపు దాసరికి వుంది. ఈలోగా ''శివరంజని'' చిత్రాన్ని దాసరి దర్శకత్వంలోనే తమిళంలో నిర్మించడానికి నటి శ్రీప్రియ నిశ్చయించింది. నాయిక పాత్రను ఆమే నిర్వహించవచ్చు. అక్టోబర్‌లో షూటింగ్ ప్రారంభమై, జనవరికి పూర్తవుతుంది. శంకర్ గణేష్ సంగీత దర్శకులు.

కృష్ణ కొత్త చిత్రాలు

''ఉమాలక్ష్మి కంబైన్స్ బేనర్‌లో ఒక జానపద చిత్రాన్ని నవంబర్‌లో ప్రారంభిస్తామండి. కృష్ణ, శ్రీదేవి హీరో హీరోయిన్‌లు. కె.ఎస్.ఆర్. దాస్ డైరెక్టరు. చక్రవర్తి మ్యూజిక్ డైరెక్టరు,'' అని తెలియజేశారు ఎన్. ఎన్. భట్.

''ఇద్దరూ అసాధ్యులే'' తదుపరి కృష్ణతో శ్రీ సారథీ స్టూడియోస్ త్వరలో ప్రారంభించే కొత్త చిత్రానికి బోయిన సుబ్బారావు దర్శకుడు.

పేర్ల మార్పులు

జాన్‌ఫాక్ ఫిలిమ్స్ రంగుల చిత్రానికి ''షోకిల్లారాయుడు'' అని పేరు మార్చినట్లు డైరెక్టర్ ఎస్. డి. లాల్ తెలియజేశారు. అంతకు ముందు ''ఆడదానికి అందమే శత్రువు'' అనే పేరు పెట్టాలనుకున్నారు.

ఎం. రామకృష్ణారెడ్డి సమర్పించే రామకృష్ణా ఫిలిమ్స్‌వారి ''పాము పగ'' చిత్రం పేరును ''మా ఊరి దేవత''గా మార్చారు. మెలకం సుబ్బరామిరెడ్డి, ఎం. ప్రభావతమ్మ నిర్మించే ఈ చిత్రానికి గిరిధర్ దర్శకుడు.

సినిమా

ఇంద్రుడు - చంద్రుడు

పై చిత్రం తొలి పాట మే 12 న వాహిని స్టూడియోలో రికార్డ్ చేయబడింది డి ఎస్ ప్రకాశరావు స్క్రీన్ ప్లే, దర్శకత్వంలో లక్ష్మీదేవమ్మ, జి వెంకటేశ్వరరావు నిర్మించే శ్రీ దుర్గా ఆర్ట్ పిక్చర్స్ చిత్రంలో కొందరు పాత నటీనటులతోపాటు కొత్తవారిని కూడా పరిచయం చేస్తారట కథ, నిర్మాణత డి రవీందర్ మాటలు భావనాచార్య. గీతాలు సి నారాయణరెడ్డి, ఎం కె. రాము, భావనాచార్య సంగీతం ఎస్ రాజేశ్వరరావు, సాలూరి బాబు

సినిమా పిచ్చోడు

సినిమాల్లో నటించాలనే మోజుతో కొందరు నానాయాతనలూ పడతారు ఆ తమాషాలతో అడుగడుగునా కడుపుబ్బ నవ్విస్తుంది మా చిత్రం,'' అన్నారు భారతీ ఆర్ట్ పిక్చర్స్ ''సినిమా పిచ్చోడు'' వర్ణ చిత్రానికి దర్శకత్వం నెఱపే వై ఈశ్వరరెడ్డి జూన్ 5 న షూటింగ్ ప్రారంభమైన ఈ చిత్రంలో జ్యోతి, ఇందిర, శాంతి, అత్తిలి లక్ష్మి, గరగ, వినోద్‌కుమార్, చంద్రమౌళి ప్రభృతులు నటిస్తున్నారు ''జూన్ 18 నుంచి ఒకే షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తవుతుంది,'' అన్నారు నిర్మాత టి రఘునాథ రెడ్డి అప్పలాచార్య సంభాషణలకర్త చక్రవర్తి స్వరలహరిలో సి నారాయణరెడ్డి గీతాలు రాశారు పి ఎస్ ప్రకాష్, సోమనాథ్, నాయని మహేశ్వర రావు, ముత్యాల సుబ్బయ్య, పొన్నలోట రఘురాం—ఛాయ, శిల్పం, కూర్పు, సహకార దర్శకత్వం, ప్రొడక్షన్ నిర్వహిస్తున్నారు

టూరంపాలు

కె ఎస్ ఆర్ దాస్ దర్శకత్వంలో కృష్ణా క్రియేషన్స్ నిర్మించే పౌరాణిక — జానపద వర్ణచిత్రానికి ''శ్రీ వేంకటేశ్వర వ్రత మహాత్మ్యం'' అని పేరు పెట్టినట్లు నిర్మాతలు జీ సి కృష్ణంరాజు, జి రామకృష్ణంరాజు అన్నారు ఈ చిత్రాన్ని జి ఎస్ రాజు సమర్పిస్తారు

ఎన్ టి ఆర్ తో కె శంకర్ దర్శకత్వం వహించే సత్యసాయి ప్రొడక్షన్స్ వర్ణ చిత్రం పేరు ''శృంగార రాముడు''

''డాన్'' హిందీ చిత్రం మాతృకగా కె ఎస్ ఆర్ దాస్ దర్శకత్వంలో ఎం పీతాంబరం నిర్మించే వర్ణచిత్రం ''యుగంధర్''

హిందీ నుంచి తమిళానికి

''అదాలత్'' హిందీ చిత్రాన్ని పద్మాలయా పతాకంలో జి హనుమంతరావు తమిళంలో నిర్మిస్తారు శివాజీగణేశన్ ద్విపాత్రధారి శ్రీప్రియ నాయిక ఎ సి త్రిలోక్‌చందర్ దర్శకుడు

మళ్ళీ బిజీ అవుతూన్న డైరెక్టర్ దీపక్

''కార్తీకదీపం'' హిట్ అవడంతో దీపక్‌కు మహర్దశ ఆరంభమైంది ఆయన గతంలో దర్శకత్వం నెఱపిన ''పక్కని సంసారం'' వంద రోజుల వైభవాన్ని, ''పండంటి కాపురం'' రజతోత్సవాన్ని, ''గాంధీ పుట్టిన దేశం'' వంద రోజుల వేడుకను జరుపుకున్నాయి ''కార్తీకదీపం'' ఆయన దర్శకత్వంలోనే హిందీ, తమిళ భాషల్లో కూడా తయారౌతుంది శోభన్‌బాబుతో చలం సమర్పించే రమణ చిత్రవారి ''సన్నాయి అప్పన్న'' కాక, శోభన్ నటించే మరో చిత్రానికి కూడా దర్శకత్వం వహించబోతున్నారు ''మనకున్న బహుకొద్ది బెస్ట్ స్క్రీన్‌ప్లే రైటర్స్‌లో దీపక్ గారొకరు,'' అని రచయిత ముద్దిపట్ల సూరి అంటే, ''మీ ఇద్దరి కాంబినేషన్ తేనె పాలు కలిసినట్లు,'' అని అనకుండా ఉండలేకపోయాను నేను.

చిత్ర పరిశ్రమ భవిష్యత్తు ..

''అనూహ్యంగా వుంది,'' అన్నారు తోగడ అగ్రశ్రేణి తారాగణంతో భారీయెత్తున చిత్రాలు నిర్మించిన ఇద్దరు ప్రముఖ నిర్మాతలు ''కొత్త చిత్రాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారు?'' అని అడిగితే, ''అక్కడ మన రాష్ట్రంలో ఆకాశానికి అంటుకున్న థియేటర్ల అద్దెల గురించి తలచుకుంటే, భయంకరంగా వుంది ఈ పరిస్థితిలో కొత్త చిత్రాన్ని ఎప్పుడు ప్రారంభించాలో మాకే అయోమయంగా వుంది,'' అన్నారు

''చిన్న తారాగణంతో తక్కువ బడ్జెట్‌లో స్టూడియో ప్రమేయం లేకుండా చిత్రాలు తీయడానికి కొత్త నిర్మాతలు మాత్రం ఎగబడుతూనే వున్నారు వాళ్ళు చిత్రాలను ఎప్పుడు పూర్తి చేస్తారో, ఎలా విడుదల చేస్తారో ఎవరికీ తెలీకుండా వుంది,'' అన్నారు అనుభవజ్ఞుడైన మరో నిర్మాత.★



'ప్రియబాంధవి'లో శారద

మనుషులక పాత్రలు నిర్ణయిస్తే కథలౌనేగాని..జీవితంలో
వాళ్ళు ఆ పాత్రలలో నిలవరు! బొమ్మకూడా పాత్ర ధరిస్తే?



LAKSHMI PUBS

హైదరాబాద్ నోట్‌బుక్

(18వ పేజీ తరువాయి)

త్వం ఈ విషయంలో రెండవది. జూన్ 4 వ తేదీన సచివాలయం సిబ్బందిలో 80 శాతం సకాలానికి హాజరయారు. పని వేళల మార్పు వల్ల పాల సరఫరా రాష్ట్ర మంతటా తెల్లవారు జాముననే జరుగుతుంది. ఆర్. టి. సి. బస్సులు ఆయా ప్రాంతాలలో సూర్యోదయానికే వచ్చాయి. కనక సకాలానికి కార్యాలయాలకు వెళ్లడానికి సౌకర్యం కలిగింది.

ఆర్. టి.సి. సిబ్బంది ఊరేగింపు :

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల సంఘం తమ కోర్కెల సాధన కోసం జూన్ 5 వ తేదీన ముషీరాబాద కార్యాలయం నుండి సచివాలయం వరకు పెద్ద వూరేగింపు జరిపారు. దీనికి సంఘ ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ఆర్.కె. రంగారావు నాయకత్వం వహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుంచి పది వేల మంది ఉద్యోగులు వూరేగింపులో పాల్గొన్నారు. సచివాలయంలో వీరు తమ తొమ్మిది కోర్కెలు తెలిపే విజ్ఞప్తి పత్రాన్ని ముఖ్యమంత్రికి రవాణా మంత్రికి అందజేశారు. ఎనిమిది పాయింట్ 33 శాతం బోనస్సు, ప్రభుత్వోద్యోగులతో సమానంగా కరువుభత్యం, కొన్ని చట్టాల మినహాయింపు, తమ పిల్లలకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు, ఉద్యోగాలకు ప్రొమోషన్ పరీక్షల రద్దు, 50 వేల జనాభా వున్న పట్టణాలలో ఇంట అద్దె అలవేన్సు తమ పిల్లలకు బస్సుసౌకర్యం ఇవి తొమ్మిది కోర్కెలు.


గిరిజన సంక్షేమం :

కేంద్ర హోంశాఖ సహాయమంత్రి శ్రీ ధనిక్ లాల్ మండల్ మే 25వ తేదీన అటవీసంపదఆమ్మకంపై జరిగిన కార్యగోష్ఠికి ప్రారంభోత్సవం జరుపుతూ ఆరవ ప్రణాళికలో గిరిజనాభ్యుదయానికి 3000 కోట్లు కేటాయించామని, దీనివల్ల దేశంలోని నలుగుకోట్ల గిరిజనులలో 75 శాతం మందికి ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఆరవ ప్రణాళికాకాలంలో జరిగే కార్యక్రమాలలో గిరిజన నాయకులు పాల్గొనడం అవసరమని, సమర్థులయిన గిరిజననాయకులను ఈ కార్యక్రమాల నిర్వహణకు ఎంపిక చేయాలని ఆయన అన్నారు. గిరిజన సహకార సంఘాలు అటవీసంపద విక్రయంలోను, ఇతర విషయాలలోను గిరిజనులకు అన్యాయం జరుగకుండా వారు దోపిడికి గురికాకుండా సమర్థంగా పనిచేయాలని ఆయన కోరారు.

ఉవ్రుతి :

ప్రైవేటు ఆల్కహాల్ భట్టీలు మూత పడుతాయట. ఎలాగోయ్ అన్నాడు విచారంతో ఒక మధుసేవకుడు తన మిత్రునితో. నీవేమీ భయపడకు వాటి వాటాదార్లంతా బడా బడా నాయకులు. నాయకులు ప్రజలను ముంచుతారా? అనిసమాధాన పెట్టాడు మిత్రుడు.

తిరుమల రామచంద్ర



శ్రీమతికి శిక్షణ

పి.వి. రమణ

ఇంటగెలిచి రచ్చగెలవమన్న సామెతలోని అంతరార్థం మొన్న మొన్నటి వరకూ శ్రీపతికి అనూహ్యంగానే మిగిలిపోయినా ప్రస్తుతం మాత్రం అన్ని కాలాలను అధిగమించి రాగలంత వేలవేల మెగావాట శక్తిని ఆ సూక్తి ఎంతగా హక్కుభుక్తం చేసికోగలిగిందో తెలిసొచ్చింది. ఈ తెలిసిరావటంలో కొంత కాలయాపన జరగటంతో అటు ఇల్లూ, ఇటు రచ్చా రెండూ వంతులు వేసుకొన్నట్టు శ్రీపతిని వేధించ సాగినై; వెన్నులో క్షణ క్షణమూ పొడవసాగినై. అందరిలానే శ్రీపతి వాళ్ళావిడను అర్ధాంగిగానే భావించాడు. భావించటమే గాదు; ఆయా ధర్మాలను తూచా తప్పక పాటించాడు, సాధింపు లొచ్చినా, సంఘర్షణ లొచ్చినా. మాటా మాటా శ్రుతి మించినా, అడపా దడపా వాళ్ళావిడ అలకపాన్పు లెక్కినా, ఆగడం హద్దులు దాటించినా, శ్రీపతే ముందు దిగివచ్చి, శ్రీకృష్ణుడంత మోతాదులో గాక, తనకు వీలైనంతలో, తన అభిమానాన్ని అడుగు బట్టించుకోకుండా వాళ్ళావిడను సముదాయించటం, సర్దిచెప్పుకోవటం, అలకనుండి, పెడసరం నుండి, పెడముఖం నుండీ ప్రసన్నతకు తరలించుకు రావటం ... ఈ గ్రంథమంతా గతానుగతికంగా శ్రీపతి అనుభవిస్తూ వస్తున్నదే. అయితే ఇది శ్రీపతి చేతకానితనంగా జమకట్టి, వేడుకతోపాటు, వేపకాయంత వెర్రిని గూడా ఆమె మూట కట్టుకోవటంతో అసలు గొడవ ఆరంభమైంది. ఆ గొడవే పెరిగి పెరిగి నిత్యాగ్నిహోత్రంలా ఇంట్లో వాగ్యుద్ధం—;

ఆవిడ అర్ధాంగిగా వుంటే తనకు బాధ లేదుగాని, తనను, తన వ్యక్తిత్వాన్ని, స్వాతంత్ర్యాన్ని సంపూర్ణంగా ఆక్రమించే అఖిలాంగి రూపం దాలిస్తే మాత్రం భరించటం తన వల్ల కాదంటాడు శ్రీపతి. తన అస్తిత్వాన్ని ఒక నదిగా జమగట్టి, ఆమె అంతస్తును సముద్రంలా పెంచుకొన్నదని గూడా శ్రీపతి వాపోతాడు. తనలో ఏదైనా అహం అనే నిప్పు రవ్వ 'ఏదైనా ఎప్పుడైనా చిరు ప్రాణంతో మిగిలి వున్నగాని ఆమె పసిగడితే, కలకంటి కన్నీరనే ఫైరింజన్‌తో దాన్ని నామరూపాలేకుండా చేసిందాకా గూడా ఆమె నిద్రబోదని శ్రీపతి దురపిల్లుతాడు.

కొద్దో గొప్పో శ్రీపతి పేరున్నవాడే. అదింకా పెరగటానికి కలంతో సవ్యసాచిలా నిత్యం పోరాటం సాగిస్తున్నవాడే. సాహిత్యంలోని వివిధ ప్రక్రియల వశీకరణకూ పట్టు వదలని విక్రమార్కుని పద్ధతిలో పరిశ్రమిస్తూ వస్తున్నవాడే. సాహితీ ప్రాకారం చుట్టూ నిరంతరం పరిభ్రమిస్తున్నవాడే.

తన అర్ధాంగి అంతంతమాత్రపు చదువు కారణంగా, తన శక్తి సామర్థ్యాలను, కీర్తిప్రతిష్ఠలను గ్రహించగలిగే సంస్కారాన్ని అలవర్చుకోలేక పోతున్నదని, ఆ చదువుకు మరికొంత పుస్తకజ్ఞానం తోడైతే ఆమెలోనూ మార్పు రాకపోదని, తన మాటనే వేద వాక్యంగా శిరోధార్యం చేసుకోగలదని శ్రీపతి ఆశపడ్డాడు. ఈ ఆలోచనను క్రమమే అమలుపర్చాలని ఆరాటం గూడా చెందాడు. ఒక శలవు దినం నాడు ఆమె

గారు భోంచేసి ప్రశాంతంగా పవళించిన వేళ ఆమె చెంతకు చేరాడు శ్రీపతి. లాలనగా జుట్టు సవరించాడు చూపు వేలితో ఆమె ముక్కుమీద పైనుండి క్రిందకు సున్నితంగా ఓ గీత గీశాడు. కనుబొమ్మలపై అర్ధచంద్రాకారంగా బొటనవ్రేలుతో చెక్కినట్లు చేశాడు.

శ్రీపతి చర్యల్ని వింతగా, విచిత్రంగా గమనిస్తూ వుండి పోయింది అర్ధాంగి తాయారు. శ్రీపతి వివిధ అనునయాలన్నీ ఇంకా సాగుతూనే వున్నాయి, మెల్లగా ఆమె క్రింద పెదవిని రెండు వేళ్ళతో ముడవబోయాడు.

"చాల్లే సంబడం... ఈ వేళప్పుడేమిటీ కొలువు" శ్రీపతి చర్యలు లోలోన పులకరింతలు కల్గిస్తూనే వున్నా పైకి కసిరింది తాయారు. ఆ కసరటంలోని మెతకతనాన్ని, లొంగుబాటు వైఖరిని గ్రహించలేనంతటి పసివాడు కాదు శ్రీపతి. ఈ అభివ్యక్తి ఆ గహాన్ని అర్థం చేసుకోలేనంతటి అనుభవహీనుడు కాదు గాబట్టే, తన లాలింపు చర్యల్ని మరింత అధికం చేశాడు.

"చెప్తూంటే మీక్కాదూ... లబ్బో ఇట్లా పొంగుకొస్తున్నది ముప్పై ప్రేమ, విన్నడూ లేంది..."

ఆలస్యం అమృతం విషం; ఈ లాలింపుల్లోనే, ఈ రసిక పూరడింపుల్లోనే, ఈ పులకరింతల్లోనే ఆమెను బురిడీ కొట్టించి తన అలకను దాసోహం అనిపించుకోవాలి. తన మాటకు కట్టిపడేసుకోవాలి. ఈ ఆలోచనల్లోనే శ్రీపతి లాలింపు చేష్టలు శృతి మించినై. శృంగారాదిరుచుల ప్రేరేపణల హద్దులు దాటబోతున్నై మదుర క్షణాల మజిలీలు చేరువ గాబోతున్నై

"ఊరికే ఊరించి చంపకండి నన్ను.." మొత్తుకుంటూ గునిసింది తాయారు,

"తాయారూ..."

"చెప్పరాదూ..."

"ఇట్లా ఖాళీగా వుండకపోతే నాతో పుస్తక పఠనం చేయరాదూ"

"ఈ వయసులోనా?"

"చదువు ఏ వయసులో నైతేనేం? వాల్మీకి రామాయణం వార్ధక్యంలోనే వ్రాసింది; పోతన భాగవత రచన చేసింది. చదువు చాలింపేముందే; అంతెందుకు? ఆధునికుల్లో అతిరథ రథయుత లందరూ నెరిసిన జుట్టుతోనే కలాలను కదిలించింది. కవితల నభిషేకించింది..."

"అబ్బబ్బబ్బ...... మొదలెట్టిందమ్మా మళ్ళీ..."

"వినుకోకు తాయారూ; నే చెప్పేది నీ మంచికే; అయినా నే చదవమంటున్నది పాఠ్యపుస్తకాలు కాదు; పదిమందీ మెచ్చిన కథలు, నవలలు, కావ్యాలు మాత్రమే."

"చదివి ఏం చేయాలిట?"

"ఏదైనా చేయొచ్చు. వీలైతే నీవూ చిన్నా పెద్దా రచనలు చేయొచ్చు. విసుగూ విరామం లేకుండా ఆ రాసినవన్నీ బండ్లకెత్తించొచ్చు. అప్పుడు నీకెంత విలువ. నీ మాటకెంత గౌరవం. పక్కిళ్ళన్నీ నిన్ను చూట్టానికే పడిగాపులు పడతై. ఏడేడు తరాల పేరుకు నీవు వారసురాలవవుతావు"

"నా వల్లేమవుతుందీ రాయటం?"

"నాలుగు పుస్తకాలు చదివి కలం పట్టుకో; కలం దానంతటదే నడిచి పోతుంది; కాగితాలు నిండిపోతై పత్రికల వారు పోటీలుపడి ప్రచురిస్తారు వాట్ని."


"బాగానే వుందిగాని నాచేత వ్రాయించేదెవరు?"

"నే నున్నాగా."

"ఇల్లాలు విషయంలో అంత తీరికా, ఇంటిపట్టు అంత బాధ్యతా మీకుంటే నాకీ ఏడుపెందుకు? ఇట్లా, ఇల్లాలు పట్టకుండా కవిత్వమంటూ, రచనలంటూ ఈ తిరుగుళ్ళతో ఏం సాధిద్దామని? ఏవరి నుద్ధరిద్దామని?"

తాయారడిగిన ప్రశ్నలకు శ్రీపతి పెద్దగా కలవరం చెందలేదు. ఇది నిత్యం రగులుతున్న గుండమే; ఈ వాగ్యుద్ధ సాము గరిడీలకు శ్రీపతి అలవాటు పడిపోయాడు. అయితే శ్రీపతి తల్లడిల్లిపోయేదీ, తన్నుకులాడిపోయేది ఒక విషయంలోనే, మొగుడనే వాడు మొదలుకొని ప్రతి విషయాన్నీ ఖండన మండన చేసి, హారతి కర్పూరంలా హరీ అనిపించటం తాయారుకు అలవాటైంది. లేదా హాబీ అయింది ఈ బుద్ధి మాంద్యాన్ని, ఆ బుద్ధి జాడ్యాన్ని శుద్ధి చేసే దెట్లా? ఆ శుద్ధి చేసే సాధన సంపత్తిని ఏ విధంగా తను సమకూర్చుకోవాలి.

"తాయారూ... నే చెప్పేది ఓపిగ్గా విను. విజ్ఞానమనేది జీవితాన్ని గమ్యానికి చేర్చే వాహనం. కస్తూరి ముడిచిన కొంగులా బ్రతుకు అన్ని హంగుల్తో గుబాళించటానికి ఈ విజ్ఞానమే సాధనం. పది పుస్తకాలు అధికంగా చదివినందువల్ల పెరటి వాకిలే గాక, విశాల ప్రపంచమే కళ్ళముందు నిలుస్తుంది; అశోకవనాన్ని గూడా నందనవనంగా మార్చే శక్తి దీనివల్ల కల్గుతుంది. జ్ఞాన మధికమైన కొద్దీ జీవితం భగవంతుడిచ్చిన బహుమానంగా దర్శనమిస్తుంది; లేదా జరిమానా విధింపబడ్డట్లు క్రుంగదీస్తుంది. అక్కరలేని దిగులును ప్రోంది



ఆంధ్ర సచిత్ర వారపత్రిక పరిశీలనార్థం పంపే బొమ్మలు, ముఖచిత్ర రచనలు పంపేవారు కూడా వాటితోపాటు తగినన్ని తపాలా బిళ్లలు అంటించిన కవరును జతపరచకపోతే అవి తిప్పి పంపబడవు. -సం.

శ్రీమతికి శిక్షణ

వట్లు కీ వరపెడుతోంది..." శ్రీపతి బోధ సాగుతూనే వుంది.

తాయారులో సహనం నశించింది. ఈ బోధంతా జరిగిన రెవిక మీద మాసినకొంగు కప్పినట్లుగా అనిపించిందామెకు. ముక్కున వేలేసుకొని, కనుపాపలు రెప రెప లాడిస్తూ అన్నది.

" శఠగోపం రోజూ నాకు మీరు పెడుతూనే వున్నారు. పచ్చిపాల మీద మీగడ తీసినట్టు ఉపయోగంలేని ఈ ఉపన్యాసాలు రోజూ చేస్తున్నవే. ఈ బలవంతపు మాఘస్నానాలు నాచేత చేయించటం మాని, ఇహనుండైనా ఈ తిరుగుళ్ళు మాని ఇంటిపట్టున వుండటం నేర్చుకోండి. కాదూ ఈ కవిత్వాలతో లోకానుద్ధరిస్తానంటూ వాళ్ళా వీళ్ళా పంచలు పట్టుకొని వూరేగండి; నన్ను మాత్రం ఈ విషయంలో వత్తిడి చేయొద్దు..." నిక్కచ్చిగా అంది తాయారు,

శ్రీపతి మొదట విస్తుపోయినా, తెప్పరిల్లిన తర్వాత మరింత తెంపు తెచ్చుకొన్నాడు ఇది ఇంట్లోనేగాక, బయట తన ఉనికికి, ఉన్నతికి సంబంధించిన విషయం, తన సాహితీ మిత్ర బృందం ముందు తన బ్రతుకిప్పుడే పల్చబడిపోయింది. ఇప్పుడు శ్రీమతి విసిరిన విసుర్ల దాటితో మనసు మరీ అల్లకల్లోలమైంది. తన మాటల్ని బూడిద పోగుగా ఎంచి, ఆమె మాటల సుడిగాలితో రేగకొట్టినా, తన బోధల్ని అంటువ్యాధిగ ఊహించి అసహ్యించుకొన్నా ఓర్పు వహించాలనుకొన్నాడు. తనూ తెగించి నందువల్ల లాగు తెగటం తప్ప ప్రయోజనంలేదు. ఓపికతోనే కార్యాన్ని సాధించాలనుకొన్నాడు. మూసి వేసుకొన్న శ్రీమతి మనోసింహద్వారాలను తెరిపించాలనుకొన్నాడు. శిలాకుడ్యాలవంటి ఆమె బుద్ధిని అనునయ వాక్యాలతోనే స్పందింపచేయాలనుకొన్నాడు. కారణం? బయట తన బ్రతుకు రాహువు పట్టిన గ్రహణంలా భావించబడుతోంది. సంసార క్షేత్రంలో చిక్కుకున్న వ్యక్తిలా ఊసడించబడుతోంది.

తమ సాహిత్య వ్యాసంగంలో భాగంగా శ్రీపతి అతని మిత్రులూ పరస్పరం చర్చా గోష్ఠులు నిర్వహించుకోవాలనుకొన్నారు. వారం వారం ఒక్కొక్కరి ఇంట్లో ఇవి జరగాలని నిర్ణయించుకొన్నారు.

ఆ నిర్ణయం ప్రకారమే ఒక్క శ్రీపతి ఇంట్లో తప్ప మిత్రులందరి ఇళ్ళల్లో ఈ చర్చావేదికలు సాగుతూనే వున్నై. వారి వారి కవితల్ని, రచనల్ని పరస్పరం విన్పించుకోవటం, మంచీ చెడులను వితర్కించుకోవటం, వీటితోపాటు అర్ధాంగులందించే కాఫీ ఫలహారాలు గూడా వీటితో అంతర్భాగా లవుతూనే వున్నై. తన వంతు ప్రకారం 'ఏనాడూ ఈ చర్చా గోష్ఠుల్ని తనింట్లో నిర్వహింపలేక పోయాడు శ్రీపతి. కాఫీ ఫలహారాల సంగతి దేవుడెరుగు; కవితా వ్యాసంగ చర్చలకే దిక్కులేక పోయింది. కారణం; తాయారు నిక్కచ్చిగా, నిర్మొహమాటంగా చెప్పివేయటమే. "అక్కరకురాని ఈ అవస్థ నేను పడలేను; కాదని ఎవరెవర్నో ఇంటిమీదికి మీరు తరలించుకు రావటం జరిగితే నా పుట్టింటికి నేను పోతాను. మీకు ఇల్లూ ఇల్లాలే కావాలో, ఈ స్నేహితులూ చచ్చుబండలూ కావాలో మీరే తేల్చుకోండి."


శ్రీపతి అనునయించినా, ఆగ్రహించినా ఈ విషయంలో తాయారొక మెట్టైనా దిగిరాలేదు. పైపెచ్చు మరింత మొండికెత్తింది. వచ్చిన మిత్రుల ముందు ఏ అవమానాన్ని ఎదుర్కోవాలో, ఏ అపకీర్తిని నెత్తిన వేసుకోవాలో అని శ్రీపతి సందిగ్ధంలో దగ్ధమైపోయాడు. 'ఏదో ఒకనాడు తనింట్లోనూ సాహితీ గోష్ఠి జరగాలి. లేకుంటే పెళ్ళాన్ని ఒప్పించలేని చచ్చు పీనుగని, ఇంట్లో మాట చెల్లని అప్రయోజకుడని మిత్రులు ఆడిపోసుకుంటారప్పుడే' శ్రీపతి నరాల్ని తోడేస్తున్న వేదన. తాయారూ నాలుగు పుస్తకాలు చదివితే ఆమెకూ సాహిత్యపు విలువ తెలుస్తుందనీ, ఆమె హృదయమూ సాధింపు మొండి నిద్రా మత్తు నుండి విడివడి, వివేకంతో వికసిస్తుందనీ శ్రీపతి ఆశ. బలరాముడు యమునసే దారి మళ్ళించాట్ట; తాను తాయారు మనసు మార్గాన్ని మళ్ళించలేడా?

ఆలోచనల్తో అతలా కుతలమై పోతూ శ్రీమతిపై మరో అస్త్రాన్ని ప్రయోగించాలని చూశాడు శ్రీపతి. తాయారు వంక నిశ్చలంగా చూస్తూ అన్నాడు.

"తాయా-రూ... నేనీ భర్తని. నీ బాగోగులు కోరేవాణ్ణి. ఈ దాంపత్య రథ చక్రంలో ఓ చక్రాన్ని. ఏ చక్రం కుంటుపడినా గమ్యం చేరటం దుర్లభం. అందేత నే చెప్పేది సంయమనంతో ఆలకించు; సదవగాహనతో ఆదరించు. నే నెందుకు నిన్ను వత్తిడి పెడుతున్నానో గ్రహించు ... స్త్రీలు చంద్రమండలానికైనా పోవటానికి సిద్ధపడుతున్న రోజులివి..."

"నాకు గడప దాటే తీరికలేదు గాని చంద్రమండలంట చంద్రమండలం; అక్కడకు పంపించి పీడా వదిలించుకొందామనా ఏమిటి? అమ్మో...అమ్మో..."

శ్రీపతిని చిరుకోపం ఆవహించింది. తాయారు దెప్పిపొడుపుల తాకీ తాకని వెంపదెబ్బలతో ముఖం కందిపోయింది. ఏ కదలికా



లేని స్వచ్ఛమైన జీవితమే తమ దాంపత్యంలో రాసిపెట్టి వుందని లోలోన వాపోయాడు.

సరే తాయారూ; ఇహ నిన్ను వేధించను, బాధించను. నాదొక్కటే ఆశ; నీవు నాలుగు పుస్తకాలు చదివి నీ తెలివి తేటలకు పదును పెట్టుకొంటే నా కావ్య నాటికలో కవితా కన్యవై నిలుస్తావని, నా భావోద్యానంలో పారిజాత తరువులా గుబాళింపులు వెదజల్లుతావని, నా మహితకు, భవితకు వెన్నెల కిరణమై వెలుగుల్నింపుతావని భ్రమ చెందాను. ఇహ ఈ పీకులాట పంచాంగం నీ ముందు విప్పను. నా ఆశలేవీ నీకు చెప్పను. నా పాకులాటేదో నేను పడతాను.”

తాయారు గుండెల్లో శ్రీపతి మాటలు విన్నాక జాలి వూటలా ఉబికింది. శ్రీపతి అవస్థ చూసి అయ్యో అన్పించింది ఆయనకెదురు చెప్పి బాధించటం, వేధించటం నేరమని తాయారు గ్రహించింది. ఆమెలోని స్త్రీత్వం ఆమె మనస్సును కల్లోలపర్చింది.

“నా ముందరే దండకం చదివి, నన్ను ఉబ్బించి అరిచేతులో స్వర్గం చూపిస్తారు.

శ్రీమతికి శిక్షణ

మాటలతో ఊరించి ఆకాశపు అంచులు చూపిస్తారు...” గోముగా అంది తాయారు.

“ఉబ్బించటం కాదు తాయారు; నే చెప్పేది వాస్తవం. నీ సహకారముంటే నా బ్రతుకు దశమినాటి వెన్నెలవుతుంది, మనసే జీవనమధువై కావ్యసుధల్ని నా గీతికల్లో నింపుతుంది”

“గుగ్గిల ధూపం ఇంకా ఎందుకు వేస్తారుగాని, ఆ పుస్తకాలేవో తీసుకురండీ...” నింపాదిగా అంది తాయారు.

శ్రీపతి ఉబ్బిపోయాడు. నెత్తిమీద బరువేదో దిగిపోయినట్లు ఊరడిల్లాడు. తన భావి సౌధానికి పునాదులు పడింగానే వుంటాయని సంబరపడ్డాడు. ప్రేమగా తాయారును దగ్గరకు తీసుకొన్నాడు. గోముగా తలమీద నిమిరాడు.

“నాకు తెలుసు; నా తాయారు మనసు బంగారం. హృదయం సరస మధుర సంగమం. మన జీవిత గుడిలో నేను వలపును; ఆ వలపును పండించే వెలుగువు నీవు...” తాయారును మరింత చేరువగా హత్తుకొన్నాడు శ్రీపతి.

ఆ రోజునుండి కథాసంకలన పుస్తకాలు నవలలు, ఒకటనేమిటి, తనకు నచ్చినవన్నీ తీసుకొచ్చి తాయారు ముందు పెట్టాడు శ్రీపతి. ఇంటి పనితోపాటు, వీటినీ పారాయణం చేసింది తాయారు. వీటిని పరిశీలించిన తాయారులో ఎన్నో సందేహాలు; ఎన్నో సందిగ్ధాలు; మనసునిండా జేరి గడబిడ పెట్టే ఆలోచనలు. “ఇంత కాగితం ఎందుకు వృధా చేస్తున్నారో వీటి కొఱకు” అన్నదే అన్నింటికి మించి ఆమెలో అలుముకుపోయిన వేదన. ఆ వేదనే ఆమె నరనరాల్ని ఆవహించింది. అణువణువునా వ్యాపించింది. అవసరం రాలేదు గబట్టీ, వెసులుబాటు చిక్కలేదు గాబట్టి వీటి విషయమై శ్రీపతితో తనకు తానుగా ఏ వ్యాఖ్యానమూ చేయలేదు; ఏ విమర్శనూ వెళ్ళగక్కలేదు.

శ్రీపతి మాత్రం ఈ లోపు తన మహోద్దేశ్యాన్ని సర్వస్వంగా నెరవేర్చుకోగలిగాడు. రెండు మూడు పర్యాయాలు తనింట్లోనూ సాహితీ మిత్రులతో చర్చాగోష్ఠులను నిర్వహించ గలిగాడు. లాయారూ లోగడలా అడ్డు చెప్పక, పెడముఖం పెట్టక అతిథి మర్యాదల్లోనూ ఏలోటూ లేకుండా సహకరించింది. ఇది శ్రీపతికి మహానందం కల్గించింది; మిత్రుల ముందు ఠీవిగా తలెత్తుకొనే అవకాశాన్ని కల్పించింది.

అయినా లాయారులో ఇటీవలగా ఏర్పడ్డ మౌనం, అలవడ్డ గంభీరం శ్రీపతి గమనించక లేదు. ఈ మౌన గంభీరతలు పుస్తక పఠనం వల్ల ఆమెలో పెరుగుతున్న సాహిత్య జిజ్ఞాసకు చిహ్నంగా, తర్క చింతనకు సంకేతంగ శ్రీపతి భావించాడు. నాలుగైదు రోజులు గడిచినా లాయారు స్తబ్ధత ఇంత గూడా సడల లేదు. మౌనాలు గృహకృత్యాలకది అవరోధం కాకపోయినా, లోగడ వాదించుకొన్నా, వేడించుకొన్నా వాళ్ళిద్దరి మధ్యా పరస్పరం వుండే అనుబంధమేదో కొంత సూక్ష్మంగానైనా దిగజారినట్లు, ప్రశాంత వాతావరణంలో రేఖామాత్రపు అశాంతో ఆవరించినట్లు శ్రీపతిలో సంశయం ఏర్పడకపోలేదు.

మరో రెండ్రోజులు గడిచినై; ఈ స్తబ్ధత గుండెల్ని గుంజి పిసుకుతున్నట్లుగా భావించి శ్రీపతే లాయారును కదిపిచూశాడు. ఫలితంగ ఆమె నుండి వెలికి వచ్చీరాని చిరునవ్వే ఎదురైంది.

"ఆ పుస్తకాలపై నీ ఉద్దేశ్యమేదో చెప్పావుగాదు" అడిగిన శ్రీపతి వైపు చూసింది లాయారు. ఆ చూపులో లోగడ తారట్లాడే చిలిపి తనంగాని, కలివిడి తత్వంగాని లేకపోగా గంభీరంతో నిండిన సునిశిత తీక్షణతను పసిగట్టాడు శ్రీపతి.

"చెప్పటం అవసరమా ?"

"అవసరమనేగదా అడిగింది."

"బాధపడరు గదా !"

"బాధెందుకు ? విమర్శ వివేకాన్ని పెంచుతుంది."

"అయితే ఆ రాతలన్నీ నాకేమిటో వింతగా, విచిత్రంగా వున్నై. ఊహల్లోని ఆదర్శంతప్ప, జీవితాన్ని విశ్లేషించే వాస్తవికత ఇంత గూడా లేదు. అవన్నీ అభూత కల్పనల అల్లికలు తప్ప, హృదయాన్ని కదిలించి, కరిగించి యోచింపచేసే విషయ పరిజ్ఞానం వాటిల్లో శూన్యం" తాపీగ చెప్పింది లాయారు.

"ఊ...కాని"

"ఒక రచనలో గుండెల్లో గుండ్లు దూసుకుపోయి అయిపోయాడనుకొన్న హీరో, హాస్పటల్లో చేరి బ్రతుకుతాడు ఎట్లా బ్రతికాడన్నది డాక్టర్లకే ఆశ్చర్యం వేస్తుంది. మరో రచనలో నిరంతరం కార్లమీద కాలం దొర్లించే కలవారి షోకిల్లారాయుడు, ఉన్నట్లుండి, ఏదో వూహకం వచ్చినట్లు నిరుపేద అమ్మాయిని చూసి ఈమె నా భార్య కావాలనుకుంటాడు. అనుకోవటమే గాదు, తండ్రి నుండి విడిపోయి ఆమె గుడిసెలోన కాలం గడుపుతూ, రిక్షా లాగి పొట్ట నింపుకొంటాడు..."

"అట్లా జరగాలనేగదా ఈ రచనవిచ్చే సందేశం" లాయారు సమాధాన మివ్వకుండా [illegible] ప్రారంభించింది.

"ఉబుసుపోని క్షణాల్లో వెర్రి మొర్రి ప్రేమాయణం మినహా ఈ రచనల్లో వేరే ఏముంది? కాసేపు కన్నీళ్ళు, మరి కాసేపు కౌగిళ్ళు. అవసరం లేని, అర్థంలేని అరకొర శుద్ధ నీతి బోధనలు. ఇవన్నీ అభూత కల్పనలు. ఆలోచనలేని ఆలాపనలు. రూపం లేని చిత్రాలు. నేల విడిచిన సాములు సమాజాన్ని సమగ్రంగా అవగాహన చేసుకోలేని ఈ ఆత్మవంచన రచన లెందుకు? వేళ్ళు లేని ఈ మొక్కలవల్ల ఉపయోగమేముంది? సుష్టుగా భోంచేసి పేదవాడి ఆకల్ని గూర్చి, దయనీయ శోకాన్ని గూర్చి వ్రాసి ప్రయోజన మేముంది? ఆ బడుగు జీవుల జీవన గమనంలో ఈ రచయితలు యదార్థ జీవితంలో ఒక్క అడుగు వేసి సాగ గలరా? ఇది వంచన గాకేమిటి? వేళ్ళులేని ఈ సందేశ మొక్కలు భూమ్మీద నిలవగలుగుతాయా? ఇవి చదవటం కేవలం కాలక్షేపానికే అయితే వీటి అవసరం నాకు లేదు. యదార్థ జీవిత స్పర్శ, అనుభవ పరిశీలన లేని [illegible] డాంబిక రచనలివి. ఆకాశంలో క్షణక్షణమూ రూపాలు మారే మేఘాల్లా వున్న, ఈ కృత్రిమ రంగు రచనలతో నాకు పనిలేదు. ఏవో కల్పిత రోగాలతో కొట్టుకు మిట్టాడులాడే ఈ పుస్తకాల్ని చదివే అవసరం నా కంతకంటే లేదు. ఊహాల అలల మీద ఉండటం నాకు రోత. నా కుటుంబాన్ని నేను చక్కదిద్దుకోవటానికీ, నా బ్రతుకును సాఫల్యం చెందించుకోటానికి నాకున్న శక్తి పాటి విజ్ఞానం నాకు చాలు..."

హృదయంలోని ఉద్రేకాన్ని స్వరంలో అణచిపెట్టి [illegible] శాంతంగా, [illegible]

రోజుకి 3 వేల గ్రంథాలు

సోవియట్ దేశంలో వి. ఐ. లెనిన్ ప్రభుత్వ గ్రంథాలయములోని గ్రంథాలు, పత్రికల సంఖ్య 29 మిలియన్లకు చేరుకుంది. ప్రతిరోజూ ఈ గ్రంథాలయానికి 3 000 కొత్త పుస్తకాలు వచ్చి చేరుతూంటాయి. మొత్తం పైన సోవియట్ యూనియన్‌లో 360,000 ప్రజా గ్రంథాలయాలున్నాయి. వీటిని 200 మిలియన్ల పాఠకులు వినియోగించుకుంటున్నారు.

సోవియట్ యూనియన్‌లో సాగించిన సామాజిక అధ్యయనాలు సోవియట్ కుటుంబాల్లో 97 శాతానికి తమ స్వంత గ్రంథాలయాలున్నాయని, 70 శాతానికి పైగా సోవియట్ ప్రజలు ప్రతి రోజూ కనీసం ఒక్క గంటయినా చదువుకుందుకు వినియోగిస్తారని తెలుపుతున్నాయి. సోవియట్ దేశంలోని సుమారు 200 ప్రచురణాలయాల నుండి ప్రతి నిముషం 33,000 ప్రతులు, ప్రతి దినమూ 5 మిలియనులు, ప్రతి యేటా 1800 మిలియనుల ప్రతులు వెలువడుతున్నాయి.

శాస్త్రీయ కమ్యూనిజం ప్రతిపాదకులు మార్క్స్, ఎంగెల్స్, లెనిన్‌ల రచనలు పెద్ద ఎత్తున సోవియట్ దేశంలో ప్రచురింపబడుతున్నాయి. మార్క్స్, ఎంగెల్సుల రచనలు 83 మిలియన్ల ప్రతులు, లెనిన్ రచనలు 290 మిలియన్ల ప్రతులు ప్రచురింపబడుతున్నాయి. సువిఖ్యాతులయిన రష్యన్, సోవియట్, విదేశీ రచయితల గ్రంథాలు, అలాగే జాతీయ సాహిత్యాలకు చెందిన ప్రతిభావంతులయిన రచయితల గ్రంథాలు పెద్ద యెత్తున ప్రచురింపబడుతున్నాయి.

— [సో వా సం.]

శ్రీమతికి శిక్షణ

రంగా చెప్పింది తాయారు. శ్రీపతికి మరో సారి చెంప పెట్టు పెట్టినట్లైంది. కన్పించని మర్మఘాతాలతో శరీర మాసాంతం కమిలినట్లైంది అకస్మాత్తుగా తనకేదో గూనివచ్చి కుంగిపోతున్నట్లనిపించింది. నలుగురితో నారాయణా అన్నట్లు అతి సాధారణంగా, సంసార పక్షంగా కాలం గడిపే తాయారేనా ఇలా విశ్లేషించిందన్న భావం ప్రబలమై, అంకుశమై తనని వెన్నాడుతున్నట్లనిపించింది. తాయారులో ఏదైతే విరిగిపోవాలని చూశాడో, ఆ శక్తే అనంతమై, అభేద్యమై తన నేత్రాలకేసి నిరుకార్చి సాగింది. ఇహలోకం నుండి ఏదో లోకంలోకి పోతున్నట్లుగా తన్నుకులాడి పోయాడు శ్రీపతి;

"ఇంతకన్నా ఈ రచనల్లో నీ కన్పించిందేమీ లేదా?" నూతిలో నుండి అడిగినట్లు అడిగాడు శ్రీపతి.

"సమాజాన్ని స్పందింపజేసే శక్తి వీటిలో ఏ కోశానా లేదు. పైగా ఆ సమాజాన్ని వర్గ వర్ణాలుగా విడగొట్టటానికే ఉపకరిస్తాయి. అన్నీ స్వప్నాలూ, మాయలూ, సమాజ కల్మష ముఖాచ్ఛాదనను విప్పి చూపేవిగాని, సామాజిక బాధను నిజాయితీగా నిర్మూలించేవిగాని ఇవికావు. చిన్నపిల్లలాడుకునే బొమ్మల కొలువుల్లాంటివె ఈ రచనలు..."


నిక్కచ్చిగా చెప్పింది తాయారు.

శ్రీపతి మౌనంగా వుండిపోయాడు. అంతరంగంలో సముద్ర మథనం. మనసులో గుడ్లగూబల అరుపులు. తాయారు లేచి వంటింటివైపు నడిచింది. భగాలాల్లా తరుముకొస్తున్న ఆలోచనల్ని, అయోమయమనే సీసాలో బంధించి, ఏదో నిర్ధారణ కొచ్చినట్లు వీధిలోకెళ్ళాడు శ్రీపతి

మరో వారం రోజుల తర్వాత యథాలాపంగా వంటింట్లోకివెళ్ళిన శ్రీపతి నెత్తిమీద సమ్మెటపోటు పడ్డట్టు దిమ్మెరబోయాడు; కాళ్ళల్లో సత్తువ నెవరో తోడివేసినట్లు కూలి పడబోయాడు. ఏటినా వున్నట్టుండి మాడిపోయినట్లు తన కళ్ళముందంతా అంధకారం;

ఉద్గ్రంథాల సరసనతోనైనా తాయారు ఆలోచనా సరళి మారుతుందని రెండు రోజుల క్రితం శ్రీపతి తెచ్చి తాయారుకిచ్చిన దట్టమైన బైండుతో అలంకరింపబడ్డ ప్రసిద్ధ నవలలు... ఆ నవలలు... భగభగ లాడుతున్న స్టౌమీద వంట పాత్రలపై మూతలుగా ఉపయోగిస్తున్నది తాయారు సొగలో, ఆవిరితో అవి నాటి రూపాల్ని కోల్పోయి, చీకి, చివికి అసహ్యంగా వికారంగా వున్నై; దీనంగా శ్రీపతి వైపు చూస్తున్నై.

షాకునుండ తేరుకొన్న శ్రీపతి నెత్తి నోరూ కొట్టుకొని 'తాయారూ' అంటూ ఒక్క గావుకేక పెట్టాడు. పెరట్లో వున్న తాయారుకు ఆ కేక విన్పించిందో లేదో మరి !



న్యూఢిల్లీలో తెనుగు కళాజ్యోతి వారి నాల్గవ వార్షికోత్సవ సందర్భంగా జరిగే వేడుకలలో వేసిన "దేవుడా నీకు దిక్కెవరు?" (సౌజన్య రచన)లో ఒక దృశ్యం.

తాజా వార్తలకు, వ్యాఖ్యలకు, కొంగ్రొత్త ప్రత్యేక శీర్షికలకు ఆంధ్రపత్రిక దిన పత్రిక పెట్టింది పేరు...మీరు మీ కాపీ మీ ఊరి ఏజెంటుద్వారాగాని లేదా మానేజరు, గాంధీనగరం, విజయవాడ-3 లేదా మానేజరు, బషీర్‌బాగ్, హైద్రాబాద్-29 కి గాని వ్రాసి పోస్టులో తెప్పించుకొనండి.



ఇల్లరికపుటల్లుడు

మాదిరెడ్డి సులోచన

ఆరోజు కొత్తగా మా ఊరు అంటే మావారు ఉద్యోగం చేస్తున్న ఊరికి వెళ్ళాను. మా అమ్మగార్కి నాకంటే అంతా చిన్నపిల్లలే. ఆమె నావెంట రాలేదు. మా అదృష్టమో దురదృష్టమోగాని మాకు నాయనమ్మ, అమ్మమ్మలాంటి వారు లేరు. బ్రతికి ఉన్నవారల్లా ఇద్దరే. ఒకరు మా మేనత్త, రెండో ఆవిడ పిల్లలు లేని పెద్దమ్మ.

మా మేనత్త వీధిలో కుక్కపిల్ల దొరికినా చాలు తన వైభవం చెబుతూ అన్నం, నీళ్ళు ఒక్కచేయనే చేయదు.

పెద్దమ్మ ఉండంటే ఉరుము ఉరిమి మంగలం మీద పడ్డట్టే, ఏ క్షణంలో ఎవరితో దెబ్బలాడుతుందో అర్థంకాదు.

కష్టమో, నిష్ఠూరమో ఒంటరిగా బయలుదేరాను. అది తాలూకా హెడ్ క్వార్టర్, కాబట్టి మరీ పల్లెటూరు కాదనిపించింది. డాక్టరుగారు, అసిస్టెంట్ కలెక్టరు, లాయరుగారు – మావారు మంచి స్నేహితులు. ఈయన లెక్చరర్, మిగిలినవారు పంతులూ అంటూ సరదాగా పిలిచేవారు.

నాకు వంట సరిగ్గా రాదని, రోజుకో ఎక్స్‌పెరిమెంట్ చేస్తానని లాయర్ లక్ష్మీపతి నాకు సహాయం చెయ్యటానికి సిద్ధపడ్డాడు.

నాకు మొహమాటంగా ఉండేది.

"చెల్లాయ్! నలభీమపాకం అంటే ఎలా ఉంటుందో నా చేతి వంట రుచి చూశాక తెలుస్తుంది" అనేవాడు.

"ఒరేయ్ బకాసురా, చేరావ్..." డాక్టర్ రఘు వెక్కిరించేవాడు.

"ఒరేయ్ లాయరూ! మాకు కాస్త మిగల్చరా." అని కలెక్టర్ మూర్తి అరిచేవాడు. వాళ్ళు ముగ్గురూ రాజకీయాల చర్చిస్తూ, బాడ్మింటన్ ఆడుతూ గడిపేవారు. ఒకోసారి లక్ష్మీపతిగారు వెళ్ళేవారు, దాదాపు లక్ష్మీపతిగారి భోజనము మా ఇంట్లో జరిగేది.

"ఒరేయ్ నాయనా! నీవెదో తినిపోతున్నానని ఏడ్చుకునేవ్, మీ ఆవిడకు వంట నేర్పుతున్నాను." అనేవాడు.

అదేం పాపమోగాని లక్ష్మీపతి గురించి ఎవరికీ మంచి అభిప్రాయం లేదు.

"వంట నేర్పితే నేర్పావుగాని తిండి నేర్పకు. వాసుగాడు దివాళా తీస్తాడు" మూర్తి హెచ్చరించాడు.

లక్ష్మీపతిగారు ప్రక్క ఊర్లో షావుకారుగారింటికి ఇల్లరికపు టల్లుడట. ఇతనికి పిసరంత కూడా గౌరవం లేదంటారు రఘు అవివాహితుడు. అసిస్టెంట్ కలెక్టర్ భార్య కనడానికి వెళ్ళిందట.

లక్ష్మీపతిని చూస్తే వినుగు కోపం కలిగేది. ఎక్కడయినా వంట చెయ్యవలసిందేగాని ప్రాక్టీస్ ఏం చేస్తాడు అనిపించేది.

"లక్ష్మి కాఫీకి రాలేదు" అని మా వారు ఆశ్చర్యపోయేవారు.

"భోజనానికి వస్తారులెండి" అనేదాన్ని. అలాగే వచ్చేవాడు.

"చూడు చెల్లాయ్, మీ వదిన ఏవేవో పచ్చళ్ళు పంపింది ఒంటరిగాడినని. దార్లోనే కొట్టేసారు స్నేహితులు."

"ఎవ్వడా ఆ స్నేహితుడు!" రఘు నవ్వేవాడు.

"మీ వదిన అరిసెలు పంపిందన్నా, తెస్తాను." తెస్తాను దగ్గరే ఆగిపోయేవి ఆ మాటలు.

"అబ్బో మీవదిన..." అంటూ వాళ్లావిడ గురించి రోజూ కబుర్లు చెప్పేవాడు.

"పిసుకు రాకూడదూ వదిన్ని. బోర్ కొడుతుందన్నయ్యా" అన్నాను.

"వెళ్ళినప్పుడల్లా కంటతడి పెట్టుకుని వస్తానని గోల చేస్తుందమ్మా. నేను

సరియైన వసతి కుదిరేవరకు వద న్నాను"
అన్నాడు.

మేం మాట్లాడుతుంటే మూర్తి హెచ్చరించేవాడు.

"ఒరేయ్ నాయనా! నీభార్య ముద్దులు, గుద్దులు అంటూ ఊరించక అమ్మాయిని" అని నవ్వాడు.

"ఒరేయ్ బాబూ! మీ ఆటలు అదుకొండిరా. అమ్మాయి ఏవో వింటుంది కదా అని నాగోడు చెప్పుకుంటు 'ను'' అన్నాడు.

అలా ఓ సంవత్సరం గడిచింది. రఘు వివాహం చేసుకున్నాడు. మూర్తి భార్య కూతుర్ని ఎత్తుకుని నడిచింది. లక్ష్మీపతి గారు ఒంటరిగా మిగిలిపోయారు అప్పుడే నాకు పూర్వం తలనొప్పి ప్రారంభం అయింది డాక్టర్ రఘు ఇచ్చే మాత్రలు అలా వేసుకోగనే ఇలా బయటికి వచ్చేస్తున్నాయి. నాను సెలవు పెట్టి నా దగ్గరే ఉన్నారు.

"మీకు చిట్కా వైద్యాలంటే నమ్మకం లేదేమో బాబూ. ఈ ఒక్కసారి నా మాట వినండి. పెరుగన్నంలో పసరు ఇస్తాడు ఆయుర్వేద వైద్యుడు" అని మా ఇంటి ఓనర్ అన్నారు. ఆ క్షణంలో యెవరేది చెప్పినా గుడ్డిగా ఆచరించే స్థితిలో ఉన్నాము.

"ఏమంటే లక్ష్మీపతిగారూ! మాట్లాడరేం? ఆ సంగయ్యది మీ అత్తగారి ఊరేగా." అన్నాడు.

"అప్పే నాకు నమ్మకం లేదు" అన్నాడు లక్ష్మీపతి తడబడుతూ.

"యెంత ఖర్చయినా పరవాలేదు పిల్చుకురండి" అన్నారేయన.

"అతనొస్తే, అమ్మాయి పక్షి లా తప్పుకుంటుంటే చూస్తానా? ఆ వైద్యుని దగ్గరకే అందరం వెళ్ళాలి" అన్నాడు.

మూడు రోజులు అక్కడ ఉండాలంటే సమస్య; లక్ష్మీపతిగారు కనిపించటనే మానేశారు.

"మీరు వెళతానుంటే మూడు రోజులు ఉండటం ఓసమస్య కాదు. మా మేనకోడలు ఉంది. వాళ్ళింట్లో ఉండండి." అన్నాడు ఇల్లుగలాయన. ఆ బాధ భరించలేక ఆ పల్లెటూరు వెళ్ళాం. ఇల్లుగలాయన మేనకోడలు పెళ్ళికి వెళ్ళిందట. హోటల్ లేదు. వాళ్ళ పొయ్యిమీద అన్నం వండుకుని ఏదో భోజనం అయిందనిపించాం.



బులుసు వేంకట రమణయ్య

ఉన్నత విద్య

విద్యలు అనేక విధాలుగా ఉన్నవి కొన్ని ఉన్నతమైనవి, కొన్ని తక్కువ అయినవి అని అనుకోరాదు. కళాకారునికి తన కళయే గొప్పది. శాస్త్రవేత్త దృష్టిలో కళ తక్కువ ఈ భేదం స్వాభిమానం వల్ల ఏర్పడినదే!

పూర్వం, ఎవరికిష్టమైన విద్యను వారు అభ్యసించేవారు, ఆయా విద్యలలో ఆరితేరిన విద్వాంసులను ఆశ్రయించి ఆయా విద్యలలో కృతార్థులయే వారు. ఆ విద్యలు వారి స్వతంత్ర జీవనానికి ఆధారమయేవి ఇతరులను తల అమ్ముకొని జీవించవలసిన అవసరం లేక పోయేది. వారి వారి సుఖ జీవనం ఆయావిద్యల్లో వారికిగల సామర్థ్యం పైనే ఆధారపడి ఉండేది. ఇతరులపై ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించే అవకాశం ఉండేది.

జనాభాతోపాటు జనుల అవసరాల పెరిగినందున సాంకేతిక, శాస్త్రీయ విద్యా వ్యాప్తి ఎంతో అవసరంగా ఉన్నది. ప్రతి సంవత్సరం కొత్త విద్యాశాలలు స్థాపించబడుతూనే ఉన్నవి. అయినా అర్హులు అయిన విద్యార్థులు అభిలషించే విద్యలకు ద్వారం వారికి అవకాశం కలిగడం లేదు.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా యువకుల్లో స్వతంత్ర జీవనానికి ఉత్సాహం కలగడం లేదు. అన్ని శాఖలలోనూ ఉద్యోగాపేక్షయే కానవస్తున్నది. డాక్టర్ పరీక్షల్లోనూ, ఇంజనీరింగ్ పరీక్షల్లోనూ బాగా నెగ్గిన వారు నానా ఉద్యోగం దొరికితే చాలననే స్థితిలోనే ఉన్నారు. వారిలోనూ నిరుద్యోగ సమస్య ఏర్పడి ఉన్నది. చదువుకోసమే ఎన్నోవేలు పెట్టుబడి పెట్టిన వీరు స్వయం ఉపాధి కోసం పెట్టుబడి పెట్టి సంస్థల ప్రారంభించడం సాధ్యం కాని పని.

ఈ ఇంజనీరింగు, వైద్యకళాశాలల్లో ప్రవేశం దొరకడమే దుర్లభం; దానికి పలుకుబడి ముఖ్యం కాని అర్హత ముఖ్యం కాదు. యోగ్యాయోగ్యాలతో నిమిత్తం లేదు కుతంత్రాల ప్రాతిపదిక పైనో, సిఫార్సులపైనో సీటులో ప్రవేశం లభించడం సులభం! యోగ్యతననుసరించే ఆయా విద్యాశాలల్లో ప్రవేశం ఇవ్వడం ధర్మం.

మన జీవనానికి ఆహారాదులు ఎంత అవసరమో విద్యకూడా అంతే అవసరం. అంతకంటే ఎక్కువ అవసరంకూడా, మానవులందరికీ అన్నీ సదస్సా జాతి మత వివక్షత లేకుండా ఎలా లభ్యమౌతాయో, విద్యార్థులకు వారికిష్టమైన విద్యలుకూడా లభించే పద్ధతి ఏర్పడితే సరియైన ఉన్నత విద్యాభివృద్ధికి అవకాశం ఏర్పడుతుంది ఇష్టం లేకపోయా నిర్బంధం మీద నేర్చుకొనే విద్య అభివృద్ధికి దోహదం కాదు.

ఇల్లరికపు టల్లుడు

మూడు రోజులు అతను మందు ఇవ్వగానే చేత్తో తీసివేసినట్లు పోయింది నొప్పి. నాకెంత హాయిగా, రిలీఫ్‌గా ఉందో. రెండు నెలల తరువాత నాల్గు గంటలు నిదుర పోయాను.

"లే శాంతీ! ఇక్కడేదో లింగం ఉందట. ఒకసారి దర్శనం చేసుకువద్దాం." మావారు లేపారు. లేచి తయారయ్యాను.

"తల నొప్పి తగ్గిందిగాని ఆకలి దంచేస్తుందండీ. కాసిన్ని బియ్యం వడేసి పోదాం" అన్నాను.

"మరిచేపోయాను శాంతీ. లక్ష్మిపతి కనిపించాడు. వాడికేదో అర్జంటు పని తగిలి వచ్చాడట. సాయంత్రం వాళ్ళింటికి భోజనానికి పిలిచాడు." అన్నారు. నిజంగా నాకు పెద్ద భారం దింపినట్లు అయింది. కర్రలతో వంట చేయటం అంటే అలవాటు లేనందువల్ల కళ్ళు మండుతున్నాయి. ఈ పూట గండం గడిస్తే, అయిదు గంటల బస్సుకు వెళ్ళి పోవచ్చు అనుకున్నాను.

గుడికి వెళ్ళి, ఆ ప్రక్కనే ఉన్న లక్ష్మిపతిగారి అత్తగారింటి అడ్రసు వెతుకుతూ వెళ్ళాం.

"అదే వీరయ్యగారి పెద్దమ్మాయి భర్త గురించే అడుగుతున్నారు." అన్నాడు ఆసామి. ఆ ఊర్లో లక్ష్మిపతిగార్కి స్వంత పేరు లేదు. వీరయ్యగారి పెద్దమ్మాయి భర్తగానే తెలుసు.

'వీళంతా నవ్వుకున్నంత అట్టడుగున లేదు పరిస్థితి పెద్ద బంగళా, ఇంటి ముందు తోట, అందం ఉంది. పల్లెల్లో కూడా అంతమంచి ఇళ్ళున్నాయంటే నమ్మ శక్యం కాదు. లక్ష్మిపతి కంగారుగా వచ్చాడు. "వచ్చారా!...నేను చెప్పకుండా వచ్చానని అలక సాగిస్తారనుకున్నాను." అన్నాడు

"మీ మీద కోపం ఏమిటన్నయ్యా" అన్నాను.

"ఊఁ.. అవును తల నొప్పి యెలా ఉంది?' అని అడిగాడు. అతని ముఖం యెందుకో అప్రసన్నంగా ఉంది.

"తగ్గిందన్నయ్యా."


"తగ్గిందా. పెరటి చెట్టు మందుకు రాదని అతడిని ఈ ఊర్లో యెవరూ పట్టించుకోరు రండి." అతను ఆహ్వానించాడు. అతని వెంట లోపలికి వెళ్ళాం పెద్ద హాలు. దాంట్లో పాతకాలం ఫర్నీచర్, ఒక వైపు పెద్ద దివాన్ ఉంది. దానిపై ఓ వ్యక్తి కూర్చుని పైప్ పీలుస్తున్నాడు

'వీళ్ళెక్కడి వాళ్ళు బట్టుకొచ్చావ్?" కంఠములో గాజు పెంకులు గల, గల మన్నాయి.

"నా స్నేహితుడు, అతని భార్య మామయ్యా" అన్నాడు అతి వినయంగా. అతను తల పంకించాడు.

మేం హాలుదాటుతుండగా అన్న మాటలు చెవుల్లో పడ్డాయి.

"మింగమెతుకు లేదు, మీసాలకు సంపంగి నూనే అన్నట్లుంది. తనకే టికానా లేదు. దోస్తులు, దొమ్మరిసాన్లు..."



అలాగే వెనుతిరిగి వచ్చేద్దాం అని పించింది. కాని సహనం తెచ్చుకున్నాను.

సన్న కారిడార్ దాటి మరో హాల్లోకి అడుగు పెట్టాము. ముగ్గురమ్మాయిలు కూర్చుని పేకాడుకుంటున్నారు. మమ్మల్ని వింత జంతువులా చూస్తున్నారు. నాకు వాళ్ళ చూపులు వాడి ముళ్ళలా గుచ్చు కుంటున్నాయి. వాళ్ళను దాటి లోపలికి వెళ్ళాం. ప్రక్కనే లక్ష్మీపతిగారి గది ఉంది. మేము గదిలో అడుగు పెట్టాం. మా వెనుక నిండు కుండ బద్దలైనట్టు నవ్వులు వినిపించాయి.

"కూర్చోనమ్మా... కూర్చోండి" అని బయటికి వెళ్ళాడు.

అక్కడ పందిరి మంచం, డ్రెస్సింగ్ టేబుల్ దగ్గర స్టూల్ తప్ప మరేం లేదు. నేను స్టూల్ లాక్కుని కూర్చున్నాను. ఆయన మంచం వారగా కూర్చున్నారు. గదిలోని వస్తువులు, వాళ ఐశ్వర్యం తెలుపు తున్నాయి. మేం ఇద్దరం దిక్కులు చూస్తూ కూర్చున్నాము.

"వీరే శ్రీదేవి..." లక్ష్మీపతి ముఖం నిండా నవ్వు పులుముకుని వచ్చాడు. అతని వెనుకే అమెరికన్ జార్జెట్ చీరలో, వంటినిండా నగలతో సర్కస్ [illegible]ధీయురా లన్నట్టు వచ్చింది.

"నమస్తే!" అన్నారు లేచి నిలబడి.

ఆమె దృష్టి నాపై పడింది. తీక్షణంగా చూసింది యెందుకో అర్థంకాలేదు. లక్ష్మీపతి ముఖం వెల, వెల బోతుంది.

"ఏమండీ!! మీకు ఉద్యోగం లేదుగాని, బుర్ర కూడా లేదా? అందరిని పడక గదిలో మంచంపై కూర్చో బెడతారా?" మా వారు చివ్వున లేచారు.

"నమస్తే! మీరు కూర్చోండి. మా వారికి అసలు పద్ధతులు చెబుతున్నాను. రండి." అన్నది. ఆమె వెంట వెళ్ళాం. ప్రక్కనేఉన్న కొట్టుగదిలో నాల్గు పాత కుర్చీలున్నాయి. అక్కడ కూర్చోబెట్టింది.

"చెప్పండి ఏం తీసుకుంటారు? కాఫీ టీయా?" అన్నది దర్పంగా.

"భోజనము సమయమవుతుంది. టీ, కాఫీలు యెందుకు?" అన్నారు మావారు.

"మీకన్నా, కాఫీ, భోజనము సమయం తెలుసు, మావారికేం తెలియదు పాచి ముఖాన ఫలహారం పెట్టినా తింటారు." అన్నది నవ్వుతూ.

"బెడ్‌కాఫీ రాగానే మా ఆవిడకు కోపంగా..." లక్ష్మీపతి నవ్వాడు.

"నేను కూర్చుంటాను. మీరు వెళ్ళి రండి. మగాళ్ళబంతి లేస్తున్నది మళీ మీకు ప్రత్యేకంగ వడ్డిస్తారా.?" అన్నది శ్రీదేవి.

లక్ష్మీపతి యెవరో తరుముతున్నట్టు వెళ్ళిపోయాడు. వెళ్ళి ఏర్పాట్లు చూసి మావార్ని పిలుస్తాడేమో అనుకున్నాను.

"మాకు యెప్పుడూ వచ్చేపోయేవారే నండి. మా ఇంటివారి ఖర్చు కంటే బయటివారి ఖర్చే యెక్కువ."

"మేం ముగురం అక్కాచెల్లెలం. మగపిల్లలు లేరు. పెద్దల్లుడు ఇంట్లో ఉంటే తనకేమయినా పరవాలేదని నాన్నగారి అభిప్రాయం ఆయన ఈ దేశంలో పుట్టి పెరిగిన మనిషి కాదనుకోండి."

"మాకు పుట్టగానే బంగారు తొడుగు కొన్నారు." ఇలా తనవారి గొప్పలు, తనవి చెబుతుండగానే అరగంట గడిచింది. ఆవిడలో మరో సుగుణం ఉంది. అసలు యెవ్వరినీ మాట్లాడనివ్వదు. ఆమె రేడియో అయితే మేం శ్రోతలమయ్యాం.

నేనున్నానంటూ ఆకలి గుర్తు చేసింది.

మా వారిని లేవమన్నట్టు చూశాను. ఆయన శ్రద్ధగా ఆవిడ చెప్పే ఆస్తి వివరాలు వింటున్నారు.

బ్రేవ్ మంటూ వచ్చాడు లక్ష్మీపతి.

శ్రీదేవి లేచింది.

"మీరు కూర్చోండి. నేను అన్నం తిని, బొట్టుతెస్తాను." ఆవిడ వెళ్ళిపోయింది.

నాకప్పుడు మావారిపై అనుమానంవచ్చింది. ఈ పెద్దమనిషి అసలు సరిగ్గా విన్నాడా! అతను భోజనానికి పిలిస్తే, మమ్మల్ని అక్కడ కూర్చోబెడతాడా! మా ఇంట్లో గల్లు గల మాట్లాడే మనిషి. మాటలు రానట్టుండి పోయాడేం?


లోపల్నుంచి గంటకు ఆవిడ కుంకం భరిణ, వక్కలతో వచ్చింది. "ఈ సారి వచ్చినప్పుడు, వచ్చిచెప్పి భోజనానికి రండి." అని ఆహ్వానించింది. ఒక్కసారి ఫూల్ని అయింది చాలదా? తల్లీ అనుకున్నాను. కడుపులో తిప్పుతుంది మెల్లగా లేచాను. వస్తాం అని చెప్పి బయటపడ్డాం. వారికు కనిపించనంత దూరం రాగానే మా వారిని నిలదీసాను.

"నిజంగా అతను పిలిచాడు!"

"ఛ. పిలువంది పిలిచాడని యెలా చెబుతారు?" అన్నానాయన "నాకు కళ్ళు తిరుగుతున్నాయి. మళీ తలనొప్పివస్తుంది" అన్నారు. అదో పల్లెటూరు. అక్కడ హోటల్లు వున్నట్టు తోచదు.

మావారు సీరియస్‌గా ఆలోచించారు. మళీ నాకు తల నొప్పి వస్తే ఆయనకు తలనొప్పి.

తిన్నగా బస్ స్టాండ్‌కు వెళ్ళాము. మిరపకాయ బజ్జీలు, టీ మాత్రమే ఉన్నాయి. ఇద్దరం టీ తాగాము. ఇంటికి వచ్చాం. నాకు ఆకలి మండి పోతుంది అప్పుడు వంటింట్లోకి వెడితే ఇంటావిడ ఏమను కుంటాడో! ఆలోచిస్తూ ఇల్లు చేరాం. ఆయన తలుపు తీసి తన గదిలోకి వెళ్ళి



ఇల్లరికపు టల్లుడు

పోయాడు. ఆయన తన బంధువులింట్లో భోజనం చేస్తున్నారట.

నేను పిడక తుంచి పొయ్యిలో వేసాను. రాజుకుంటుంది పొయ్యి. "ఈ ఒక్క పూటకు కళ్ళు మూసుకుంటే తెల్లారి పోతుంది శాంతీ!"

"ముక్కు మూసుకుంటే ఏ సమస్య ఉండదు." అన్నాను కోపంగా.

వారేం మాట్లాడలేదు. బియ్యం కడిగి పొయ్యిమీద పెట్టాను. పప్పు డి అయి పోయింది. ఉడుకుతున్న అన్నంలో ఉప్పు, కారం, పసుపు, మిగిలిన నూనె, ఉల్లి పాయలు పడవేసాను. ఉండిపోయిన కరివే పాకు రెమ్మలు కనిపించాయి. అవి వదేశాను. అన్నం ఉడికేవరకు అశాంతిగా, వారి ప్రవర్తన ఆలోచిస్తూ కూర్చున్నాను. మా వారు ఓ కునుకు తీసారు. అ ఉడికీ, ఉడకని అన్నం ప్లేటుల్లో పడవేసుకుని, ఆవురావురు మంటూ తింటుంటే 'ఆకలి రుచి యెరుగదు' అన్న సామెత గుర్తుకు వచ్చింది. "కళ్ళు మూసుకుంటే కామే దిగా" అన్నాను కవ్వింపుగా.

"పిడి కడుపు మండిపోనూ!" అని ప్రేమితుని తిట్టారు. "సిధన మనల్ని అక్కడి కూర్చోబెట్టి వెళ్ళి, దని, ప్రేమ మనటానికి సిగ్గైనా లేకపోయిందా" అన్నారు.

"నాకింకా డౌటే అతను మనల్ని పిలిచాడా!"

మా వారికి కోపం వచ్చింది. ఆ కోపం నా పైన చూపలేక ధప్పుమని గ్లాసు క్రింద పడవేసారు.

"నేను అంత అబద్ధాలకోరుగా కని పిస్తున్నానా" అని, నేను మాట్లాడలేదు. తాడు తెగేవరకు లాగొద్దని.

మా ఊరొచ్చాను. తలనొప్పి తగ్గింది. వారంరోజులు గడిచినా లక్ష్మీపతిజాడ కనిపించలేదు. మా వారితో అంటే 'వాడి పేరెత్తకు.' అని కసురుకున్నారు.

ఓ రోజు మధ్యాహ్ను పీక్కుపోయిన ముఖంతో వచ్చాడు లక్ష్మీపతి. అతన్ని చూడ గానే ఉవ్వెత్తున కోపం వచ్చింది. వెంటనే తమాయించుకున్నాను. ఛీ...ఛీ.. మనను యెవరికయినా ఏదయినా పెడితే తిరిగి తి స్తారా అనుకున్నాను. అతనికి మామూ లుగా కాఫీ, టిఫిన్ పెట్టాను. అతను కళ్ళు తుడుచుకున్నాడు.

"శాంతీ! నన్ను క్షమించమ్మా" అన్నాడు.

నేను మాట్లాడలేదు

"ఊహూఁ! తల్లి తండ్రులకు భారమైన కొడుకునమ్మా. వాళ్ళు చదువు చెప్పించలేక ఇల్లరికం పంపారు. వివాహమయితే వీరయ్య అల్లుడిని అయ్యానో అనాడే నేను చచ్చి పోయాను. ఆయన, ఆయన కూతురు ఏది చెబితే అది చేస్తున్నాను. వాళ్ళ దృష్టిలో వాళ్ళు తప్ప ఈ ప్రపంచములో యెవరూ మనుషులు కారు. అందరూ వాళ్ళింటికి తినడానికే వస్తారు ముఖ్యంగా నా కోసం వచ్చేవాళ్ళు..." అన్నాడు బాధగా.

"మీ సంపాదన మీరు సంపాదించు కుంటే ఈ బాధ ఉండదుగా"

"ఇన్నాళ్ళు నన్ను పుచ్చలా తబలా ఇటు కొడితే అటు, అటు కొడితే ఇటు అన్నట్టుంది. 'లా' చదవ మన్నారు చదివాను. ప్రాక్టీసు వద్దు వ్యవసాయం చూడమంటారు. ఆ ఊర్లో ఉంటే ఊపి రాడదు. ఒక్కరికీ నేనంటే గౌరవం లేదు" అన్నాడు ఆవేశంగా.

"ఆ విషయాలు తెలిసి మీరు మమ్మల్ని యెందుకు పిలిచారు?"


"క్షమించమ్మా! నా స్వంత వాళ్ళకు చెప్పుకోని బాధ నీతో చెబుతున్నాను. ఇన్ని సార్లు ఇక్కడ తిన్నాను నిజానికి, మీరు నా ఇంట్లో ఉండాలి శ్రీదేవిని అంగీకరింప చేయాలని యెంతో ప్రయత్నించాను. వల్ల కాదంది. ఆ రోజు వాను కలిస్తే భోజనానికి పిలిచాను వాను స్వభావం నాకు బాగా తెలుసు. వాడు అలా పిలిస్తే రాడు. రాడన్న నమ్మకంతో పిలిచాను" అతను తల దించు కున్నాడు. నా కోపం పోయింది. జాలి వేసింది.

నిజమే ఆయన సాధారణంగా బయటికి వెళ్ళటం అంగీకరించరు. పెళ్ళి, పేరంటా లకు వెడితే ఇంటికివచ్చి భోజనం చేస్తారు. 'నే నెక్కడ ఒక్క పూట సుఖపడిపోతానో అని ఏడ్పు!' అని కవ్విస్తుంటాను. ఆ రోజు అనారోగ్యరీత్యా ఆయన అభిమానం చంపు కున్నారేమో.

"శాంతి! రోజూ బాధపడని రోజు లేదు..." అన్నాడు కళ్ళు తుడుచుకుని.

"నాకు తెలిసినంత వరకు సంపాదన లేని వారే చులకనగా చూడబడతారన్నయ్యా."

"అవునమ్మా. వాళ్ళకు నచ్చిన ఉద్యోగం నాకు దొరకదు. అందుకే వచ్చేసాను. బి. డి. ఓ. గారి దగ్గర చిన్న ఉద్యోగం దొరికింది. చేసుకుంటాను. అది మా వీరయ్యగారికి తెలిస్తే వీరంగం వేయు డవు తాడు. ఐ డోంట్ కేర్..." అతన్ని చూసి బాధ పడటం తప్ప ఏం చేయలేం. 'పాపం ఇల్లరికపు టల్లుడు!' అనుకున్నాను. ఆ చిన్న ఉద్యోగం చేస్తూ వ్యక్తిగా నిలబడాలని కోరుకున్నాను. మా వారికి మంచి వార్త చెప్పాలని యెదురు చూస్తూ కూర్చున్నాను.



6 7 1979 శుక్రవారం మొదలు
12 7-1979 గురువారం వరకు

మేషం:- ప్రయోజనం గల పరిచయాలు హితులవల్ల కలిగి పనులు మీకు లాభదాయకంగా సుముఖంగా నెరవేరుతాయి. ఆదాయంలో అభివృద్ధి స్తోమతు కలుగుతుంది. వారం మధ్యలో మరీ హడావుడిగా కార్యక్రమాలుంటాయి. అన్ని వ్యవహారాల్లో అభివృద్ధి. స్త్రీలకు :— ఇంట శుభకార్యాలోచనలు, ఆ పనులందు నిమగ్నత సంభవం.

వృషభం : సులువుగా పనులు నెరవేరుతాయి. ఇదొక అదృష్ట కరమైన వారమని, వారఫలం లాభదాయకమని గ్రహిస్తారు. నూతనమిత్రులు చేరటం పాతన పరిచయాల వలన సాధించుకోగలరు. అన్ని పనుల నిగ్రహస్థితి సూచిస్తుంది. రాజకీయ సాంఘిక వ్యవహారాల్లో ఈ రాశి వారికి విజయం. స్త్రీలకు :— అన్ని రంగాల్లో అభివృద్ధి. జారిపోయిన ధనం ఇప్పట్లో చేతికందే మార్గం లేదు. ఒకవిధంగా శ్రమకరం.

మిధునం:- ఆరోగ్య విషయంలో గ్రహచారం వల్ల జాగ్రత్త వహించటం ఎంతైనా మంచిది. వృత్తిలో ఏవిధంగా తృప్తి కలుగుతుందని కూడా చెప్పడానికి వీలులేదు. ముఖ్యమైన వ్యక్తులను కలిసి కొనే ప్రయత్నం ఉంటుంది గాని లాభదాయకంగాదు. వారాంతంలో ఇబ్బంది కలుగుతుంది. స్త్రీలకు :— దైవకార్యాలు నెరవేరటం వలన సొంత పరివారంలో లాభదాయకంగా ఉంటుంది వారఫలం.

కర్కాటకం:— సాహసికంగా కొన్ని వ్యవహారాల్లో మీరు పంచకిస్తారు.. అన్నిటికీ ఆరోగ్య వ్యవహారంలో హెచ్చరిక ప్రశాంతతను చేకూర్చే వారం. కారం చివరిరోజులలో చేసే ప్రయత్నాలు ఏమాత్రం ఫలితానికిరావు. ఆదాయం సామాన్యం. అనుకూలంగా వ్యవహారాలు జరుగవు. స్త్రీలకు :— ఉద్యోగాభివృద్ధి, ఆర్థికలాభం, అప్రయత్న ధనలాభం చేకూర్చే వారం.

వారఫలం

సింహం:- అగ్నిరాశిని రాహువుల యుతి, ఇంకా కొంతకాలం పోదగాని అన్ని వ్యవహారాలు సుముఖంగా జరుగవు. కార్యానుకూలతకు గల గ్రహానుకూలత లేదు. ఆలోచనలకు లోటులేదు గని, ఫలించే మార్గంలేదు. దైవకార్యానుకూలత కలదు. స్త్రీలకు :—ఆరోగ్యం బాగుండదు. గ్రహబలం అవసరం— ఆదాయం సామాన్యం.

కన్య:- శ్రమకుతగిన ఫలితం, మిత్రసహాయ సంపద సహకారంతో మిత్రవర్గంలో గౌరవ సంపద సమకూడివస్తుంది. భూసంబంధమైనదో, పాత బాకీవసూలు కావటమో సంభవం. ఆదాయం సాధారణంగా వచ్చే మార్గంలో ఏ విధంగా లోపంలేదు. గృహ వ్యవహారాల్లో ఏమాత్రం ఒడిదుడుకులుండవు. స్త్రీలకు :— ఆరోగ్యంలో గాని, ధనసంపాదనా మార్గంలోగాని లోపం కానరాదు.

తుల:— వృత్తిలో ఆదాయం అభివృద్ధి. కొందరి విషయంలో ప్రమోషన్ ఆశించవచ్చు. మరికొందరు ఆశించినట్లు వేరొక స్థలానికి మార్పుకోవటం కూడ సంభవం. రాజస్థానంలోని గురువు పెద్దగా సహాయం చేయకపోయినా, నష్టం మాత్రం సంభవం. స్త్రీలకు :— క్రొత్త అవకాశాలు భూసంబంధమైన లాభం సంభవం.

వృశ్చికం:- మంచిగా అన్ని రంగాల్లో, అంటే ఆర్థిక సాంఘిక సామాజిక వైజ్ఞానికరంగాల్లో ఈ వారం వారికి సర్వవిధాలా అనుకూలం. తలచిన వ్యవహారాలు వారాంతంలో తలచినట్లు జరుగుటకు అభ్యంతరంలేదు. ధాన్య వ్యాపారులకు లాభదాయకం. స్త్రీలకు :— ఆరోగ్యం, సుఖసంపదలు, విస్తరణ కార్యకలాపానుకూలత గలదు.

ధనుస్సు:— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు చేతికందుతుంది. అనేక పనులకు అక్కరకు వస్తుంది. వార ప్రారంభంలో లాభం వచ్చే మార్గాలు కనిపిస్తుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. తద్వారా ద్రవ్యాదాయం ఉంటుంది. స్త్రీలకు :— సంతాన విషయంలో ప్రోత్సాహకరం కనిపించటంతో సంతోషం ఉంటుంది.

మకరం:— స్థిరాస్థి వ్యవహారాలు అప్రయత్నంగా రాబడి సంపాదించటంలో సుఖసంతోషాలనుపొందుతారు. ఆశించిన కార్యాలనుకూలత కలదు. వారగోచారంఫల ప్రదాయకం. ద్రవ్యాదాయమున్నది. ప్రయత్నించి చూడండి, మంచిరోజులని గ్రహిస్తారు. స్త్రీలకు:— కళావిద్యా విజ్ఞాన ప్రతిభా రంగానుభవం గల వారికి సర్వానుకూలం.

కుంభం: ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. అవుషధ సేవ కూడ అవసరమవుతుంది. భూసంబంధ లాభం ఉంటుంది. కళారంగంలో సుముఖత కల్గుతుంది. ప్రయోజనంగల పరిచయాలుంటాయి. వారం ఆఖరులో కార్యక్రమాలు బాగుంటాయి. స్త్రీలకు:— కుటుంబ విషయాల్లో శ్రమ కలుగుతుంది.

మీనం:- కొన్ని పనుల్లో లాభం ఆశించి కార్యక్రమంలో దిగినారుగదా! ఏం ప్రయోజనం కలిగింది? కార్యక్రమం సాగినా జరుగలేదన్న, ఉద్యోగాభివృద్ధి ఆశించారా? ఇంకా కొంత కాలం పడుతుంది. స్త్రీలకు — నూతనావకాశాలాశించిన వారికి, అంత సుముఖంగా ఉండదు. ఆదాయం సామాన్యం. ఆరోగ్యం అంతే!

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి

ఉత్తరాలు

(5వ పేజీ తరువాయి)

22.6.79 వ తేదీ ఆంధ్రసచిత్రవారపత్రిక కృష్ణంరాజు ముఖచిత్రం గెటప్ చాలా బాగుంది. సీరియల్స్ శ్రీమతి మాధవపెద్ది పుణ్యశీలా ప్రసాద్ గారి రాగరేఖలు సహజంగా ఉంది. ఊహించని మలుపులు తిరుగుతూ, ఆసక్తిగా సాగిపోతుంటే గ్యావులగారి ఇది ఒక పాంథశాల మాహజగత్తులో విహరింప జేస్తూ, మా మనస్సులను అలరిస్తూంది. ఈ సంచికలో ప్రచురించిన కథలన్నీ ఆణిముత్యాల్లా ఉన్నాయి. ఈసారి ఎక్కువ కార్టూన్లు ప్రచురించారు. అన్నీ మమ్మల్ని కడుపుబ్బ నవ్వించాయి.

—కె. జి. సరళకుమారి, కె.జి. హేమలత, వెంకటలక్ష్మి మన్మథ పట్నాయక్. (కుప్పం)

* * *

22—6—79 నాటి ఆంధ్రసచిత్రవారపత్రికలో అభిమాన నటుడు కృష్ణంరాజు ముఖచిత్రంతో ముమ్మిడివరంలో ఆనంద పరచినది.

రాగరేఖలు సీరియల్ ఈవారం కొత్తమలుపు తిరిగింది. అరుణ్ అర్చనను కాదని శిల్పను వివాహమాడాలని ఆమె దగ్గర చెప్పడం, శిల్ప తన అభిప్రాయాన్ని తెలుపుటకు తడబడటము చాలా ఇంటరెస్టింగా ఉంది.

కథలను ఎక్కువగా ప్రచురించుచున్నారు. చాలా సంతోషముగా ఉన్నది.

శ్రీలత, కన్నకీల, వై. చంద్రశేఖరన్, ఏ. వసంతకుమారి. (గిరింపేట)

దేశదేశాల తెలుగువారి అనుభవాలు

22.6.79వ తేదీన ఆంధ్రసచిత్ర వారపత్రిక ముఖచిత్రం చాలా కనువిందు కనుగా, అత్యంత ఆకర్షణీయంగా కడురమ్యంగా నటుడు, ముఖ నిర్మాత, అరడుగు భారీవిగ్రహ పుష్టి కృష్ణంరాజు గారి ముఖచిత్రము మాకు మీకు మీ పత్రికకు చాలా ఆకర్షణీయంగా కనులపండుగ చేయుచున్నది. మీరు ఈ పత్రికలో ప్రచురించిన దేశదేశాల తెలుగు వారి అనుభవాలు అన్న శీర్షికపై 'ఇరాన్ దేశంలో' ఉండు మన భారతదేశం యొక్క డాక్టర్ నరేంద్ర దత్తు దంపతుల అనుభవములు మాకు చాలా బాగా నచ్చాయి. ఎలాగైనా దేశంలోని వారు విదేశాల లోని తెలుగువారి అనుభవాలు, మనకు బాగా తెలుస్తాయని మా కుటుంబం ఆశించుచున్నాము.

రవీంద్రనాద్, రవీంద్రభారతి (అనంతపురం)

డాక్టరు సలహాలు

వి. ఆర్. — సిన్నూరు

నాకు పాస్‌కి మామూలుగా కాకుండా రోజుకి15 సార్లయినా వస్తుంది. రాత్రి భోజనమయినతర్వాత 5 నిముషముల కొకమారు వస్తుంది. రంగు తెల్లగానే ఉంటుంది. పాస్‌కి పోయేటప్పుడు కొంచము ఎక్కువగా ఉగ్గబెట్టవలసి ఉంటుంది. ఇలామూడు నెలల నుండి ఉంటున్నది. దీనికి ఏమి చెయ్యాలి?

పలుమార్లు మూత్ర విసర్జన జరగటానికి— అందులోనూ మూత్ర విసర్జనా సమయంలో శ్రమ పడవలసి రావటం అనే అంశం వుండటంవల్ల కారణం సులువుగా గ్రహించవచ్చును.

మూత్ర విసర్జనా ద్వారంలో మార్గావరోధం ఏర్పడినా, మూత్రాశయపు గోడలలోని కండరాలకి వెళ్ళే నరాలు సరిగా పనిచేయకపోవటంవల్ల మూత్రాశయం పూర్తిగా మూత్రాన్ని వెలువరించలేకపోయినా ఇలా జరుగుతుంది. ఎందుకంటే కొద్ది కొద్దిగా పలుమార్లు విసర్జించే అవసరం ఏర్పడుతుంది కనుక దీనికి ద్వారబంధంగాని, మార్గావరోధంగాని వున్నవో లేదో శస్త్ర చికిత్స వైద్యులు చిన్న ఆయుధం [ట్యూబు] వాడి కనుగొంటారు. అవరోధం వుంటే శస్త్ర చికిత్స శరణ్యం అవుతుంది.

కె. జె. సి. బి. — గుంటూరు

ఎండలో పెద్దవారికి, చిన్నపిల్లలకీ వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలూ, వచ్చినప్పుడు చేయవలసిన ప్రథమ చికిత్స తెలియజేయండి.

ఎండాకాలంలో వాతావరణంలోని ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఎక్కువనీరు శరీరం నుండి పోవటానికి ఎక్కువ అవకాశం వున్నది. ఈ కాలంలో ఆకలి ఎక్కువగా వుండదు. నీటితోపాటు లవణములు కూడా నష్టమవుతాయి. కాబట్టి నీటిని తిరిగి శరీరానికి అందజేయాలి. ఉప్పువేసిన మజ్జిగ, గ్లూకోజు నీళ్ళు తరచూ తీసుకోవటం ముఖ్యం. ఎక్కువగా చల్లని పానీయములు తీసుకోవటం మంచిదికాదు. నిమ్మరసం, బత్తాయిరసం ముఖ్యం.

వడదెబ్బతగిలినవారిని వెంటనే ఆస్పత్రులలో చేర్పించి, రక్తనాళములగుండా గ్లూకోస్, సెలైన్, నోటిద్వారా గ్లూకోస్ వాటర్, ఉప్పు కలిపిన మజ్జిగ, నిమ్మరసం ఇవ్వటం ముఖ్యం.

కె. ఎస్. వి. పి. — రాజమండ్రి

నాకుతరచు ముక్కునుండి రక్తం కారుతుంటుంది. దీనికి కారణమేమిటి? నివారణోపాయము తెలుప ప్రార్థన.

ముక్కులోపలి పొరవాయటం, బయటినుండి లోనికి ప్రవేశించిన హానికరమైన వస్తువులు, ముక్కులోపల ఏర్పడే పాలిప్‌లు, ముక్కుబయట తగిలిన దెబ్బలు, శక్తికొలది ముక్కుతో గాలిపీల్చటం, వదలటం, సిఫిలిస్, డిఫ్తీరియా, అడినాయిడ్స్ రక్తనాళములు మూకస్‌పొర క్రింద వుండుచుట్టుకొని వుండటం, బ్లడ్‌ప్రెషర్, రుమాటిక్‌ఫీవరు, రక్తములో విటమిన్ [కె] లోపం తదితరవ్యాధులు పొంగు, టైఫాయిడ్, ఇనిఫ్లూయంజా, మలేరియా మొదలైన అంటు వ్యాధులు ముక్కులోపలి నుంచి రక్తం కారటానికి కొన్ని కారణాలు.

మీకు ఉన్నలోపాన్ని పైన చెప్పిన కారణాలదృష్ట్యా వైద్యనిపుణులకు చూపించటం మంచిది.

కె. ఎస్. డి. — దేనువకొండ

బహిష్టు అయిన రోజులలో విపరీతమైన కడుపు నొప్పి వస్తుంది. దానికి నివారణ ఏమిటి?

ఇలా కడుపునొప్పి ఆడవారిలో చాలామందికి ఏదో ఒకసమయంలో వుంటూనేవుంటుంది. దీనిని డిస్ మెనోరియా అంటారు.

బహిష్టు అయినప్పుడు రక్తస్రావం గర్భాశయంలో జరుగుతుంది. ఈ సెర్విక్సు, గర్భాశయ ద్వారం చిన్నదిగా వుండటంవల్ల, రక్తం ముద్దలు ముద్దలుగా వుండటంవల్ల బయటికిరాక ఈనొప్పి వస్తుంది. ఇలా జరగటం పిల్లలు కలగని స్త్రీలలోనూ వివాహము కాని వారిలోనూ ఎక్కువగా కన్పిస్తుంది.

నొప్పి వున్నప్పుడు ఆస్ప్రిన్, బరిల్గాన్‌వంటి మందులు, నోవాల్జిన్ మాత్రలు వాడితే తాత్కాలికంగా ఉపశమనం కలుగుతుంది.

ఎస్. ఆర్. ఆర్. — వినుకొండ

అపెండిసైటిస్ అంటే ఏమిటి? ఇది వచ్చినప్పుడు ఏమేమి జాగ్రత్తలు తీసుకోవాలి?

పెద్దప్రేవుల మొదటి భాగంలో ఉన్న చిటికెన వేలు ప్రమాణంలో ఉన్న భాగము [అపెండిక్స్] వాయటాన్ని, అపెండిసైటిస్ అంటారు. ఇలాజరుగుటానికి పురుగులు, గట్టిపడినమలం దని ద్వారము వద్ద అడ్డుపడటం ముఖ్యకారణం. అడ్డుపడుటవలన, ఆ భాగములో ఉత్పత్తి అయ్యే ద్రవములు బయటికిపోవు.

ఈ జబ్బు వచ్చినప్పుడు శస్త్ర చికిత్స ద్వారా తీసివేయుటయే సరియైన మార్గము. ఇలాకాకుండా రోగి విశ్రాంతితోపాటు, శరీరానికి కావలసిన నీరు లవణములు ముఖ్యంగా ఇస్తూ అక్రోమైసిన్, పెన్సిలిన్‌వంటి మందుల ద్వారా చాలావరకు ఉపశమనం కలిగించవచ్చును. అయినా ఏ సమయంలోనైనా శస్త్రచికిత్సకు తయారుగా ఉండాలి.


సి. ఎస్. ఆర్. — విజయవాడ

కొన్నిరోజుల క్రితం నాకు ఒక ఆడపిల్ల పుట్టినది డక్టర్లు పాప కడుపులో ఎక్కువ రోజులు ఉన్నదని చెప్పారు [పోస్టుమెచూర్] ఈ పాప పుట్టిన గంటకల్లా చనిపోయినది. ఇద్దరు పిల్లల తర్వాత 6 సంవత్సరములకు ఈ పాప కలిగింది. నాకుటాక్సీమియా ఉండటంవల్ల ఇలా అయింది అని డాక్టర్ అన్నారు. టాక్సీమియా అంటే ఏమిటి?

టాక్సీమియా అంటే గర్భవతిగా ఉన్నప్పుడు కాళ్ళలో నీరుచేరటం, మూత్రములో ఆల్బుమిన్ ఉండటం బ్లడ్‌ప్రెషర్ ఎక్కువ అవటం. ఈ మూడు లక్షణాలు కలిపి టాక్సీమియా అంటారు.

కొందరికి ఈ లక్షణాలతోపాటు ప్రసవ సమయంలో ఫిట్సు వస్తాయి. అప్పుడు ఎక్లాంప్సియా అంటారు.

—డా॥ కె. వెంకటేశ్వరరావు



Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna



'బొమ్మా బొరుసే జీవితం'లో చంద్రమోహన్, మాధవి

THE INSTITUTE OF ENGLISH STUDIES

ఆంగ్ల భాషాబోధక సంస్థ,
మొదటి మెయిన్‌రోడ్డు,లేక్ ఏరియా,
నుంగంబాకం, మద్రాసు-600 034
(వళ్లువరుకోటము ప్రక్కన)

"చేసిన పనిని చక్కగా చేయుము" అనునది సిద్ధాంతము. దాని అర్థము : చక్కగా చేయలేనిచో వానిని చేయకయే వదలివేయుము.

ఆంగ్ల భాషను అసలే నేర్చుకొననిచో కొంప మునిగిపోదు. దానిని అరకొరగా అభ్యసించి అవస్థ పడు చున్నారు. కావున, వారి మనస్సులలో చక్కగా నేర్చుటకు అధిగమించిన, "ఆంగ్లము దేవభాష కాబోలు" అను తలంపు ఉదయించుచున్నది. ఇటువంటి భీతికి ఒక కారణము : భాషను గురించి దేశములో సంచరించు నిరాధారమైన కొన్ని వినికిడిలోని వృత్తాంతములే (hearsay) అగును.

ఒకప్పుడు, పరమ శివుడు అంబరములో నర్తనము చేయుచూ, తన చేతిలోనున్న ఢంకను కదిలించెనట. ఆ ఢంకయొక్క కుడి ప్రక్కనుండి ఉద్భవించిన ధ్వని సంస్కృతముగను (Sanskrit) ఎడమ ప్రక్కనుండి ఉద్భవించిన ధ్వని ఆంధ్ర భాషగను (Telugu) అయ్యెనట. భాషను గురించి ఈ విధముగా వంతయు విమర్శించి యున్నారు పౌరాణికులు. పరమ శివుని, భగవంతునిగా భావించి గమనించునప్పుడు, ఆయన యొక్క సర్వశక్తిత్వము (Omni Potency) విస్పందేహాస్పదము. ఢంకనుండి భాషలుద్భవించినవని ఎట్లు ఒప్పుకొనుట? అటులైనచో లోకమునందు రెండు భాషలే కదా ఉండవలెను? ఢంకకు ఇరు ప్రక్కలే కదా?

మనస్సునందు జనించు మనో భావములను తెలుపు సాధనమే భాష. నిజముగా, ఈ భాషా విషయములలో సర్వశక్తి స్వరూపుడైన భగవంతుని చేయియున్నచో ఈ లోకమునందు ప్రజలలో ఒకే భాషఉండును. ప్రస్తుతము మనలను హింసించు భాషా సమస్య (Language Problem) కు స్థలముండదు. కావున, భాషలు పరమ శివుని చేతి ఢంకనుండి ఉద్భవించినవి కావు.

దేశమందు ప్రబలియుండు ఇటువంటి కొన్ని భావములకు వ్యతిరేకముగా, తర్కరీత్యా అంతము కావనెంచిన, కొందరికి ఆయాస్థత ఏర్పడుట సహజమే. దీనిచే, సత్యములనెతింగిన వారను "ఊరితో శత్రుత్వము" ఎందుల కనివానిని బహిరంగ పరుప జంకెదరు. కాని సత్యములను కాదనలేరు.

(Facts may be bitter but they cannot be denied)

ఏదో తాము ప్రత్యక్షముగా చూచినట్లు తాము పొట్ట పోషించుకొనుటకు ఈ పౌరాణికులు లేనిపోని వానిని కల్పించినపుడు, తెలివిని తాకట్టుపెట్టి వేసి, దానికి తలలూపు గుంపు జూలియస్ సీసర్ కాలమునకు ముందరనుండి (జూలియస్ సీసర్ కాలములో Plebians) ఈ నాటి వరకు ఉన్నది. మరియు, వాటిని అక్షరాల నమ్ముచున్నారు. వివేక దృష్టితో ఆలోచించి చూచుటకు వెనుకాడుచున్నారు. ఇదొక దౌర్భాగ్యస్థితి.

ఒక సంవత్సరములో ఒక భాషను తప్పులు లేక నేర్చుకొని ఆ భాషలో భావములను విశదీకరించ వచ్చునని ఆధారములతో, ఋజువు చేసినను, దానిని నమ్ముటకు శంకింతురు.

"బుల్లి అడుగులు వేయు బుజ్జిపాపాయి ఒక సంవత్సరములో భాష మాట్లాడు చున్నదనగా పలు సంవత్సరముల అనుభవ జ్ఞానముకల మనచే ఏల వీలు కాదు?

మరియు, ఫ్రెంచ్, జర్మన్, రష్య-భాషలను ఒకే సంవత్సరములో నేర్పు సంస్థలు లేవా? ఇటులుండగా ఆంగ్లము మాత్రము ఒక సంవత్సరములో నేర్చుకోలేని "దేవభాష" అని భీతి ఏల?

నిజముగా, మనలను చుట్టు ముట్టియుండు వస్తువులకు ఒక్కొక్క విధమైన పేరుపెట్టి అవి చేయు వృత్తులన్నిటిని వేర్వేరు విధమైన ధ్వనులతో సూచించి, ఆ పేర్లను అవి చేయు కార్యములను సూచించు ధ్వనులనుచేర్చి ఇంతవరకు లేని యొక క్రొత్త భాషను నిర్మించవచ్చును. ఒక భాషనే సృష్టించు సమర్థతకల మనము లోకమంతయు విస్తారముగా అర్థము చేసికొనబడు ఆంగ్లమును ఒక సంవత్సరములో నే చక్కగా నేర్చుకొనలేమా?

(గమనిక : "దేవభాష" యొక జాతీయము.
అర్థము : కఠినమైన భాష.)